ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY




బుధవారం 02 అక్టోబర్ 2024
సంపుటి: 26 సంచిక: 163

Wednesday 02 October 2024
Vol.No 26 Issue No : 163

హైదరాబాద్
Hyderabad

పేజీలు: 12+12

వెల: రూ.4.00

PUBLISHED FROM: HYDERABAD,NALGONDA
www.visionandhra.in


## మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్‌ను తెచ్చిందే బీఆర్ఎస్

### మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని కేసీఆర్ ఆదేశించలేదా?

### మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి

### మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు




హైదరాబాద్,అక్టోబర్1 : మూసీ ప్రక్షాళన విషయమై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలకు మంత్రి శ్రీధర్ బాబు గట్టి కౌంటర్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల తీరును తప్పుబట్టారు. 'మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ ను తెచ్చిందే బీఆర్ఎస్ సర్కారు. మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని గతంలో కేసీఆర్ ఆదేశించలేదా?. మూసీని కాలుష్య రహితంగా చేయాలని కేసీఆర్ చెప్పలేదా? గతంలో బీఆర్ఎస్ నేతలు చేసిన పనులను మరిచిపోయినట్లున్నారు. పేదలు, మధ్య తరగతి ప్రజల సంక్షేమమే మా

2 లో

## తప్పుడు వాగ్దానాలతో తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

### 370 ఆర్టికల్‌ను పునరుద్ధరిస్తామన్న పార్టీ మేలు చేస్తుందా

### కుటుంబాన్ని బలోపేతం చేసుకోవడమే దాని లక్ష్యం

### హర్యానా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ విమర్శలు



చండీగఢ్,అక్టోబర్1:హస్తం పార్టీ అన్ని తప్పుడు వాగ్దానాలే చేస్తుంటుందని కాంగ్రెస్ పార్టీ పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పాల్వాల్‌లో

2 లో

## నేటినుంచే బతుకమ్మ సందడి

### ఊరూవాడా ఇక సందడే సందడి

### శరన్నవరాత్రికి సిద్ధమయిన అమ్మవారి ఆలయాలు



నిజామాబాద్,అక్టోబర్1 : శరన్నవరాత్రులు, బతుకమ్మ పండుగ ఈ రెండు కలగలిపి రావడంతో తెలుగు రాష్ట్రాల్లో సందడి నెలకొననుంది. బెంగాల్లో దుర్గా నవరాత్రులు వైభవంగా చేస్తారు. ఏపిలో కూడా శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా సాగుతాయి.

2 లో

## మూసీ ప్రక్షాళన పేరుతో లూటీ

### మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

### ఎమ్మెల్యేలతో కలిసి అంబర్‌పేటలో పర్యటన

### బాధితులకు భరోసా ఇచ్చిన బిఆర్ఎస్ నేతలు

హైదరాబాద్,అక్టోబర్1 : మూసీ ప్రక్షాళన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వే, కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హైదరాబాద్‌లో లక్షలాది మందికి నిద్రలేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఇండ్లు కూల్చుతరోనని ప్రజలు ఆవేదనలో

2 లో



### బతుకమ్మ, దసరా ఉత్సవాలకు

## విస్తృత ఏర్పాట్లు చేయండి

### రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ మంత్రి కొండ సురేఖ

### వరంగల్ నగర మేయర్, జిల్లా కలెక్టర్, సిపి, అధికారులతో మంత్రి సమీక్ష

2 లో



## ఇజ్రాయిల్ దిమ్మతిరిగే ప్లాన్..

### ఇరాన్ ఇంటెలిజెన్స్ బాసే ఇజ్రాయెల్ గూఢచారి

### వెలుగులోకి సంచలన విషయాలు



ఇజ్రాయిల్,అక్టోబర్1 : హిజ్బుల్లాను పాతాలంలోకి తొక్కేందుకు ఇజ్రాయిల్ వేసిన ప్లాన్ తెలిస్తే దిమ్మతిరగాల్సిందే. అవును హిజ్బుల్లా అధినేత నస్రల్లా లొకేషన్ సమాచారాన్ని ఇజ్రాయిల్ అధికారులకు అందించింది ఎవరో కాదు ఇరాన్ ఇంటెలిజెన్స్ బాసే అంటా. ఈ విషయాన్ని ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహమ్మూద్ అహ్మదినేజాద్ స్వయంగా వెల్లడించారు. ఇరాన్ కు సంబంధించిన రహస్యాలన్నీ తెలుసుకునేందుకు మరో 20 మంది సీక్రెట్ గా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా హత్యకు దారితీసిన ఇరాన్ ఇన్ఫార్మర్ ఇజ్రాయెల్‌కు కీలకమైన ఇంటెలిజెన్స్‌ను అందించినట్లు నివేదికలు వచ్చిన కొద్ది రోజుల తర్వాత.. ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహమూద్ అహ్మదీనెజాద్

2 లో

## మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు

### ఖాళీ చేసిన వారి ఇళ్ల కూల్చివేత ప్రారంభం

### పోలీస్ బందోబస్తు మధ్య కొనసాగుతున్న పనులు

### ఖాళీ చేసిన వారిని డబుల్ ఇళ్లకు తరలింపు



హైదరాబాద్,అక్టోబర్1 : మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలు మొదలయ్యాయి. చాదర్‌ఘాట్ శంకర్ నగర్ బస్తీలో కూల్చివేతలను మంగళవారం ఉదయం అధికారులు ప్రారంభించారు. ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీగా పోలీసులను మోహరించారు. దాదాపు 140 ఇళు ఖాళీ అయ్యాయి. ఇళ్లు ఖాళీ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించినట్లు సమాచారం. ఈ క్రమంలో మలక్‌పేట పరిధిలోని శంకర్‌నగర్‌లో మూసీ రివర్‌బెడ్‌లోని ఇళ్ల కూల్చివేతలను అధికారులు చేపట్టారు. ఇక్కడ స్వచ్ఛందంగా ఖాళీ చేసిన నిర్వాసితుల ఇళ్లను కూల్చివేస్తున్నారు. వీధులు ఇరుకుగా ఉండటంతో కూలీల సహాయంతో కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. నిర్వాసితులను రెండు పడక గదుల ఇళ్లకు తరలిస్తున్నారు.

2 లో

## బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం

### మంటల్లో చిక్కుకొన్న స్కూల్ బస్సు

### 25 మంది చిన్నారులు మృతి

2 లో



బ్యాంకాక్, అక్టోబర్1 : థాయ్‌ల్యాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకొంది. పాఠశాల విద్యార్థులు, వారి

### కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో

## భంగపాటు తప్పదు

### బిజెపి దీక్షలో మండిపడ్డ ఎంపి ఈటెల రాజేందర్



2 లో

## మిమ్మల్ని వదిలే ప్రసక్తే లేదు

### చేయరాని నేరాలు చేశారు

### ప్రతి నెలా జీతాలు, పెన్షన్లను చెల్లిస్తున్నాం

### ప్రతి నెలా ఒకటో తేదీన మీ ఇంటికే పెన్షన్

### వైసీపీ పాలనలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదు

### వైసీపీ ప్రభుత్వంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం

### కర్నూలు జిల్లాలో సీఎం పెన్షన్ల పంపిణీ

2 లో




కర్నూలు, అక్టోబర్1 : గత వైసీపీ ప్రభుత్వంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కర్నూలు జిల్లా పుచ్చకాయలమడలో ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని

## తిరుపతి చేరుకున్న పవన్ కళ్యాణ్

### సెక్యూరిటీ సమస్యతో రోడ్డు మార్గాన తిరుమలకు చేరిక




తిరుపతి,అక్టోబర్1 : తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వినియోగించే నెయ్యి కల్తీ వ్యవహారం

2 లో


తెలంగాణ ప్రభుత్వం
షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ

ఎస్సీ వర్గీకరణపై అభిప్రాయాల సేకరణ

ఎస్సీ కేటగిరిలలో ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలుపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం, మంత్రివర్యులు శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఉపసంఘం క్షేత్రస్థాయి అభిప్రాయాలను సేకరించాలని నిర్ణయించింది. ఈ అభిప్రాయాలను 30.09.2024 నుండి స్వీకరించబడుచున్నవి.

ఎస్సీ వకీర్గకరణపై ఆయా కులాల ప్రతినిధులు, సంఘాలు, వ్యక్తులు తమ అభ్యర్ధనలను, అభిప్రాయాలను అందచేయాలని కోరుచున్నాము.

వ్యక్తిగతంగా అభ్యర్ధనలను ఎస్సీ అభివృద్ధి శాఖ కమీషనర్ కార్యాలయం, 3వ అంతస్తు, డి.ఎస్.ఎస్. భవన్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్ నందు అన్ని పనిదినాలలో ఉదయం 11.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు క్రింద తెలిపిన కార్యాలయ అధికారులకు ఇవ్వవచ్చును.

1. శ్రీ కె.కిషన్, ఉప సంచాలకులు -
   (టెలిఫోన్ నెం. 040-23391362)
2. శ్రీమతి ఎస్.సుబ్బలక్ష్మి, సహాయ సంచాలకులు -
   (టెలిఫోన్ నెం. 040-23391362)

ఆన్‌లైన్‌లో commr.scsubclassification@gmail.com కు ఈ మెయిల్ చేయవచ్చును.

ఎన్. శ్రీధర్, ఐ.ఎ.ఎస్.,
ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి,
ఎస్సీ అభివృద్ధి శాఖ

# బతుకమ్మ దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

వరంగల్,అక్టోబర్1 : బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యూఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో కరీమాబాద్ రంగలీల మైదానం(ఉర్సు గుట్ట) లో సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినం సందర్భంగా నిర్వహించిన సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగర మేయర్ గుండు సుధారాణి, నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ డా సత్య శారద, బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే లతో కలసి సమీక్షించి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని, ఆయా పనులు వేగవంతంగా చేపట్టి బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయాలని మునిసిపల్ అధికారులను సూచించారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలిలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తగినంత లైటింగ్ పారిశుధ్యం మంచినీటి సౌకర్యం, సీటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతర విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్స్ లు, అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహదారులలో గుంతలను పూడ్చాలన్నారు. ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆయా విభాగాలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. లైటింగ్, డస్టింగ్, బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో గుర్రపు డేక్క తొలగింపు, గతంలో మాదిరిగా ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు సద్దుల బతుకమ్మ పండుగ వరకు చెరువుల్లో గుర్రపు డెక్క సకాలంలో తొలగింపుతో పాటు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు జీడబ్ల్యూఎంసి ముందుకు వెళుతునన్నదని అన్నారు. మంత్రివర్యుల సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షించుకొని ఏమైనా అసంపూర్తిగా మిగిలియున్న పనులు ఉంటే కమీషనర్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటారని బల్దియా తరపున అదనపు ఏర్పాట్లు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని నగర పరిధిలోని చెరువుల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు సూచనలు చేశారని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ దసరా నిర్వహించుకొనుటకు శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ రవి, డిసిపి సలీమా, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, పోలీస్, ఇరిగేషన్ ఎన్పీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపూరి సంజయ్, మెడిది మధుసూదన్,సందీప్ రంగశాయిపేట దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుండు పూర్ణ చందర్, రాంమూర్తి, కరుణాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు వాగ్దానాలతో తప్పదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న ప్రధాని ప్రతిపక్షంపై నిప్పులు చెరిగారు. దేశం కోసం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ కాంగ్రెస్ వ్యతిరేకించింది. అయోధ్య నిర్మాణంలోనూ అడ్డు చెప్పింది. జమ్మూకశ్మీర్‌లో పూర్తి స్థాయిలో రాజ్యాంగాన్ని అమలు చేయాడాన్ని వ్యతిరేకించింది. పార్లమెంట్, విధాన సభల్లో మహిళలకు రిజర్వేషన్లను నిరాకరించింది. కాంగ్రెస్.. దేశంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైంది. కానీ, తమ కుటుంబాన్ని మరింత బలోపేతం చేయడానికి శ్రమించిందని కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల్లోని దేశభక్తిని నాశనం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ప్రజల్లో యూనిటీ ఎంత బలంగా ఉంటే.. కాంగ్రెస్ గెలుపు కూడా అంతే అసాధ్యం అని భావిస్తోంది. అందుకే దేశభక్తుల ఐక్యతను నాశనం చేసేందుకు ఆ పార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. రాష్ట్రంలో భాజపా పదేళ్లుగా అధికారంలో ఉందని, ఇక ప్రజలు తమకు అధికారం అప్పగిస్తారని కాంగ్రెస్ భావిస్తోంది. గతంలో మధ్యప్రదేశ్ విషయంలోనూ ఇదే విధంగా అపోహ పడింది. కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేస్తోంది. సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ ఇదే చేసింది. హరియాణాలోనూ తన వ్యూహాన్ని అమలు చేయాలని చూస్తోంది. వారి కుట్రను మనమంతా భగ్నం చేయాలని మోదీ పేర్కొన్నారు. కేంద్రం రద్దు చేసిన ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువస్తామని కాంగ్రెస్ చెబుతోంది. కానీ, పాక్ ఆక్రమిత ప్రాంతాన్ని (పీవోకే) వెనక్కి తీసుకొస్తామని ఎన్నడైనా చెప్పిందా..?పాకిస్థాన్‌కు మద్దతుగా ఉండే ఆ పార్టీ.. హరియాణా ప్రజల అభివృద్ధి కోసం ఆలోచించగలదా..? అని ప్రశ్నించారు. కాగా.. హరియాణాలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆయా పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఎన్నికలకు కొద్ది సమయమే ఉండడంతో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.

## మూసీ ప్రక్షాళన పేరుతో లూటీ

ఉన్నారని చెప్పారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక పరిధి తులసీరామ్ నగర్‌లో మూసీ ప్రాంత వాసులను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డితో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఓట్లు వేసిన వారిపై సీఎం పగపట్టారన్నారు. గరీబోళ్లంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నరని, వాళ్ల బతుకులను ఆగం చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. మూసీమే లూటో.. దిల్లీ మే బాంటో అనేది కాంగ్రెస్ నినాదమని విమర్శిం చారు. మీ ఇండ్ల మీదకు బుల్డోజర్ వస్తే కంటె అడ్డుపెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి కాదు.. ఆయన తాత వచ్చినా ఏమీ చేయలేరన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో సగం డబ్బులతో మూసీ ప్రక్షాళన చేపట్టారని ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంత వాసులను అడవిలోకి పంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు కడతామంటూ కూల్చుతున్నారని చెప్పారు. పేదల ఇళ్లు కూల్చుతుంటే ఈ ప్రాంత ఎంపీ ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడపలుక్కున్నారా? అని అడిగారు. పేదలకు కష్టం వస్తే అండగా ఉండేవాడే దేవుడని అన్నారు. కాంగ్రెస్ బ్రోకర్లు విడగొట్టే ప్రయత్నం చేస్తారని, మన హక్కులను లాక్కునే హక్కు ఎవరికీ లేదన్నారు. మీకోసం బీఆర్ఎస్ తరఫున కోర్టులో కొట్లాడుతామని భరోసానిచ్చారు.

## తిరుపతి చేరుకున్న పవన్ కళ్యాణ్

నేపథ్యంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీక్ష విరమణ కోసం తిరుమల చేరుకున్నారు. అయితే ఆయన పర్యటనలో స్వల్ప మార్పులు చోటుకున్నాయి. ముందుగా అనుకున్న ప్రకారం పవన్ అలిపిరి చేరుకుని మెట్ల మార్గంలో తిరుమల శ్రీవారిని దర్శించుకోవాల్సి ఉంది. అయితే ఉపముఖ్యమంత్రి కాలిబాటన తిరుమలకు వెళ్లేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. సెక్యూరిటీ సమస్య ఉన్న నేపథ్యంలో రోడ్డు మార్గానే తిరుమలకు వెళ్లాలని పోలీసులు సూచించారు. దీంతో అలిపిరి నుంచి తిరుపతి పద్మావతి అతిథి గృహానికి పవన్ కళ్యాణ్ వెళ్లినట్టు నేతలు చెబుతున్నారు. శ్రీవారి మెట్ల మార్గం గుండా తిరుమలకు వెళ్లే అవకాశం ఉంది. తిరుమలలో గాయత్రి సదన్‌లో రాత్రికి బస చేయనున్నారు. బుధవారం శ్రీవారిని పవన్ దర్శించుకోనున్నారు. రోజంతా ఆయన తిరుమలలోనే ఉండనున్నారు. దీక్ష విరమించిన తరువాత గురువారం సాయంత్రం తిరుపతిలో నిర్వహించనున్న వారాహి బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పవన్ పాల్గొననున్నారు. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలిసిందంటూ నిర్ధారణ అయిన నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. సెప్టెంబర్ 22 నుంచి 11 రోజులపాటు ఆయన ప్రాయశ్చిత దీక్షలో ఉన్నారు. గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష తీసుకున్నారు. మెట్ల మార్గంలో వెళ్లి దీక్షను విరమించ నున్నట్టు ఇదివరకే ప్రకటించారు. ఇదిలా ఉండగా... శ్రీ వెంకటేశ్వరస్వామి కొలువై ఉన్న తిరుమలలో ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ తయారీలో అపవిత్ర పదార్థాలు వాడినట్టు నిర్ధారణ కావడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.

## బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం

టీచర్‌ను తీసుకెళుతున్న ఓ బస్సు మంటల్లో చిక్కుకొంది. సెంట్రల్ ఉతాయ్ థాని ప్రావిన్స్ నుంచి తిరిగివస్తుండగా జరిగిన ఈ ఘటనలో మొత్తం 25మంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 44 మంది ప్రయాణిస్తున్నారు. థాయ్‌ల్యాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా మృతులకు సంతాపం తెలిపారు. విద్యార్థులు ట్రిప్‌కు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకొంది. థాయ్‌ల్యాండ్ రవాణశాఖా మంత్రి ఈ ప్రమాదం వివరాలను వెల్లడించింది. "మొత్తం 44 మంది బస్సులో ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. వీరిలో 38 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లు ఉన్నారు. ఇప్పటివరకు 16 మంది విద్యార్థులు, ముగ్గురు టీచర్లను రక్షించారు. మిగిలిన వారి విషయంపై ఇంకా స్పష్టత లేదు" అని పేర్కొన్నారు. ఇటీరియర్ మంత్రి అనుతిన్ చర్నవిరకుల్ మాట్లాడుతూ మృతుల సంఖ్యను ఇంకా ధ్రువీకరించలేమని పేర్కొన్నారు. ఘటనా స్థలంలో దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదన్నారు. ప్రమాదం నుంచి బయటపడిన వారి సంఖ్య ఆధారంగా.. 25 మంది చనిపోయి ఉండొచ్చ న్నారు. ప్రమాదం జరిగి గంటలు గడుస్తున్నా.. మృతదేహాలు ఇంకా బస్సులోనే ఉండిపోవడం గమనార్హం. ఈ ప్రమాదంపై ఆన్‌లైన్‌లో పోస్టు అయిన వీడియోల్లో బస్సు నుంచి నల్లటి పొగ, భారీగా మంటలు ఎగసిపడుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థుల వయస్సు ఇతర వివరాలు వెల్లడికావాల్సి ఉంది. ఒక టైరు పేలిపోయినట్లు కొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్న ఓ సంస్థ తాము 10కిపైగా మృతదేహాలను చూసినట్లు ఫేస్‌బుక్‌లో పేర్కొంది.

## జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడికి జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన నాయకులు

కామారెడ్డి, అక్టోబర్ 1, (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిజిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా మంగళవారం రోజున ఆయనను కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పీటీసీ మోహన్ రెడ్డి, మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు నాగరాజ్ గౌడ్, మాజీ ఎంపిటిసి చంద్రాగౌడ్ పార్టీ కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు

# ఇజ్రాయిల్ దిమ్మతిరిగే ప్లాన్..

ఇజ్రాయెల్ గూఢచర్యాన్ని ఎదుర్కోవడానికి ఇరాన్‌లో పనిచేస్తున్న ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ సంస్థ మొసాద్ తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేశారు. %జచీచీ%-టర్క్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, అహ్మదీనెజాద్ ఇరాన్‌లో పనిచేస్తున్న మొస్సాద్‌ను ఎదుర్కోవడానికి ఇరాన్ రహస్య సేవలు ఒక ప్రత్యేక విభాగాన్ని సృష్టించాయని..అందులో 20 మంది ఇజ్రాయెల్ ఏజెంట్లు కూడా ఉన్నారని చెప్పారు. ఇరాన్ మాజీ అధ్యక్షుడు చేసిన ఈ ఆరోపణలు ఒక్కసారిగా రాజకీయ కలకలం రేపాయి. ఇరాన్ అణు కార్యక్రమం గురించి సమాచారాన్ని ఇజ్రాయెల్ కు చేరవేయడమే మొసాద్ ఆపరేషన్ లక్ష్యం అని అహ్మదీనెజాద్ పేర్కొన్నాడు. ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రిత్వ శాఖలోని కౌంటర్ ఇజ్రాయెల్ విభాగానికి అధిపతి ఇజ్రాయెల్ ఏజెంట్ అని అహ్మదీనెజాద్ అవుట్‌లెట్‌తో చెప్పారు. అత్యంత క్లిష్టమైన ఆపరేషన్ కోసం ఇరాన్ ఇంటెలిజెన్స్ సర్వీసుల్లోకి మొసాద్ చొరబడినట్లు మాజీ అధ్యక్షుడు పేర్కొన్నారు. ఇందులో ముఖ్యమైన అణు పత్రాలను దొంగిలించారని సంచలన ఆరోపణలు చేశారు. టర్కీటుడే నివేదిక ప్రకారం, ఇరాన్ గూఢచారిలో దాదాపు రెండు డజన్ల మంది ఇరానియన్లు మొసాద్‌కు గూఢచారులుగా పనిచేస్తున్నారని అహ్మదీనెజాద్ ఆరోపణలు చేశారు. ఇరాన్‌లో కార్యకలాపాల కోసం ఇజ్రాయెల్‌కు చెందిన మొస్సాద్ తన కార్యకర్తలను క్రియాశీలం చేయడం ఇదే మొదటిసారి కాదు. ఆరేళ్ల క్రితం 2018లో, ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమానికి సంబంధించిన ఫైళ్లను ఇజ్రాయెల్ పొందిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు.స్విగ్గి లవర్స్?కు గుడ్?న్యూస్.. దీపావళి సందర్భంగా రోజంతా ఫ్రీ డెలివరీ.. నమ్మలేకపోతున్నారా? ఆరేండ్ల క్రితం..మొస్సాద్ ఏజెంట్లు టెహ్రాన్ అర్ధరాత్రి ఆపరేషన్ నిర్వహించారు. ఇరాన్ అణ్వాయుధాల సమాచారం నిక్షిప్తమై ఉన్న లక్ష కంటే ఎక్కువ డాక్యుమెంట్లను దొంగలించారు. దాదాపు 6 గంటలపాటు సాగిన ఈ ఆపరేషన్ లో డాక్కుమెంట్లను యాక్సెస్ చేసేందుకు దాదాపు 20మందికిపైగా ఏజెంట్లు పాల్గొన్నారు. ఈ డాక్యుమెంట్స్ ను నెతన్యాహు టెల్ అవీవ్ లో ప్రపంచానికి అందించారు. 2015లో ఇరాన్ తో ఒప్పందం నుంచి వైదొలగించేందుకు అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇదంతా చేయించారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. కాగా 2008లో మొస్సాద్ తొలిసార హిజ్బుల్లా టాప్ ఆపరేటివ్ ఇమాద్ ముగ్నియాహ్ ను సిరియాలో అంతమొందించింది. 2020లో ఇరానీ కమాండర్ ఖాసిం సులేమానీ సమాచారం అమెరికా దళాలకు అందించింది కూడా మొస్సాదే. జులైలో హిజ్బుల్లా టాప్ కమాండ్ ఫాద్ షుక్రును చంపింది.ఈమధ్యే రద్వాన్ ఫోర్స్ కమాండ్ ఇబ్రహీం అకిల్ ను కూడా మట్టుబెట్టింది. ఆ తర్వాత హిజ్బుల్లా కమాండ్ మొత్తాన్ని పేకమేడలా కూల్చేసింది. ఇజ్రాయెల్ వైమానిక దాడిలో హిజ్బుల్లా అధినేత నస్రల్లా మరణించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఇరువర్గాలు ధ్రువీకరించాయి. అయితే నస్రల్లా సమాచారాన్ని ఇజ్రాయెల్ కు అందించింది ఇరాన్ ఇంటలిజెన్స్ బాసే అంటూ ఆ దేశ మాజీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కలకలం రేపుతున్నాయి.

# మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు

నిర్వాసితుల సామగ్రి తరలింపునకు వాహనాలను ఏర్పాటు చేశారు. మరోవైపు అంబర్‌పేట్ నియోజకవర్గం గోల్నాక డివిజన్ తులసి రామ్ నగర్‌లో మూసీ పరీవాహక ప్రాంత వాసులను భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించనున్నారు. ఈ కూల్చివేతలపై స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. మా ఇళ్లు కూల్చడానికి మీరు ఎవరు..? ఇళ్లు కూల్చి ఇక్కడ పార్కులు కడతారా..? అని ప్రశ్నించారు. కాగా.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది.అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. అందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై గుర్తులు వేశారు. కాగా... ఇటీవల మూసీ నది పరివాహక ప్రాంతాల్లో అధికారులు పర్యటించి ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చే ఇళ్లను గుర్తించి వాటిపై పెద్ద అక్షరాలతో పెయింట్ వేసిన విషయం తెలిసిందే. అయితే తమ ఇళ్లను కూల్చి వేస్తారంటూ ఆందోళన చెందిన స్థానిక ప్రజలను అధికారులపై తిరగబడ్డారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న ఇళ్లు, వాటి యాజమానుల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసితులు అడ్డుకున్నారు. చివరకు భారీ పోలీసులు భద్రత నడుమ రెవెన్యూ అధికారులు ఇళ్లపై మార్క్ వేశారు. ప్రస్తుతం మరికొన్ని ప్రాంతాల్లో కూడా మార్క్ సర్వే ను అధికారులు కొనసాగిస్తున్నారు. పోలీసు భద్రత మధ్యే ఈ సర్వే సాగుతోంది. కూల్చివేయాల్సిన ఇళ్లకు అధికారులు మార్క్ వేస్తున్నారు.

# మిమ్మల్ని వదిలే ప్రసక్తే లేదు

మాట్లాడారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. వైఎస్ జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను రూ. 4 వేలకు పెంచాం. అధికారులు ప్రతి నెలా ఒకటో తేదీన మీ ఇంటికి వచ్చి పెన్షన్ అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇదే విధంగా భవిష్యత్ లో కూడా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది.గత వైసీపీ పాలనలో ఉద్యోగులకు కూడా జీతాలు సరిగ్గా ఇవ్వలేదు. కానీ, కూటమి పాలనలో అలాంటి సమస్యే లేదు. వారికి ప్రతి నెలా జీతాలు,పెన్షన్లను చెల్లిస్తున్నాం. రాయలసీమను అభివృద్ధి చేసి తీరుతాం. ఈ ప్రాంతాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్ గా తీర్చిదిద్దుతాం. వర్క్ ఫ్రమ్ హెూమ్ కు శ్రీకారం చుట్టాలనుకుంటున్నాం. గ్రామాల్లో వర్క్ స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాం. సోలార్, విండ్ పవర్ ఉత్పత్తి చేయడంతో రాయలసీమ ప్రాంతంలో 7.5 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అదేవిధంగా సొంతూరులోనే ఉండి ఉద్యోగం చేసే అవకాశం మీకు కలుగుతుంది' అంటూ చంద్రబాబు పేర్కొన్నారు. 'మళ్లీ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను రద్దు చేశాం. వైసీపీ చేసిన పాపాలు ప్రజలకు శాపంగా మారాయి. వైసీపీ దౌర్జన్యాలకు పెట్టుబడిదారులు పారిపోయారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేకుండా చేశారు. వైసీపీ చేసిన తప్పిదాలు ఇంకా వెంటాడుతున్నాయి. పాసు పుస్తకాల మీద కూడా వాళ్ల బొమ్మలు వేసుకున్నారు. మళ్లీ మన ప్రభుత్వం వచ్చాక పట్టా పాసు పుస్తకాల మీద రాజముద్ర తీసుకొచ్చాం. అన్న క్యాంటీన్లను మూసివేశారు. గత పాలకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. చేయరాని నేరాలు చేశారు.. రాష్ట్రాన్ని దోచుకున్నారు. రాష్ట్ర ఖజానాను పూర్తిగా దోచుకెళ్లారు' అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించారు.'గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చుక్కలు చూపించింది. గతంలో సీఎం మీటింగ్ ఉందంటే చాలు ప్రజలకు నరకం కనిపించేది. ఆయన కోసం అధికారులు పరదాలు కట్టేవారు.. చెట్లను నరికేసేవారు. మొత్తం పరిస్థితి దారుణంగా ఉండేది. గత వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసం అంతా ఇంతా కాదు. వారి ఐదేళ్ల పాలనలో ఒక్క ఎకరానికి సాగు నీరందించలేదు. ప్రభుత్వానికి ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదుల్లో సగం భూ సమస్యలకు సంబంధించినవే ఉన్నాయి. రీ సర్వే పేరుతో ప్రజల భూముల సరిహద్దులను పూర్తిగా చెరిపివేశారు. వైసీపీ నేతలు ఇష్టానుసారంగా పేదల భూములను ఆక్రమించుకున్నారు.

## మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ను తెచ్చిందే బీఆర్ఎస్

ప్రభుత్వ లక్ష్యం. 2021లో మూసీపై బీఆర్ఎస్ ప్రభుత్వం సమావేశాలు నిర్వహించింది. మూసీకి 50 మీటర్ల దూరంలో బఫర్ జోన్ ను నిర్ణయించారు. మాస్టర్ ప్లాన్ పూర్తి చేయాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. బీఆర్ఎస్ హయాంలోనే మూసీ సరిహద్దులను ఫిక్స్ చేశారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకంటూ బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరం అనే పేరులోనే కాక కార్యాచరణ చేపట్టాలని మా ప్రభుత్వం ఆలోచిస్తుంది' అంటూ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## నేటినుంచే బతుకమ్మ సందడి

దీంతో అమ్మవారి ఆలయాలు ముస్తాబు అయ్యాయి. బాసర, ధర్మపురి, విజయవాడ, శ్రీశైలం ఆలయాల్లో ఉత్సవాలు వైభవంగా సాగుతాయి. బుధవారం అమావస్యతో పెతరమావాస్యగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు మొదలవుతాయి. అలాగే పెద్దలకు బియ్యం ఇవ్వడం తెలంగాణలో ఆనవాయితీ. ఇది అమావాస్యరోజు పెద్ద ఎత్తున చేపడతారు. ఇదే క్రమంలో తెలంగాణ పూల జాతర బతుకమ్మలకు కూడా ప్రత్యేకత ఉంది. తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ ఏటా 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగుతుంది. ప్రతీ యేటా భాద్రపద అమావాస్య మొదలు ఆశ్వియుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుంది. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు రోజుకో విధమైన బతుకమ్మను పేర్చి ఆడిపాడుతారు. పూలతో ముచ్చటగా బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆడిపాడతారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. తీరొక్క పూలను అందంగా స్తూపం, శంఖం, గోపురం ఆకారంలో అమర్చుకుంటారు. బతుకమ్మను ప్రధానంగా తంగేడు పూలు, గునుగు, గుమ్మడి, మందార, బంతి, చేమంతి, అడవి చామంతి, గోరింట, బీర పువ్వులతో పేరుస్తుంటారు. ఈ ఏడాది బతుకమ్మ పండుగ అక్టోబర్ 2 నుంచి 10 తేదీ వరకు జరుపుకోనున్నారు. ఈ యేడు విస్తారంగా కురిసి చెరువులు కుంటలు నిండడంతో ఎక్కడ చూసిన అడవి పూలు అందంగా విరబూసి పలకరిస్తున్నాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి సమర్పించే నైవేద్యాలకు అనుగుణంగా బతుకమ్మ పేర్లు కూడా ఉంటాయి.సద్దుల బతుకమ్మ చివరి రోజు పోయిరా బతుకమ్మ అంటూ వాటిని నీటిలో వదిలి ఆడవాళ్ళు అమ్మవారికి నమస్కారం చేసుకుంటారు. స్కూళ్లకు కూడా 2వ తేదీ నుంచి సెలవులు ప్రకటించారు. దీంతో ప్రజలు ముఖ్యంగా ఆడబిడ్డలు పల్లెలకు తరలి వెళతారు. దీంతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొననుంది.

## కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పదు

హైదరాబాద్,అక్టోబర్1 : మాట వినని వాడు సైకో అవుతాడు.. ప్రజలను ఏడిపించి .. సంతోషించే వాడు శాడిస్ట్ అవుతాడని అంటూ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. నగరంలోని ఇందిరాపార్క్ వద్ద 24 గంటలుగా బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ నిరంతర దీక్ష చేస్తున్నారు. ఈ సందర్భంగా మాల్కజ్‌గిరి ఎంపీ ఈటెల మాట్లాడుతూ.. కాంగ్రెస్ తాట తీసే శక్తి ప్రజలకు, రైతులకు ఉంటుందన్నారు. ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పదని హెచ్చరించారు. మీ అంతరాత్మ సాక్షిగా ఏది అనిపిస్తే అది చెప్పండి. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన చిలుక పలుకులు మాట్లాడితే మీ గౌరవం పోతుందని మంత్రి తుమ్మలను ఉద్దేశించి హితవుపలికారు. ప్రభుత్వం ఇస్తా అన్న 2 లక్షల రూపాయలు రైతుల అకౌంట్‌లో వేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తరహాలోనే ఈ ప్రభుత్వాన్ని ప్రజలు బొంద పెడతారన్నారు. రెండు మూడు రోజుల్లో రింగ్ రోడ్డు వద్ద ధర్నా చేస్తామన్నారు. సాక్షాత్తు హైకోర్టు హైడ్రాపై మొట్టికాయలు వేసిందని.. అవి వేసింది హైడ్రాపై కాదు నేరుగా సీఎం రేవంత్ రెడ్డికి వేసిందంటూ వ్యాఖ్యలు చేశారు.


# 200 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

**రాజేంద్రనగర్ నియోజక వర్గం లో రోడ్ల నిర్మాణ పనులు**

**శంషాబాద్ రైల్వే క్రాసింగ్ నుంచి ధర్మగిరి వరకు 60 కోట్ల నిధులు**

**హెచ్ ఆర్ డి సి ఎల్ అధికారులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమీక్ష**

రాజేంద్రనగర్ అక్టోబర్ 01(విజన్ ఆంధ్రా న్యూస్): రాజేంద్రనగర్ నియోజకవర్గం లో 200 కోట్ల పైచిలుకు నిధులతో రహదారుల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో హెచ్ ఆర్ డి సి ఎల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం లో హెచ్ ఆర్ డి సి ఎల్ ఆధ్వర్యంలో వేసే రోడ్లు పనులను ఆయన అధికారులతో సమీక్ష సమావేశంలో నియోజకవర్గంలో 2 కోట్ల 25 లక్షల నిధులతో శంషాబాద్ నార్సింగి మున్సిపల్ లో రోడ్డు పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. శంషాబాద్ పురపాలక పరిధిలో రైల్వే క్రాసింగ్ నుండి ధర్మగిరి వరకు 60 కోట్ల రూపాయలు నిధులు కేటాయించినట్లు, అదేవిధంగాశంషాబాద్ బస్ స్టాప్ నుండి వయాసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ రాల్లగూడ రోడ్డు 48 కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బెంగళూరు జాతీయ రహదారి ఎన్ హెచ్-44 తొండపల్లి జంక్షన్ నుంచి ఓ ఆర్ సర్వీస్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్టు అదేవిధంగా నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోలింకు రోడ్డు కలుపుతూ ఓఆర్జి సర్వీసు రోడ్డు మంచిరేవుల వద్ద 13 కోట్లు,



నిధులు కేటాయించినట్లు తెలిపారు.నియో పోలీస్ లేఔట్ కోకాపేట్ టు పైప్ లైన్ లింక్ రోడ్ 35 కోట్లులింకు రోడ్డు కనెక్టింగ్ బీరప్ప దేవాలయం నుంచి పైప్లైన్ రోడ్ 8 కోట్ల 25 లక్షలు పనులను చేపట్టాలని ఆయన అధికారులతో సమీక్ష చేశారు, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో కూడిన పనులను చేయాలని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయన అధికారులకు సూచించారు. సమీక్షా సమావేశంలో హెచ్ హెచ్ ఆర్ డి సి ఎల్, డి ఇ విజయకుమార్, ఏ ఈ విక్రమ్ శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమంత్ రావు, ఏ ఈ నరేష్ పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మహాత్మ మమ్ములను క్షమించు !

ఏటా గాంధీ జయంతి సందర్భంగా నివాళి అర్పించి మొక్కులు తీర్చుకుంటున్న నేతలు దేశ,రాష్ట్ర అభివృద్ధిలో మాత్రం గాంధీమార్గం అనుసరించడం లేదు. గాంధీ పేరు చెప్పి చేయాల్సిన దగుల్బాజీ పనులన్నీ చేస్తున్నారు. రౌడీలు రాజ్యమేలుతున్నారు. గాంధీ పాటించిన విలువల్లో ఇసుమంతయినా గ్రహించడం లేదు. అందుకే దేశం ఇన్నేళ్లయినా ముందుకు కదలడం లేదు. అధిక ధరలు, అక్రమాలు, అన్యాయాలు, అత్యాచారాలు పెరగిగిపోతున్నాయి. ఈ దశలో మన గడ్డమీద పుట్టిన మన మహాత్ముడిని, ఆయన ఆశయాలను విస్మరించడం సరికాదు. పాలకులు తమ దృష్టిలో ఒకింత గాంధీమార్గంపై దృష్టి సారిస్తే పల్లెలు, పట్టణాలు, రాష్ట్రం, దేశం బాగుపడగలదు. చిత్తశుద్ధి ఉంటే ఎంతటి కఠిన పరీక్షలయినా ఎదుర్కోవచ్చని గాంధీజీ నిరూపించారు. కొందరు అక్కడక్కడా తమ పాలనలో కొంత చిత్తశుద్ధిని ప్రదర్శించినా..దేశం మొత్తంగా ఈ ఆలోచన రావాలి. స్వాంత్ర్యం వచ్చి 77 ఏళ్లు దాటినా ఇంకా దరిద్ర నారాయణులగానే అనేకులు మిగిలారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం తప్ప దేశాన్ని గురించి ఆలోచన చేయని నేతలు ఇవాళ రాజ్యమేలుతున్నారు. అప్పనంగా సంపాదించడం, అధికారం వెలగబెట్టడం అలవాటుగా చేసుకున్నారు. కనీసం గాంధీ మార్గంలో గ్రామాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పం రావాలి. అహింసతో ప్రజలను ముందుకు తీసుకుని వెళ్లాలి. ప్రజలే తమ అధికారానికి కారకులు కనుక వారికి మేలు చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగాలి. నేటికీ గ్రామాల స్వయం సమృద్ధి సాధ్యం కాకపోవడానికి పాలకుల విధానాలే కారణం. గ్రామాలను సర్వతోముఖాభివృద్ధికి పాటుపడి ,గ్రామీణ ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టడంలో లేదా బలోపేతం చేయడం ఇంకా నినాదాలతోనే సరిపుచ్చుతున్నారు. అభివృద్ధి అన్నది నినాదంగా మిగిలిపోరాదు. గ్రామలను అభివృద్ధి చేస్తూ మౌళిక సదుపాయాల కల్పనలో ఖచ్చింతంగా ఓ విధాన నిర్ణయంగా సాగాలి. అప్పుడే గాంధీ మార్గంలో నడుస్తున్నామని చెప్పుకోవచ్చు. ఆయనకు నిజమైన నివాళి అర్పిస్తున్నామని చెప్పుకుంటున్న వారు ఇందుకు తగిన విధంగా అడుగులు వేస్తున్నామా అన్నది ఆలోచించాలి. కేవలం గాంధీని స్మరించడంతో ఆశయాలు నెరవేరవు. మహాత్ముడి ఆశయాలు నెరవేరాలంటే ఆయన ప్రవచించిన సిద్దాంతాలను కొంతయినా నెరవేర్చేలా యత్నించాలి. అధికారం ఉన్నా..నిధులు సమకూరుతున్నా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఎందుకు మార్చలేకపోతున్నామో అన్నది నేటి పాలకులు ఆలోచించాలి. గాంధీజీ చెప్పిన చాలా విషయాలు నేటి ఉద్యమాలకు, ప్రభుత్వాల కు, దేశాలకు ఎజెండాలవుతున్నాయి. ప్రపంచానికి మహాత్మా గాంధీ శాంతి మార్గాన్ని చూపడమే కాకుండా గొప్ప ఆధ్యాత్మిక సంపదను వారసత్వంగా అందించారు. గాంధీజీ తన బోధనలు, నడవడి ద్వారా ప్రపంచానికి గొప్ప ఆధ్యాత్మిక వారసత్వ సంపదను అందించారు. గాంధీ భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని అహింసా మార్గంలో నడిపించిన తీరుతోనే ఆయనపై నేటికీ పరిశోధనలు కొనసాగుతున్నాయి. అనేక దేశాలు ఆయన చూపిన మార్గంలో పయనించే ప్రయత్నాలు చేస్తున్నాయి. సామాజిక కార్యకర్త అన్నా హజారే కూడా గాంధీ చూపిన అహింసామార్గంలోనే ముందుకు సాగి దేశంలో కదలిక తీసుకుని వచ్చారు. గాంధీ తర్వాత అవినీతి గురించి, రాజకీయాల్లో మార్పు వంటి అంశాలు జాతీయ అజెండా అయ్యాయి. అవినీతికి వ్యతిరేకంగా రాలేగాంవ్ సిద్దీలో ఉండే హజారే యావత్ దేశాన్ని కదలించాడు. ముఖ్యంగా ఈ తరం అంతా జాతీయ జెండాలతో ఆయన వెనుకే నిలబడింది. లాఠీ దెబ్బలు లేకుండా, హింసాపద్దతలకు తావీయకుండా ఆయన జాతీయ జెండా చేత పట్టారు. గాంధీ టోపీ పెట్టారు. 'గాంధీనే నా మార్గం' అన్నారు. యావత్ దేశాన్ని తన వెంట నడిపించుకున్నారు. ఈ తరం నెత్తుల మీద గాంధీ టోపీలు పెట్టుకోవడానికి నాటి గాంధీ ఆలోచన, ఆచరణ తప్ప మరోటి కాదు. అంటే ఉద్యమాలు చేసే వారికి తరతమ బేధాలు లేకుండా ఉద్యమంలోకి వచ్చే స్పూర్తికి గాంధీనే పునాది అని గుర్తించాలి. నేటి రాజకీయ నాయకులు బాపూను తలచి దండలు వేయడం తప్ప ఆయన ఆశయాలను తుంగలో తొక్కారు. ఈ దేశం ఎంతో ప్రగతి సాధించడానికి అవకాశం ఉన్నా స్వార్థ రాజకీయాల కారణంగా ముందుకు సాగలేకపోయాం. ఆ సంకల్పంతో ఆయనకు నివాళి అర్పిస్తే బాపూ కూడా ఆనందిస్తాడు. తాను నమ్మిన అహింసా సిద్దదాంతం కావచ్చు లేదా... ఉద్యమపంథా కావచ్చు...ఆచరించి బ్రిటిష వారికి వ్యతిరేకంగా గాంధీ దేశం కోసం పోరాటం చేశారు. బ్రిటిష వారిచేతనే భేష్ అన్పించుకోవడమే గాకుండా వారిని గడగడలాడించారు. గాంధీ ప్రత్యేకత అంటే అదే. ఆయన తను చెప్పిన సిద్దాంతాన్ని ఆచరించారు గనుకనే అశేషమైన ప్రజల మద్దతు సాధించగలిగారు. దేశ ప్రజల ఆలోచన స్థితిని, వారి చైతన్యాన్ని గుర్తించి వారిని ఉద్యమంలోకి రప్పించాలో గ్రహించిన గాంధీ స్వాతంత్ర్యాన్ని సాధించగలిగారు. అందుకే ఆయన నాటి భారత సమాజాన్ని కదలించేందుకు చాలా చిన్నచిన్న విషయాలనే ఎంచుకున్నారు. అంతే కాదు ప్రజల నిత్య జీవితంపై ప్రభావం చూపించే ఉప్పును ఉద్యమానికి ఆయుధం చేసుకున్న ధీశాలి. నిత్యావసరాలను, అత్యంత ప్రభావం చూపే అంశాలే ఆయన ఉద్యమ ఇతి వృత్తాలు. అందుకే దండి ఉప్పు సత్యాగ్రహం యావత్ దేశాన్ని కదలించింది. అందుకే అంతకు ముందు ఎంతో మంది స్వతంత్ర ఉద్యమాన్ని నడిపినా గాంధీకి ముందు గాంధీ తర్వాత అనే విభజన రేఖ వచ్చింది. అంతలా ఉద్యమాలను, ప్రజలను, పాలకుల ను గాంధీ ప్రభావితం చేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే తెల్లవారిని తరిమి కొట్టేందుకు ఎలాంటి ఆయుధాలు అక్కర్లేకుండా ముందుకు సాగిన ఉక్కు సంకల్పం గాంధీ సొంతం. నాడు బ్రిటిష ప్రభుత్వం పై యుద్ధం చేయడానికి ఆయన అహింసను ఆయుధంగా చేసుకున్నాడు కనుకనే బలవంతులైన వారిని ఎదిరించ గలిగారు. ప్రజలు కూడా ఎక్కడిక్కడా అహింసతో అడ్డుకున్నారు. గోచీ పెట్టుకున్న ఈ పెద్దాయన తో తమకు పేచీ లేదని బ్రిటిష పాలకులు భావించేలా చేశారు గాంధీ. కానీ ఆయనే తన శాంతియుత పద్దతులతో బ్రిటిషర్లను గడగడలాడించాడు. ఆనాటి ఉద్యమాన్ని ప్రత్యక్షంగా చూసిన వారు గాంధీ పట్ల ఆరాధ్య భావం పెంచుకున్నారు. ఆయన ఉద్యమానికి ముగ్దులయ్యారు. ఇంతటి అసాధారణ ప్రతిభ కలిగిన ఓ వ్యక్తి రక్త మమాంసాలతో ఈ భూమ్మీద జీవించాడంటే నమ్మలేకపోతున్నా మంటూ ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్స్టీన్ గాంధీ గురించి చేసిన వ్యాఖ్యలు మహాత్ముడి గొప్పతనానికి నిదర్శనాలు. తాను చెప్పిన సిద్దాంతాన్ని ఆచరించి చూపిన మహనీయుడు బాపు. ప్రజలను తమ సమస్యల పట్ల ముందుకు తీసుకుని వెళ్లాలన్న విషయాలను సూటిగా, భక్తి మార్గంలో, నైతిక మార్గంలో బోధించారు. ఆవే ఆయనను మహాత్ముడిగా నిలబెట్టాయి. చెప్పిన సిద్దాంతాలను ఆచరించడం వల్లనే ప్రపంచ చరిత్రలో ఆయన చిరస్మరణీయమైన వ్యక్తిగా నిలబడ్డాడు. ఆయన మనగడ్డమీద పుట్టడం మన అదృష్టం. ఆయనకు నివాళిగా దేశ పాలకలుఉ సత్ సంకల్పంతో పనిచేస్తారని ఆశిద్దాం.

# రుణమాఫీ కానివారికి గుడ్‌న్యూస్




జ్ఞాన తెలంగాణ సెప్టెంబర్ 30 (హైదరాబాద్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడిన అంశాల్లో రైతు రుణమాఫీ ప్రధానమైనది. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రైతు రుణమాఫీ హామీని నెరవేర్చేందుకు కృషి చేశారు. మూడు విడతల్లో రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసింది. మొదటి విడతలో లక్ష, రెండో విడతలో లక్షన్నర, మూడో విడుతలో రెండు లక్షల మేర రుణమాఫీ చేసింది. అయితే కొన్ని కారణాల వల్ల కొంత మంది రైతులకు రుణమాఫీ జరగలేదు. ఆధార్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లలో పేర్లు తప్పు కారణంగా కొందరు రైతులకు రుణమాఫీ కాలేదు. రేషన్ కార్డు ఉన్న వారికి రుణమాఫీ అవుతుందని రుణమాఫీలో ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో ఉంది. దీంతో రేషన్ కార్డులు లేని కారణంగా మరికొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదు.

త్వరలోనే గ్రీన్ సిగ్నల్

ఈ క్రమంలో రుణమాఫీ కానీ రైతులకు సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డులేని రైతుల రుణమాఫీకి లైన్ క్లియర్ అయ్యింది. దీనిపై క్షేత్ర స్థాయిలో లెక్కలను సర్కారు బయటకు తీసింది. గ్రామాల వారీగా రేషన్ కార్డులేని రైతు కుటుంబాల నిర్ధారణ ప్రక్రియను వ్యవసాయ అధికారులు పూర్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షలకుపైగా రేషన్ కార్డు లేక రుణమాఫీ కానీ రైతులున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఆధార్, బ్యాంకు అకౌంట్‌లో పేర్లలో తప్పులను కూడా అధికారులు సరి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష 20 వేలకు పైగా ఆధార్, బ్యాంక్ అకౌంట్ తప్పులను అధికారులు సరిచేశారు. దీంతో త్వరలోనే రేషన్ కార్డు లేని, ఆధార్ తప్పుల కారణంగా ఆగిన రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేయనుంది. ఇప్పటికే అర్హుల జాబితాను వ్యవసాయ శాఖ సిద్ధం చేసింది. ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే రైతుల ఖాతాలో డబ్బులు జమకానున్నాయి. ఆధార్ తప్పులు, రేషన్ కార్డులేని దాదాపు 5 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. మొత్తం 5 వేల కోట్లు రైతుల ఖాతాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయనుంది.

మూడు విడతలుగా...

కాగా.. రైతు రుణమాఫీని జూలై 18న ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. మొదటి విడతలో భాగంగా రూ. లక్ష వరకు రుణాలున్న 11 లక్షల 34 వేల మంది రైతుల ఖాతాల్లో రూ. 6 వేల కోట్ల నిధులు జమ చేసింది. జూలై 30న రెండో విడతలో భాగంగా రూ. 1 లక్ష నుంచి రూ. 1.5 లక్షల వరకు రుణాలున్న 6 లక్షల 40 వేల మంది రైతుల ఖాతాల్లో రూ. 6 వేల 90 కోట్ల నిధులు జమ చేసింది. రెండు విడతల్లో కలిపి రూ. 12 వేల 224 కోట్లు విడుదల చేసింది. ఆగస్టు 17న ఇక మూడో విడుతలో భాగంగా రూ. 1.5 లక్షల నుంచి రూ. 2 లక్షల వరకు రుణాలున్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది. అయితే రూ. 2 లక్షలకుపైగా రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు కానట్లు తెలుస్తోంది. కేవలం రూ. 2 లక్షల లోపు ఉన్నవారికే రుణమాఫీ సాయం అందినట్లు సమాచారం.

# నీటిని కాపాడుకుంటేనే మానవ మనుగడ

## ఎం.ఎ నగర్ లో నీటి వృధాను అరికట్టే కార్యక్రమం పై అవగాహన ర్యాలీ




జ్ఞాన తెలంగాణ సెప్టెంబర్ 30(హైదరాబాద్ న్యూస్) ప్రతి ఒక్కరూ నీటిని కాపాడుకోవాలని నీటిని వృదా చేయకుండా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. హైదరాబాద్ లోనిమియాపూర్ డివిజన్ పరిధిలోని ముజఫర్ అహ్మద్ నగర్ లో వాటర్ ఎయిడ్ ఇండియా కమ్యూనిటీ పేసిలటర్ దేవదాస్ మాట్లాడుతూ నీటి వృధాను అరికట్టి, లీకేజీల గుర్తించి సత్వరం వాటి మరమ్మత్తులు చేసుకోవాలన్నారు. ఎం.ఎ నగర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు దోర్నాలరవికుమార్, సురేష్ యాదవ్, కడుకుంట్ల రాంబాబు, బిజెపి నాయకులు ప్రవీణ్ గౌడ్, అనిల్ రెడ్డిల బృందం స్థానికంగా ఉన్న ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్, విద్యార్థులతో కలిసి ర్యాలీగా బయలుదేరి కాలనీలో వీధి వీధి తిరుగుతూ సేవ్ వాటర్, సేవ్ లైఫ్ అంటూ నినాదాలు చేస్తూ కాలనీ కలియ తిరిగారు. నీటి విలువ గురించి తెలియపర్చుతూ నీటి వృధాను అరికట్టాలని, ప్రతీ ఇంట్లో నీటి నిలువ ట్యాంకులు నిండితే వెంటనే నల్ల కట్టేసి ఇతరుల అవసరాల కోసం వారికి ఆ నీరు ఉపయోగ పడుతుంది అని వృథాగా రోడ్ల పైకి, డ్రైనేజ్ లో కి వదలవద్దు అని తెలియ జేశారు. హైటెక్ జోన్ లో నీటి ఇబ్బందులు రాకుండా ప్రతీ గృహ నిర్మాణ దారుడు ఇంకుడు గుంతలు విధి గా ఏర్పాటు చేసుకోవాలి అని, అలాగే లీకేజీ లాంటివి ఉంటే వెంటనే మరమ్మత్తులు చేసుకోవాలని మానవుని దైనందిన జీవితంలో నీటి యొక్క అవసరత, దాని పొదుపు గా వాడుకోవాలిసిన ఆవశ్యకతను బండి రామకృష్ణ గౌడ్, కడుకుంట్ల రాంబాబు లు వివరిస్తూ భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగితే అవి మనకు ఉపయోగ పడతాయి కాబట్టి దీనిపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పిస్తూ ఉండాలని అన్నారు. లేదంటే పొరుగు రాష్ట్ర మైన కర్ణాటక నీటి కష్టాలు వస్తాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నవీన్ నేత, మధు, శ్రీకాంత్, సత్య రాజ్, నాగేష్, హీరా వర్దన్, సుమన్ లతో పాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఏ ఈ ఓల నిరసన....

## పని భారం అధికం... సహాయకులను నియమించాలి...





మానకొండూర్ ( అక్టోబర్ 1 ) విజన్ ఆంధ్ర ప్రతినిధి దండు సమ్మయ్య గ్రామాల్లో రైతులకు సేవలందించేందుకు గ్రామ విస్తరణ అధికారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామాల్లో సహాయకులను నియమించాలని విధులకు హాజరై నిరసన మంగళవారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఈవోలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిజిటల్ క్రాఫ్ట్ సర్వేను కస్టర్‌లోని 1 ఏఈఓ 5 గ్రామాల నుండి 8 గ్రామాల వరకు రైతుల పూర్తి సమాచారాన్ని చేయాల్సి వస్తుందని సుమారు పదివేల ఎకరాలకు పైన డిసిఎస్ సర్వే చేయాలంటే గ్రామ విస్తరణ అధికారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని రాష్ట్ర ఉన్నతాధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వము, అధికారులు పట్టించుకోవడంలేదని రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల ఐకాసా పిలుపుమేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఏఈవోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ జాయింట్ సెక్రటరీ ఐలయ్య...



మానకొండూర్( అక్టోబర్ 1) విజన్ ఆంధ్ర ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా చల్ల ఐలయ్య ఏకగ్రీవంగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ సంఘం అధ్యక్షులు గణపతి రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సంఘ సమావేశాన్ని నిర్వహించి రాష్ట్ర సంఘం లో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన చల్ల ఐలయ్యను అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియామకం చేసినట్లు అధ్యక్షులు గణపతి రెడ్డి తెలిపారు. జిల్లా అధ్యక్షుడి శుభాకాంక్షలు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తణుకు సురేష్, సభ్యులు గాజుల శ్రీనివాస్ రాష్ట్ర జిల్లా అసోసియేషన్ సభ్యులు ఐలయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి, తెలంగాణ రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు గణపతి రెడ్డికి, అందుకు కృషి చేసిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తనకు సురేష్, రాష్ట్ర జిల్లా సభ్యులకు ఐలయ్య కృతజ్ఞతలు తెలిపి, రా రైస్ మిల్లర్స్ సమస్యలపై అహర్నిశలు పోరాడుతానని ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ,జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ,సభ్యులు తదితరులు ఉన్నారు.

# హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక



ఆర్మూర్ అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ):నిజామాబాద్ మరియు కామారెడ్డి ఉమ్మడి జిల్లాల సీనియర్ మెన్ అండ్ ఉమెన్ హ్యాండ్ బాల్ సెలక్షన్స్ ఆర్మూర్ లో నిర్వహించడం జరిగినది. తెలంగాణ రాష్ట్రం హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు నేడు టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ బాయ్స్ స్కూల్ ఆర్మూర్ నందు నిజామాబాద్ మరియు కామారెడ్డి ఉమ్మడి జిల్లాల సీనియర్ మేన్ అండ్ ఉమెన్ హ్యాండ్ బాల్స్ సెలక్షన్స్ ని నిర్వహించడం జరిగిందని, ఈ ఎంపిక ప్రక్రియ లో నిజామాబాద్ మరియు కామారెడ్డి జిల్లాల నుండి మెన్ విభాగంలో 50 మంది క్రీడాకారులు ఉమెన్ విభాగంలో 30 మంది క్రీడాకారిణిలు పాల్గొన్నారు అని నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గంగ మోహన్ చక్రు, ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ లు తెలియజేశారు. ఈ ఎంపిక ప్రక్రియలో మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 9.10.11వ తేదీలలో రంగారెడ్డి జిల్లాలో జరగబోయే 53వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలియజేయడం జరిగింది. ఎంపిక ప్రక్రియలను నిజాంబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి గట్టడి రాజేష్ ఆధ్వర్యంలో పి ఈ టి లు సంజీవ్, రాజేందర్ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ బాయ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ పూర్ణచందర్ మరియు పీడీలు మరియు పి ఈ టి లు భాగ్య, అనూషలు & ఉపాధ్యాయ బృందం, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

# వెంకటేశ్వర కాలనీ గాయత్రి మాత ఆలయం ప్రారంభోత్సవం


## ఆధ్యాత్మిక భావం పెంపొందించుకుంటే ఈర్ష ద్వేషాలు ఉండదు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.




రాజేంద్రనగర్ అక్టోబర్ 1(విజన్ ఆంధ్ర న్యూస్) ఆధ్యాత్మిక భావం పెంపొందించుకుంటే ఈర్ష ద్వేషాలు ఉండదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మంగళవారం వెంకటేశ్వర కాలనీలో గాయత్రి మాత ఆలయం అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ తి. ప్రకాశ్ గౌడ్ ఆలయ కమిటీ చైర్మన్ బి. ఉపేంద్రనాథ్ రెడ్డి ఆత్మీయంగా స్వాగతించారు.ఎమ్మెల్యే తి. ప్రకాశ్ గౌడ్ ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని, ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని దీవెనలను ప్రసాదించేదిగా మారుతుందని చెప్పారు. గాయత్రి మాత మంత్రం వేదాల మూలమంత్రంగా పూజించబడుతున్నదని, ఈ ఆలయం భక్తులకు మానసిక ప్రశాంతతను అందించడానికి ముఖ్యమైన స్థలమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మల్లేశ్ , శ్రీ రామకృష్ణా రెడ్డి, కౌన్సిలర్లు శైలజ, వందన నాగేశ్, ఎల్ల లావణ్య, పద్మారావు, నవీన్, షైక్ ఆరిఫ్, ఆరిఫ్ భాయ్, బషీర్ భాయ్, ఏర్పుల కుమార్ ఎ. రాజు, జయరాజ్, భానుచందర్, లక్ష్మి, శ్రీ శివ గంగా, గంగాధర్ గార్లు పాల్గొన్నారు. వీరి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తులకు ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది. బి. ఉపేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, వెంకటేశ్వర కాలనీ ప్రజల కోసం ఈ ఆలయ నిర్మాణం ఆధ్యాత్మికతను మరియు సమాజంలో సద్బుద్ధిని ప్రేరేపించే కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు కౌన్సిలర్లు ఈ ఆలయం భక్తులకు స్పూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమం ముగింపులో, ఎమ్మెల్యే గాయత్రి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సమాజానికి శాంతి, శ్రేయస్సు కలగాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షునిగా ముంగలి సురేష్





మేడిపల్లి,అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ నాయి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా ముంగలి సురేష్,ప్రధాన కార్యదర్శి-పి. నరేష్,గౌరవ అధ్యక్షులుగా టి.సాయి బాబా,ఏ. పరశురాములు,ముఖ్య సలహాదారులుగా పి . వెంకటేష్, తిరుపతి,పోచయ్య,ఉపాధ్యక్షుడుగా సి. ఆంజనేయులు, కార్యనిర్వహక అధ్యక్షుడుగా ఎన్. సుదర్శన్,కోశాధికారి ఎస్.సతీష్,కార్యదర్శి పి. వెంకటేష్, సంయుక్త కార్యదర్శి బి. సిద్దు రాములు, ప్రచార కార్యదర్శి కె. జానకి రామ్ లను ఎన్నుకోవడం జరిగింది.

# శ్రీరంగాపురం ఎస్ఐని సన్మానించిన జానంపేట గ్రామస్తులు

వనపర్తి జిల్లా అక్టోబర్ 01 (విజన్ఆంధ్ర ప్రతినిధి): వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై ఎం. రామకృష్ణను మంగళవారం జానంపేట గ్రామానికి చెందిన వారణాసి నాగరాజు ఆచారి మరియు గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు లక్ష్మణ్ సాగర్, ఇమ్రాన్ ఎస్ఐకి ఘనంగా సన్మానించారు. అనంతరం వారణాసి నాగరాజు ఆచారి మాట్లాడుతూ జనంపేట గ్రామంలో రాత్రి 9 తర్వాత పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలనీ అదేవిదంగా ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా చూస్తూ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించే విధంగా ఒక్క సీసీ కెమెరా వంద నుండి నూట యాభై మంది కానిస్టేబుల్ తో సమానమని...,కావున గ్రామంలో గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను త్వరగా ఏర్పాటు చేసి, గ్రామంలో సమస్యలను పరిష్కరించి గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఎస్ఐని కోరగా ఎస్ఐ సానుకూలంగా స్పందించారు.

# సినిమా సెట్ అనుకుంటే పొరపాటే...

## దేవీ నవరాత్రోత్సవాలకు కాచాపూర్ లో వెలసిన సెట్...



మానకొండూర్ ( అక్టోబర్ 1) విజన్ ఆంధ్ర ప్రతినిధి దండు సమ్మయ్య సినిమా సెట్ అనుకుంటే పప్పులో కాలేసినట్టే పొరపాటేనని గ్రామంలో గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, కాచాపూర్ గ్రామంలో దసరా పండుగను పురస్కరించుకొని ముందుగా పది రోజులపాటు దుర్గ దేవీ నవరాత్రి రాత్రోత్సవాలను నిర్వహించే ఆనవాయితీ కొనసాగుతుంది. దుర్గాదేవి భక్తులు అమ్మవారి విగ్రహాన్ని దసరా ముందు గ్రామాల్లో నెలకొల్పి, మాలలు ధరించి, అత్యంత భక్తిశ్రద్ధలతో 9 రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, 10 వ రోజున ఆయా గ్రామాల్లోని చెరువులలో కుంటలలో నిమజ్జనం చేస్తారు. దుర్గాదేవి నవరాత్రి ఉత్సవం పురస్కరించుకుని, కాచాపూర్ గ్రామంలో సినిమా సెట్ తలపించే విధంగా అమ్మ మండపాని ఏర్పాటు చేశారు.

## జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

# ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం





నిజామాబాద్, అక్టోబర్ 01( విజన్ ఆంధ్ర ):మహిళ, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల, ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు.ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవమును పురస్కరించుకొని సెప్టెంబర్ 25వ తేదీ నుండి 30 తేది వరకు వారోత్సవాలను జరుపుకున్నారు. నిజామాబాద్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయములో జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా స్థాయి సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్/ ఫోరంలు/ ఫౌండేషన్స్/ ట్రస్టులు/ క్లబ్స్/ సొసైటీల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వృద్ధాశ్రమాల నిర్వాహకులు, వయో వృద్ధుల సమక్షములో అవగాహనా కార్యక్రమము, ప్రారంభోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వారోత్సవాలలో భాగముగా జిల్లా స్థాయి సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు, వృద్ధాశ్రమాల నిర్వాహకులు సమగ్ర శిశు పథక అభివృద్ధి అధికారిణి గల ఆద్వర్యంలో వృద్ధాశ్రమాలలోని వయో వృద్దులకు వినోద కార్యకలాపాలు, ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించి గెలుపొందిన వయో వృద్దులకు బహుమతులను అందజేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి సహకారంతో ఆరోగ్య శిభిరాలను ఏర్పాటు చేసి వారికి అవసరమగు మందులను ఉచితముగా పంపిణీ చేయడం జరిగింది. మోపాల్, కేశపల్లి గ్రామాలలో వయో వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ కై సూచనలు, తల్లిదండ్రుల వయో వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం పై అవగాహన కార్యక్రమములు ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు.. ప్రతి అంగన్ వాడి కేంద్రములలో దాదాపు మూడు తరాల వయో వృద్దులు పిల్లలతో "గ్రాండ్ పేరెంట్స్ డే" కార్యక్రమము నిర్వహించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ వారోత్సవాలలో భాగంగా అక్టోబర్ 1వ తేది ఓల్డ్ కలెక్టర్ కార్యాలయము నుండి రాజీవ్ గాంధీ ఆడిటోరియం, తిలక్ గార్డెన్ వరకు వివిధ పాటశాలల విద్యార్థులతో, వయో వృద్దులతో అవగాహణ ర్యాలీని సునీతా కుంచాల, జిల్లా జడ్జ్/ చైర్మన్ డి ఎల్ సి ఎ జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు, అతిథులు, వయో వృద్దుల సంరక్షణ చట్టం నియమ నిభంధనల గురించి వివరించారు. రాంపూర్ గ్రామము లో ప్రభుత్వము తరపు నూతనముగా వృద్ధాశ్రమమును నిర్మించడమైనదాని అతి త్వరలోనే నిరాశ్రయులైన వృద్దులకు వసతి కల్పించబడునని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చర్మన్
బి.ఆంజనేయులు తెలియజేశారు.అంకాపూర్ లో గల లాలన వృద్ధాశ్రమ నిర్వాహకులు కీ.శే. రాజారెడ్డి, కిసాన్ నగర్ వృద్ధా శ్రమ అధ్యక్షులు కీ.శే. మల్లయ్య అకాల మరణానికి గాను కార్యక్రమము లో సంతాపం తెలియజేసినారు. ఈ కార్యక్రమములో పలు సేవలు అందించినటువంటి వయో వృద్దులకు, అధ్యక్షులకు, రైతులకు, సైనికులకు ముఖ్య అధితులచేతుల మీదుగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ దండు నీతూ కిరణ్ , సుదాం లక్ష్మి , జిల్లా సంక్షేమ అదికారిణి ఎస్.కే. రసూల్ బీ , సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు/ అసోసియేషన్స్/ ఫోరమ్స్/ క్లబ్స్/ సొసైటీల యొక్క ప్రతినిధులు బి. ఆంజనేయులు , టి. రాం మోహన్ , యం. రాజేశ్వర్, దారం గంగాధర్ , టి. అశోక్ , నారాయణ రెడ్డి , యం. రవీందర్ , చిటుకుల భూమయ్య ,ఆడెపు మనోహర్ , మురహరి , ఫయజుద్దిన్, నారాయణ వర్మ , రాజ గౌడ్ , పల్లెపు సత్యనారాయణ , లాలన వృద్ధాశ్రమ నిర్వాహకురాలు సునీతా , బంగారు సాయిలు,వయో వృద్దులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హరియాణా రాజ్ భవన్ - చండీగఢ్



సిద్దిపేట జిల్లా, అక్టోబర్ 1(విజన్ ఆంధ్ర ప్రతినిధి): గత శుక్రవారం సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలం లో 5 వ తరగతి చదివు తున్న మైనర్ బాలిక పై జరిగిన అత్యాచార ఘటనపై హరియాణా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు తీవ్రంగా స్పందించి, సిద్ధిపేట జిల్లా పోలీస్ కమీషనర్ శ్రీమతి అనురాధ గారితో ఫోన్ లో మాట్లాడి నిందితుడిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. బాధిత బాలికకు పునరావాస ఏర్పాట్లు చేయాల్సిందిగా, అలాగే బాలికకు కస్తూరిబా గాంధీ పాఠశాలలో చదువుకునేందుకు ఏర్పాట్లు చేయాల్సిందిగా, ఘటన పై పారదర్శకంగా విచారణ జరిపి నిందితుడు షెరీఫుద్దీన్ ని కఠినంగా శిక్షించాలని శ్రీ బండారు దత్తాత్రేయ గారు కోరారు. పోలీస్ కమీషనర్ గారు సానుకూలంగా స్పందించి బాలిక ఉన్నత చదువులకోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, అలాగే నిందితునిపై కఠిన చర్యలు తీసుకుంటామని గవర్నర్ గారికి హామీ ఇవ్వడం జరిగింది.

## పెబ్బేరు మార్కెట్ యార్డును సందర్శించిన డిసిసిబి చైర్మన్



వనపర్తి జిల్లా అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) వనపర్తి జిల్లా పెబ్బేరు మార్కెట్ యార్డ్ ను మంగళవారం డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి టిసిసిబి డైరెక్టర్ వీర్లదిన్నె రంగారెడ్డి సందర్శించి నూతనంగా ఎన్నికైన పాలకమండలితో సమావేశ నిర్వహించారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్లు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు రామన్ గౌడ్,మెతే రాములు గౌని యుగంధర్ రెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్, రాముడు, గుడిసె రమేష్ ఎం.డి, జాంగిర్ మిద్దె శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



చేవెళ్ళ,అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం బెజవాడ శ్రీనివాస ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. దసరా సెలవు సందర్భంగా ముందుగానే పాఠశాలలో బతుకమ్మ వేడుకలు జరిపారు. ఈ మేరకు పూలతో బతుకమ్మలను తయారు చేసి మధ్యలో బతుకమ్మను పెట్టి పాటలు పడుతూ బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి: వట్టెపు సైదులు

హుజూర్ నగర్ రూరల్/ చింతల పాలెం. అక్టోబర్ 1( విజన్ ఆంధ్ర ప్రతినిధి): సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జువారి సిమెంట్ కార్మికుల సమావేశం శౌరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ సిఐటియు కన్వీనర్ వట్టేపు సైదులు కార్మికులు కనీస వేతనం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26.000 రూపాయలు ఇవ్వాలని కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. కార్మికులు పరిశ్రమలో శ్రమ దోపిడీకి గురవుతున్నారని వారన్నారు. కేంద్రంలో బిజెపి రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక మూడు చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు ద్రోహం చేసినారని వారన్నారు. దేశంలో బడా పెట్టుబడిదారులు ఆదాని . అంబానీ కంపెనీలకు కార్మిక చట్టాలను అనుకూలంగా మార్చారని వారు విమర్శించినారు. కేంద్ర . రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు దేశవ్యాప్తంగా కార్మికుల్ని ఐక్యపరిచి పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని సిమెంట్ యాజమాన్యాన్ని హెచ్చరించినారు. ఫ్యాక్టరీల్లో వలస కార్మికుల రక్షణ లేక కార్మికులు చనిపోతున్న ఫ్యాక్టరీ యాజమాన్యం ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు హెచ్చరించారు. అనేక పరిశ్రమల్లో కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ .పిఎఫ్. బోనస్ .లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. కార్మికులకు విశ్రాంతి గది ఏర్పాటు



చేయాలని, అన్ని సిమెంట్ పరిశ్రమల్లో యాజమాన్యాన్ని కోరినారు. కార్మిక సమస్యలపై ఎదుర్కొంటున్న సమస్యలను సిఐటియు అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామని వారు అన్నారు. కనీస వేతనం 26.000 ఇవ్వాలని ఇవ్వనీడలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారన్నారు. హుజూర్నగర్ పట్టణంలో ఈఎస్ఐ హాస్పిటల్ లో కార్మికులకు మెరుగైన వైద్యం అందించడంలో సంబంధిత అధికారులు ప్రభుత్వం వైఫల్యం చెందిందని వారు అన్నారు. కార్మికులకు హాస్పటల్లో డాక్టర్ అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం ప్రమాదం జరిగినప్పుడు చేయాలని వారి డిమాండ్ చేసినారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు నాగయ్య శౌరి రవి . నన్నేసా. సాంబ. జయరాజు. వీరయ్య. రాజశేఖర్. శీను. తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ జీవితం మనందరికీ స్ఫూర్తి - మాజీ ఎంపీ నామ



ఖమ్మం, అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర): జాతిపిత మహాత్మా గాంధీ జీవితం మనందరికీ స్ఫూర్తి అని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గాంధీ సత్యం, అహింస, సామరస్య విధానాలు మాత్రమే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలందరికీ మార్గదర్శకంగా నిలిచారన్నారు. స్వరాజ్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం నేటి సమాజంలోనూ స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. గాంధీ మహాత్ముడు తన సిద్ధాంతాలతో బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడారని పేర్కొన్నారు. దేశ ప్రజలను శాంతి, అహింస, సత్యాగ్రహం వైపు నడిపించి, మన దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధింపజేశారని గుర్తుచేశారు. ప్రపంచ మానవాళికి అవసరమైన సిద్ధాంతాలను గాంధీజీ బోధించడమే కాకుండా, ఆ బోధనలను స్వయంగా ఆచరించి చూపారన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర సాధనకు కేసీఆర్ పోరాటం చేశారన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా, తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ గ్రామ స్వరాజ్యం సాధన కోసం నిరంతర కృషి చేసారని, పల్లెల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని గాంధీజీ కలలను కేసీఆర్ నిజం చేస్తూ, పల్లె ప్రగతి వంటి పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. ఈ పథకాల ద్వారా గ్రామీణ సమాజంలో స్వావలంబనను ప్రోత్సహిస్తూ, పల్లెల అభివృద్ధి ద్వారా గాంధీ ఆశయాలను సాకారం చేస్తూ, నాడు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ఆదర్శంగా నిలిపారని తెలిపారు. మహాత్మాగాంధీ వారసత్వాన్ని గౌరవించడం మనందరి బాధ్యత అని, ఆయన చూపిన మార్గం, సమాజంలో ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం నడిపిన ఉద్యమం ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ గాంధీ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను పాటిస్తూ, అహింస, శాంతి, సత్యం మార్గంలో మన ముందుకు సాగుదామని నామ పిలుపునిచ్చారు.

# కార్పెంటర్స్ కు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## -బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



నేరేడుచర్ల అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలో కార్పెంటర్స్ కు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడువిజ్ఞప్తి చేశారు మంగళవారం నాడు ఉమ్మడి నేరేడుచర్ల మండలాలకు చెందిన కార్పెంటర్ సమావేశంలో మండల కేంద్రంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైప్రసంగిస్తూ కేవలం చేతి వృత్తిని నమ్ముకొని ఎలాంటి ఆస్తులు లేక... కనీసం సొంత ఇండ్లు లేక అనేకమంది కార్పెంటర్స్ ఆర్థిక బాధలు ఎదుర్కొంటున్నారని, ఆర్థిక బాధలు ఎదుర్కొంటున్న కార్పెంటర్స్ ఆదుకునేందుకు ప్రభుత్వ ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని 50 సంవత్సరాలు నిండిన అనేకమంది కార్పెంటర్లకు సరిగా కళ్ళు కనిపించక, పనిచేయలేక పోతున్నారని అందుకొరకు వారికి నెలకు 5 వేల రూపాయల పెన్షన్ అందించాలని అందరికీ డిజిటల్ ఆరోగ్య కార్డులు అందించి ఆదుకోవాలని, పట్టణ ప్రాంతాల్లోనూ గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇండ్లు లేని కార్పెంటర్లను గుర్తించి అందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కార్పెంటర్ కుటుంబాల్లోని పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య అందించాలని చదువు ఉండి అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కింద బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలు అందించాలని ఆయన కోరారు. సమావేశానికి తునికి పాటి మల్లాచారి అధ్యక్షత వహించగా, నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, తునికిపాటి జగన్నాథ చారి, సూరోజు వెంకటేశ్వర్లు, వజ్రాల లింగాచారి, సతీష్, లంకెలపల్లి శంకరాచారి, జానకి రాములు, శ్రీపాద శ్రీనివాసాచారి, కొడకండ్ల శివ వెంకన్న నరసయ్య పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రతపై సాంస్కృతిక కళాబృందం ఆట పాట



వనపర్తి జిల్లా అక్టోబర్ 01 (విజన్ఆంధ్రప్రతినిధి): వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి పి.సీతారాంనాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం మంగళవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం వైశాఖాపూర్ గ్రామంలో పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛభారత్ సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు బాల్యవివాహాల నిర్మూలన వంటి అంశాలతో కళాకారులు తమ యొక్క ఆటపాటల ద్వారా ప్రజలను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీఓ శాఖపూర్ స్పెషల్ ఆఫీసర్ రోజా, గ్రామ కార్యదర్శి నవీన్ కుమార్, కళాబృందం నాయకుడు టీంలీడర్ గుడిసె శివలింగం, కళాకారులు డప్పు నరసింహ, ఎస్. శ్రీనివాస్, డి. కృష్ణయ్య, బోనాసిరాజు,ఎన్. సువర్ణ, ఎమ్, రాధా, గ్రామ అంగన్వాడీ టీచర్స్ పారిశుధ్య కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో "స్వచ్ఛత హి సేవా"

# అవగాహన కార్యక్రమం శ్రమదానం

- ముందస్తు గాంధీ జయంతి వేడుకలు
- సత్యం, శాంతి, ప్రేమలకు చిహ్నంగా నిలిచిన గాంధీజీని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి
- పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవాలి
- స్వచ్ఛత హి సేవా" అవగాహన కార్యక్రమంలో జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లాల్, సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్




నిజామాబాద్ ,అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర ): నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో సీబీసీ, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం పాలిటెక్నిక్ కళాశాలలో "స్వచ్ఛత హి సేవా" అవగాహన కార్యక్రమం శ్రమదానంతో పాటు ముందస్తు గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి జిల్లా యువజన అధికారి శైలి బెల్లాల్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నరేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి శైలి బెల్లాల్, సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్ సంయుక్తంగా మాట్లాడుతూ సత్యం, శాంతి, ప్రేమలకు చిహ్నంగా నిలిచిన గాంధీజీని ప్రతి ఒక్కరూ స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. మహాత్ముల జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యతగా పేర్కొన్నారు. 'స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత' నినాదంతో ఈ ఏడాది "స్వచ్ఛత హి సేవా" కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం, మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవించడం, స్వచ్ఛతను ఓ జీవన విధానంగా మార్చుకోవలన్నారు. స్వచ్ఛతా కార్యక్రమాల్లో యువతి, యువకులు చురుగ్గా పాల్గొని ప్రతి ఒక్కరికి స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు తడి చెత్త పొడి చెత్తను ఇలా వేరు చేయాలని అంశంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో "స్వచ్ఛత హి సేవా" కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిబిసి ఎఫ్ పీఏ రషీద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎన్ సిసి అధికారులు, ఎన్ఎస్ఎస్ వాలింటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు - అమ్మ కోసం ఒక మొక్క



వనపర్తి జిల్లా అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) భారతదేశ ప్రధాని మాన్య శ్రీ నరేంద్రమోడీ పిలుపుమేరకు "ఏక్ పెడ్ మాకే నామ్ " "అమ్మకోసం ఒక మొక్క". కార్యక్రమాన్ని స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా,పచ్చదనం పెంచే కార్యక్రమాన్ని మంగళవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పరిధిలోని యాపర్ల ప్రాథమిక పాఠశాలలో చేపట్టారు. వెంకటకృష్ణ అనే విద్యార్థి తల్లి సంధ్య మరియు తండ్రి రామకృష్ణుడు వారి కోరిక మేరకు ఉపాధ్యాయుల సలహాతో "కేక్ కటింగ్" సాంస్కృతికి దూరం చేస్తూ, బాబు పుట్టినరోజు పాఠశాలల్లో జరుపుకున్నారు. వారు పాఠశాలలో విద్యార్థులందరికీ "పాయాసం" పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థి తన తల్లి పేరున పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి దానిని పెంచుటకు దత్తత తీసుకున్నాడు. వీరి దత్తత స్వీకారానికి తల్లిదండ్రులు కూడా అంగీకరణ చేసి సంరక్షణ బాధ్యతను స్వీకరిస్తారని వారు తెలిపారు. పుట్టినరోజు నాడు మొక్కలు పెంచే కార్యక్రమం నిరంతరంగా కొనసాగిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హుస్సేన్ యాదవ్, వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు మురళీకృష్ణ రూపొందించి నిర్వహించారు ,

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు తల్లిదండ్రుల పట్ల ప్రేమ, బాధ్యత మరియు సంరక్షణ అలవటంతో పాటు "భూమాత "సంరక్షణ కూడా నెరవేరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జయమ్మ , పంచాయతీ సెక్రెటరీ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు అల్లి రానణి సౌందర్య ,ఆయాలు శంకరమ్మ, రాణి మరియు స్వరాజ్యం బాబు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి....

### - పారేపల్లి శేఖర్ రావు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.



నేరేడుచర్ల అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర): అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ గ్రామ మహాసభలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ముఖ్యంగా పేద ప్రజలు రేషన్ కార్డులు లేక సొంత గృహాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, గత పది సంవత్సరాల నుండి తెలంగాణలో రేషన్ కార్డులు జారీ చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డుల జారీ చేపట్టాలన్నారు. రైతు భరోసా ఎకరాకు 7500 చొప్పున వెంటనే విడుదల చేసి రైతాంగాన్ని అప్పుల పాలు కాకుండా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను సీనియర్ నాయకులు అరబండి శ్రీరామయ్య, అరబండి భూషయ, కట్టా మధు, మామిడి నాగ సైదులు, మామిడి జానకి రాములు, లొడంగి వీరబాబు, సెనగాని సైదులు, మండలి భిక్షం, ఖమ్మంపాటి పాపులు, అరి బండి జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

కారేపల్లి,అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర): విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు వడ్డే శాంతమ్మ (101) సోమవారం రాత్రి మృతి చెందారు.ఆమెకు ఏడుగురు కుమార్తెలు,ఒక కుమారుడు సంతానం. మనుమలు,మనువరాళ్లు,ముని మనవలు,ముని మనవరాళ్లు కలిపి వందమందికి పైగా కుటుంబ సభ్యులున్నారు.మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు.ఆమె కుమారుడు సీపీఐ మాస్ లైన్ నేత వడ్డే వెంకటేశ్వర్లుకు సానుభూతి తెలియజేశారు..

# కార్పొరేట్ హెయిర్ సెలూన్ ను వ్యతిరేకిస్తూ నిరసన.....

- నాయి బ్రాహ్మణుల పొట్ట కొట్టొద్దు...
- కార్పొరేటర్ సెలూన్ ను ఏర్పాటు చేయొద్దని సంఘమ్ ఆధ్వర్యంలో సమావేశం.
- రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ఆర్థికంగా రాజకీయం లో విద్య వైద్యం పరంగా అవకాశాలు కల్పించండి



నేరేడుచర్ల. అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర): నేరేడుచర్ల మండల కేంద్రంలోని మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్పొరేటర్ హెయిర్ సెలూన్ ను వ్యతిరేకిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షుడు మొగరాల వాసు మాట్లాడుతూ నేరేడుచర్లలో గత 30 సంవత్సరాలుగా నివసిస్తూ వృత్తిపరంగా హెయిర్ సెలూన్ ను నాయి బ్రాహ్మణ కుటుంబీకులు నిర్వహిస్తున్నారని వారి యొక్క వృత్తికి ఆటంకం కలిగిస్తూ గత కొంతకాలంగా ఇతర కులాలకు చెందిన వారు కార్పొరేటర్, హెయిర్ సెలూన్ ను ఏర్పాటు చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు. కార్పొరేటర్ హెయిర్ సెలూన్ వలన వృత్తిపరమైన నాయి బ్రాహ్మణలకు తగినంత పని లేక ఆర్థికంగా తీవ్ర నష్టం జరుగుతుందని చిత్తశుద్ధితో తక్షణమే ఇతర కులాలవారు ఇట్టి వృత్తిని మానుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా నాయి బ్రాహ్మణులలో ఆర్థికంగా బలపడిన వారు కూడా కార్పొరేట్ హెయిర్ సెలూన్ మానోకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఒక చట్టం జీవో చేయాలి మానవుడు పుట్టుక నుండి చావు వరకు సేవలందిస్తున్న వారికి చివరికి వృత్తిపరంగా అన్యాయం జరుగుతుంది నాయి బ్రాహ్మణ ను రాజకీయ ఆర్థికంగా విద్యా వైద్యం అవకాశాలు కల్పించాలి. 50 సంవత్సరాల పైబడిన వారికి పింఛన్ మరియు హెల్త్ కార్డ్స్ ఏర్పాటు చేయాలని కోరారు నేరేడుచర్ల నాయి బ్రాహ్మణ సేవా అధ్యక్షులు మొగరాల వాసు ,గౌరవ అధ్యక్షులు మొగరాల సత్యనారాయణ ,ప్రధాన కార్యదర్శి కాపర్తి శీను, ఉపాధ్యక్షులు రాచమల్ల కృష్ణ, కార్యదర్శి మేడిపల్లి నాగయ్య., కోశ అధికారి. పిల్లుట్ల లక్ష్మణ్, వీరస్వామి,ఉదయ్, రాంప్రసాద్ తిరుమలగిరి నాగేశ్వరరావు తిరుమలగిరి నాగయ్య, మోగరాల సుందర్, పయ్యావుల వెంకన్న, పేరూరి నాగయ్య.,నాగరాజ్, సతీష్ ,తిరుమలగిరి ఉపేందర్ , కార్తీక్,నాగరాజు, వీరబాబు, ధన మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యుజే(ఐజేయు) కృషి
టీయుడబ్ల్యూజే(ఐజెయు) జిల్లా సహాయ కార్యదర్శి కె . భాస్కర్
జర్నలిస్టుల ఇండ్ల స్థలాల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం



రంగారెడ్డి బ్యూరో, అక్టోబర్01(విజన్ ఆంధ్ర): అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా టీయుడబ్ల్యూజే(ఐ జెయు) కృషి చేయడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి కే భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం షాద్ నగర్ లో టియుడబ్ల్యూజే రంగారెడ్డి సహాయ కార్యదర్శి భాస్కర్, షాద్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ధన్నారం రమేష్ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ఇంటి స్థలాల దరఖాస్తు పత్రాలను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమం కోసం గత కొన్ని సంవత్సరాలుగా యూనియన్ అనేక పోరాటాలు చేసిందని అన్నారు. ప్రస్తుతం ఇండ్ల స్థలాల కోసం చేపడుతున్నటువంటి విలేకరుల వివరాల సేకరణ అనంతరం నియోజకవర్గాల వారీగా లిస్టులను తయారు చేసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీకి అందజేస్తామని స్పష్టం చేశారు. ఆయన నుంచి ప్రభుత్వానికి నివేదిక అందజేసేందుకు రాష్ట్ర యూనియన్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. సంఘాలకు అతీతంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల వివరాలను సేకరించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు అసలు ఎవరు కొసరు ఎవరు అనేది తేల్చాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి స్థలాలతో పాటు ఆరోగ్య భీమా కల్పన తదితర అంశాలపై పెద్ద ఎత్తున కసరత్తు జరుగుతుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వస్తుండటం ఎంతో అభినందనీయమని వివరించారు. ఇళ్ల దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి తగిన సమాచారంతో సకాలంలో ఇచ్చేందుకు జర్నలిస్టు మిత్రులందరికీ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఫెరోస్, శివకుమార్, శ్రీశైలం, శ్రీనివాస్, విష్ణు, ఇలియాస్, రాకేష్, ఆవుల రమేష్, మల్లికార్జున్, రాజు నాయక్, సాయి, శ్రీకృష్ణ, శ్రీహరి, అల్వాల దర్శన్, నరేందర్, సవాళ్ల రాజు, బస్వం అప్ప, శ్రావణ్ గౌడ్, సమీ, సాబీర్, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన 1994-95 ఎస్ ఎస్ సి బ్యాచ్



జన్నారం, అక్టోబర్ 01 (విజన్ అంధ్ర) : చికిత్స కోసం 1994-95 ఎస్ ఎస్ సి బ్యాచ్ 11300 రూ పాయలను ఆర్థిక సహాయంగా అందించి మానవ త్వం చాటారు. జన్నారం మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన ముజిప్ అనే వ్యక్తికి ఇటీవల ప్ర మాదవశాత్తు ఆక్సిడెంట్ జరిగి కాలు, చేయి విర గడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించా రు. నిరుపేద కుటుంబం కావడంతో చికిత్సకు డ బ్బులు లేక దాతల సహాయం కోసం ఎదురుచూస్తు న్నారన్న విషయం తెలుసుకున్న జన్నారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 19 94-95వ సంవత్సరం పదవ తరగతి చదివిన మిత్ర బృందం మంగళవారం రోజున బాధిత కుటంబాన్ని పరామర్శించి చికిత్స నిమిత్తం11300 రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో గాజుల మల్లేష్, శ్యామ్ సుందర్, ముంజంపల్లి శ్రీనివాస్, వెంకట పణీరాజు, జంగ మోహన్, రాజేందర్, గోలీ చందు, పిల్లి మల్లయ్య, సురేందర్ ఉన్నారు.

# వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ,ఆదరించడం కుటుంబ సభ్యుల బాధ్యత

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




మహబూబ్ నగర్( విజన్ ఆంధ్ర) :వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ ,సంక్షేమం తో పాటు వారిని ఆదరించడం కుటుంబ సభ్యుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు .మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరం లో మహిళా,శిశు,వయో వృద్ధుల,దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధాప్యం రెండో బాల్యం లాంటిదని,పిల్లలతో సమానంగా వయో వృద్ధులను కూడా కుటుంబ సభ్యులు జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు.

వయో వృద్ధులను, తల్లి దండ్రులను కుటుంబ సభ్యులు ఏ విధంగా చూసుకుంటారో పిల్లలు కూడా రోల్ మోడల్ గా తీసుకుంటారని అన్నారు. ఉద్యోగ,వ్యాపార,ఇంటి బాధ్యత లతో వృద్ధులైన తల్లి దండ్రుల తో సరిగా మాట్లాడలేక పోవడం వారికి లోటుగా అనిపిస్తుందని,వారితో ప్రేమగా మాట్లాడి ఆదరించాలని అన్నారు. రిటైర్మెంట్ తర్వాత సెకండ్ లైఫ్ మొదలవుతుందని, వయో వృద్ధులను సంరక్షణకు ప్రభుత్వం తో పాటు వాయి వృద్ధుల పోరం లు సహకారం ముఖ్యమని ఆమె అన్నారు. వయో వృద్ధులు కుటుంబ సభ్యుల నుండి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ సంరక్షణకు అర్.డి. ఓ ట్రిబ్యునల్ ను సంప్రదించాలని అన్నారు. అర్.డి. ఓ ట్రిబ్యునల్ వద్ద న్యాయం లభించక పోతే జిల్లా కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవాలని అన్నారు. వయో వృద్ధుల ఆస్తులను,భూములను పిల్లలు బలవంతంగా తమ పేరు రాసుకోవడం వారి బాగోగులను పట్టించుకోవడం లాంటి సంఘటనలు జరుగుతున్నాయని, వయో వృద్ధులు మోస పోకుండా తమ ఆస్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మండల స్థాయిలో సీనియర్ సిటిజన్ పోరం లు ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహించి అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు..వెల్ నెస్ సెంటర్ ను వయో వృద్ధుల సంక్షేమ ఫోరం సభ్యులు కోరిన విధంగా వారికి అనుకూలంగా వుండే విధంగా పరిశీలించి ఏర్పాటుకు తగిన నిర్ణయం తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి గురువారం ప్రభుత్వ ఆసుపత్రులు,పి. హెచ్.సి. లలో వయో వృద్ధుల హెల్త్ చెకప్ కు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకుంటుందని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం తరపున వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణకు హెల్త్ క్యాంపులు,గ్రాండ్ పేరెంట్స్ డే ను పాఠశాలలు, ఆంగన్ వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్( రెవెన్యూ) మోహన్ రావు మాట్లాడుతూ వయో వృద్ధుల సంరక్షణ కు అర్.డి. ఓ ట్రిబ్యునల్,అప్పీల్ కు కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదనపు ఎస్.పి.రాములు మాట్లాడుతూ వయో వృద్ధుల సంరక్షణ కు పోలీస్ శాఖ తరపున అండగా ఉంటామని,వారికి భద్రతా పరంగా ఏ సమస్య ఎదురైనా 100 కు ఫోన్ చేస్తే పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆస్తులు,భూముల పట్ల మోసాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వయో వృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు మాట్లాడుతూ వెల్ నెస్ సెంటర్ ప్రస్తుతం పై ఫ్లోర్ లో ఉన్న పాత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఉందని,లిఫ్ట్ సౌకర్యం లేక వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని,అక్కడి నుండి డి. ఈ. ఓ కార్యాలయం కు తరలించాలని అన్నారు. సమావేశం అనంతరం ఉత్తమ సేవలు అందించిన పది మంది వృద్ధులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. పద్మ, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి జరీనా ,డి.అర్.డి. ఓ నర్సింహులు,పశు వైద్య శాఖ జాయింట్ డైరెక్టర్ మధు సూదన్,సీనియర్ సిటిజన్ వెల్ ఫేర్ ఫోరం అధ్యక్షులు జగపతి రావు, కార్యదర్శి నాగ భూషణం,పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షులు సాయి గౌడ్, వయో వృద్ధుల ట్రిబ్యునల్ సభ్యులు నాగేంద్ర స్వామి, జడ్చర్ల సీనియర్ సిటిజన్ వెల్ ఫేర్ ఫోరం నయీ మొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలతో పూర్తి అయిన పోషక పునరావాస కేంద్రం

జిల్లాలోని స్యామ్ మ్యామ్ పిల్లల ఆరోగ్య పరిరక్షణకు సద్వినియోగం చేసుకోవాలి
ఆసుపత్రిలో అత్యవసర శస్త్ర చికిత్సల తో పాటు వైద్య విద్యార్థుల శిక్షణకు ఉపయోగ పడేవిధంగా అత్యాధునిక పరికరాలతో ఆధునిక శస్త్ర చికిత్స గదిని ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) నర్సింగాయ పల్లి వద్ద ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వసతులు, వైద్య సిబ్బందితో పోషక పునరావాస కేంద్రం (NRC) ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఎత్తుకు తగ్గ బరువు, వయసుకి తగ్గ ఎదుగుదల లేని పిల్లలకు ఉచిత వైద్య సేవలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. 5 పడకల వసతితో అన్ని మౌలిక వసతులతో ఏర్పాటుచేసిన ఎన్.ఆర్.సి కేంద్రంలో చిన్న పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం, వయసుకు తగ్గ ఎదుగుదల లేకపోవడం, రక్త హీనత వంటి రుగ్మతలతో బాధపడుతున్న పిల్లలను ఎన్.ఆర్.సి సెంటరులో చేర్చి పిల్లలకు ఉచితంగా పౌష్టికాహారం,నిపుణులైన వైద్యులతో వైద్య సేవలు పొందాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రితో పాటు నర్సింగాయ పల్లి వద్ద గల మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ముందుగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రిలో అవుట్ పేషంట్ విభాగం, లేబర్ వార్డు, పురుషుల వైద్య వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. వైద్యుల ద్వారా అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అన్ని వసతులతో శస్త్ర చికిత్స ఆపరేషన్ థియేటర్ ను సిద్ధం చేయాలని అత్యవసర సేవల కొరకు ఆసుపత్రికి వచ్చే రోగులకు శస్త్ర చికిత్సలు చేయడంతో పాటు వైద్య కళాశాల విద్యార్థుల శిక్షణకు ఉపయోగపడే విధంగా రూపొందించాలని సూచించారు. అదేవిధంగా ట్రామా కేర్ యూనిట్ సైతం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరమ్మతు, మార్పు చేర్పులు పనులు త్వరగా పూర్తి చేయాలని టి.ఎస్.యం. ఐ.డి సి. సహాయ ఇంజనీరు శివ ను ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు, చిన్న పిల్లల వైద్యులు డా. చంద్రమోహన్, ఎ. ఈ. శివ, వైద్య సిబ్బంది తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

# ఆడబిడ్డను అవమానపరచడం సిగ్గుచేటు

బీఆర్ఎస్ పార్టీవీ నీచరాజకీయాలు
కాంగ్రెస్ పార్టీ కొమురవెల్లి మండల మహిళ అధ్యక్షురాలు రేష్మి



కొమురవెల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్1: రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను అవమానిస్తూ తనపై సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టాడం సిగ్గుమాలిన చర్య అని కొమురవెల్లి కాంగ్రెస్ పార్టీ మహిళ మండల అధ్యక్షురాలు మహమ్మద్ రేష్మి విరుచుపడ్డారు. సురేఖ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే హరీష్ రావు,కేటీఆర్ పై రేష్మి మండిపడ్డారు. ఈ సందర్బంగా రేష్మి మాట్లాడుతూ.. ఇటీవల దుబ్బాక పట్టణంలో జరిగిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఇంచార్జిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా మొదటిసారిగా దుబ్బాకకు విచ్చేశారని పేర్కొన్నారు. కాగా మంత్రికి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు దుబ్బాక చేనేతలు తయారు చేసిన నూలు పోగుల దండతో సత్కరించి దుబ్బాక ప్రాంతంలో చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని మంత్రిని కోరగా సోషల్ మీడియాలో పద్మశాలి ఆడబిడ్డ పై హరీష్ రావు, కేటీఆర్ విషప్రచారం చేస్తున్నారు. దీంతో రేష్మి వారి పై మండిపడ్డారు. మహిళను రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి నీచమైన రాజకీయం హరీష్ రావు, కేటీఆర్ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. డబ్బులిచ్చి మహిళలను ట్రోల్ చేయడం ఏంటని నిలదీశారు. మంత్రి కొండా సురేఖ ను అవమానిస్తూ తనపై సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టాడం సిగ్గుమాలిన చర్య అని రేష్మి విరుచుపడ్డారు. పద్మశాలి ఆడబిడ్డ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పై సోషల్ మీడియాలో అనుచిత వాక్యాలు చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను కఠినంగా శిక్షించాలని ఆమె హెచ్చరించారు.


# నూతన చెక్ డ్యామ్‌ను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



దేవరకద్ర (విజన్ ఆంధ్ర) : కౌకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామం వద్ద ఊక చెట్టు వాగులో 12 కోట్ల 50 లక్షల (1200.50 లక్షల) రూపాయలతో నిర్మించిన నూతన చెక్ డ్యామ్ ను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఊక చెట్టు వాగుపై రెండు చెక్ డ్యామ్ లు శాస్త్రీయంగా నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని... కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అందులో భాగంగా దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా రైతన్నలకు ఏకకాలం లో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, సాంకేతిక కారణాల తో రుణమాఫీ నిలిచిపోయిన రైతులకు కూడా త్వరలో రుణమాఫీ చేస్తామని తెలిపారు, గతంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ విడతల వారీగా రుణమాఫీ చేయడంతో అవి వడ్డీకే సరిపోయాయని బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత వైఖరిపై ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మండిపడ్డారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు

## డిఎస్సి.లో ఎస్.ఎ.సోషల్ స్టడీస్ లో 3వ, ఆంగ్లంలో16వ ర్యాంకు



నిర్మల్ అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) :ఇటీవల ప్రకటించిన డిఎస్సి ఫలితాల్లో బోథ్ మండలం ధన్నూర్(బి)కి చెందిన చౌకి (బొంతల) గౌరయ్య, గంగవ్వ ల రెండవ కుమారుడు చంద్ర కాంత్ (సికే))ఎస్.ఏ. సోషల్ స్టడీస్ విభాగంలో జిల్లాస్థాయి 3వ ర్యాంకు, ఎస్.ఏ . ఆంగ్లం విభాగంలో జిల్లాస్థాయి 16వ ర్యాంకు సాధించారు. గతంలో రెండు సార్లు డీఎస్సీ పరీక్ష రాస్తే కొద్ది మార్కుల తేడాతో ఉద్యోగం రాలేదు. పట్టు వీడని చంద్రకాంత్ ఈసారి విజయం సాధించినందుకు సంతోషం వ్యక్తపరిచారు, చంద్రకాంత్ గత కొన్ని సంవత్సరాల నుండి బైంసా పట్టణంలోని వేదం పాఠశాలలో ప్రైవేటు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయ ఉద్యోగం వరించినందుకు తోటి మిత్రులు నరేష్,భూమారెడ్డి,శంకర్ లు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సైతం చంద్రకాంత్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే ర్యాంక్ సాధించానన్నాడు.

# అత్యాచార నిందితున్ని బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలి

## కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొరిగే నరసింహా

## కురుమ సంఘం ఆధ్వర్యంలో చేర్యాలలో భారీ రాస్తారోకో



చేర్యాల (విజన్ ఆంధ్ర) అక్టోబర్1: కురుమ సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితున్ని బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలని కురుమ యువ చైతన్య సమితి కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గొరిగి నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువన్నపేట ఘటనకు నిరసనగా చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గంటపాటు భారీ రాస్తారోకో నిర్వహించారు. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో హుటా హుటిన పోలీసులు చేరుకొని ఆందోళనకారులను శాంతింపజేయండంతో తోపులాటల మధ్య ధర్నా విరమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామంలో కురుమ సామాజిక వర్గానికి చెందిన 7వ తరగతి చదువుతున్న మైనర్ బాలిక పై అదే గ్రామానికి చెందిన 22 ఏళ్ల ముస్లిం యువకుడు అత్యాచారం చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. అభం శుభం తెలవని చిన్నారిపై లైంగిక దాడి చేయడం అత్యంత దారుణమన్నారు. ఈ కేసును నీరుగార్చకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా యుద్ధ ప్రాతిపదికన విచారణ చేపట్టి గతంలో శంషాబాద్ ఎయిర్ పోర్ట్, వరంగల్ జరిగిన యాసిడ్ దాడి నిందితులకు ఏ విధంగా వేశారో అదే తరహాలో ఈ నిందితున్ని బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు అందె బీరయ్య, జయ మల్లేశం, మీస పార్వతి- సత్యనారాయణ, నియోజకవర్గ అధ్యక్షులు ఓరుగంటి శంకర్, కేవైసీఎస్ జిల్లా అధ్యక్షుడు గౌడ రాజ్ కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, కేవైసీఎస్ రాష్ట్ర నాయకుడు అందే అశోక్, ఒగ్గు మల్లేశం, ఒగ్గు రాజు, జంగిలి యాదగిరి, బైకని కమలాకర్, కామల్ల అనిల్ కుమార్, కురుమ సంఘం సీనియర్ జిల్లా నాయకుడు ఈరి భూమయ్య, బండారి సతీష్, దయ్యాల రాజు, మీస చిన్న సత్యనారాయణ, బండారి సిద్దయ్య, బండారి అంజయ్య, ఏగుర్ల మల్లేశం, ఏగుర్ల ఎల్లయ్య, శేట్టె కొమురయ్య, శిగుళ్ల బీరయ్య, బొప్పనపల్లి కర్ణకర్, మ్యాక యాదగిరి, కాలి దుర్గ ప్రసాద్, నంగి చంద్రం, సూర సంపత్, అందె బాబు, ఒగ్గు తిరుపతి, ముద్దల్ల యాదయ్య, ముద్దల్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ నగర మేయర్, జిల్లా కలెక్టర్, సిపి, లతో కలసి సంబంధిత అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించిన మంత్రి....**




వరంగల్, జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 (విజన్ఆంధ్ర): బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యూ ఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో రంగలీల మైదానం (ఉర్సు గుట్ట) కరీమాబాద్ ప్రాంతంలో సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినం సందర్భం గా నిర్వహించిన సమావేశానికి మంత్రి శ్రీమతి కొండా సురేఖ ముఖ్య అతిథి గా హాజరై నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జిల్లా కలెక్టర్ డా సత్య శారద బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే లతో కలసి సమీక్షించి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని,ఆయా పనులు వేగవంతంగా చేపట్టి బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయాలని మునిసిపల్ అధికారులను సూచించారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలిలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తగినంత లైటింగ్ పారిశుధ్యం మంచినీటి సౌకర్యం , సీటింగ్ ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్ , వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్సు , అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహదారులలో గుంతలను పూడ్చాలన్నారు. ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆయా విభాగాలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరిగిందని లైటింగ్ డస్టింగ్ బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో గుర్రపు డేక్క తొలగింపు గతంలో మాదిరిగా ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లు ఏర్పాట్లు చేయడం తో పాటు సద్దుల బతుకమ్మ పండుగ వరకు గుర్రపు డెక్క సకాలంలో తొలగింపుతో పాటు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు జీ డబ్ల్యూ ఎం సి ముందుకు వెళుతునన్నదని, మంత్రివర్యుల సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షించుకొని ఏమైనా అసంపూర్తి గా మిగిలియున్న పనులు ఉంటే కమీషనర్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటారని బల్దియా తరఫున అదనపు ఏర్పాట్లు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని నగర పరిధిలోని చెరువుల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతం గా పూర్తి చేయుటకు అధికారులకు సూచనలు చేశారని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ దసరా నిర్వహించుకొనుటకు శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ రవి, డిసిపి సలీమా, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి పోలీస్, ఇరిగేషన్ ఎన్పీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్, గుండు పూర్ణచందర్, మధుసూదన్ రాం మూర్తి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మీరు చేసే రక్తదానం మరొకరికి ప్రాణదానం: జనచైతన్య ట్రస్ట్



హుజూర్ నగర్. అక్టోబర్ 1 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి): మీరు చేసే రక్తదానం మరొకరికి ప్రాణ దానం అని జనచైతన్య ట్రస్ట్ సభ్యులు అన్నారు. హుజుర్ నగర్ లోనీ జేకె హాస్పిటల్‌లో ఏ పాజిటివ్ రక్తం అత్యవసరంగా కావాలి అని మౌనిక జనచైతన్య ట్రస్ట్ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే జనచైతన్య ట్రస్ట్ సభ్యులు ఏ పాజిటివ్ డోనర్ కటారి లిఖిత్ తో మాట్లాడి, కోదాడలోని తిరుమల బ్లడ్ బ్యాంక్ వద్దకు తీసుకెళ్లి రక్తదానం చేపించడం జరిగింది. సకాలంలో స్పందించిన జనచైతన్య ట్రస్ట్ సభ్యులు రక్తదానం చేసిన కటారి లిఖిత్ లను పేషెంట్ బంధువులు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ రక్తదానం అనేది చాలా గొప్ప పని ఎందుకంటే మనం రక్తాన్ని సృష్టించలేం దానం మాత్రమే చేయగలం ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు మూడు సార్లు రక్తదానం చేయొచ్చని, మీరు చేస్తున్న రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని, ప్రాణం నిలిపే సాయం.. రక్తదానం అని అన్నారు. ఈ కార్యక్రమంలొ జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పిల్లి శివశంకర్,పారా సాయి, దగ్గుపాటి రమేష్, కాశివిశ్వనాథ్, ఇంజమూరి జయంత్, కుక్కడపు సాయి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో ఘనంగా 9వ వార్షికోత్సవాలు



నిజామాబాద్ , అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర): నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ వైద్య కళాశాలలో సోమవారం సాయంత్రం వైద్య కళాశాల తొమ్మిదవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, ట్రిగరింజ్ 2020 బ్యాచ్ వారు నిర్వహించారు. జోష్ణ కల్చరల్ డే పేరు పెట్టి, తొమ్మిదో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైద్య విద్యార్థులు, తమ ఆట పాటలతో అలరించారు. వివిధ క్రీడా పోటీలలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఎంతో ఉత్సాహభరితంగా సాగిన ఈ కార్యక్రమంలో, వైద్య విద్యార్థుల్లో పాటు, వివిధ విభాగాలకు చెందిన హెచ్వోడీలు పాల్గొని కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ ప్రసాద్ కుమార్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జలగం తిరుపతిరావు, డాక్టర్ నాగమోహన్, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిషోర్,ఆర్గనైజింగ్ బ్యాచ్ ట్రిగరింజ్ 2020 ఈ చెందిన వైద్య విద్యార్థులు సంతోష్, భవాని, అభినవ్, ఇతర వైద్య విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వయోవృద్ధులు లేని సమాజం ఊహించలేనిది : జిల్లా అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర



నల్లగొండ,అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర) : వయో వృద్ధులు లేని సమాజం ఉండదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర అన్నారు .

జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవానికి అయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పెద్దల దినోత్సవం జరుపుకున్నంత మాత్రాన సరిపోదని, వారికి సరైన విలువ, గౌరవాన్ని ఇచ్చినప్పుడే అది సార్థకం అవుతుందని అన్నారు. "మీరు లేని సమాజం ఊహించలేనిది. సమాజంలో మీది ఉత్కృష్ట భాగం. మీ కృషివల్లే సమాజం కొనసాగుతోంది" అని ఆయన అన్నారు. సమాజానికి ప్రతి ఒక్కరు సేవ చేసినట్లుగానే వయోవృద్ధుల సేవను సైతం మర్చిపోలేము అని తెలిపారు. కుటుంబ పెద్దలను గౌరవించుకోవాల్సిన బాధ్యత ,వారిని గుర్తించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వయో వృద్ధుల సంక్షేమానికి సంబంధించి 2007లో వచ్చిన చట్టం కొద్దిపాటి మాత్రమే ఉపశమనం కల్పించిందని అన్నారు.. జిల్లాలో వయవృద్ధులకు సంబంధించి 280 కేసులు నమోదయాయని, వాటిని త్వరగా పరిష్కరించాలా తెలిపారు. మండల స్థాయిలో వయోవృద్ధుల కమిటీల ఏర్పాటు, వారికి చికిత్స తదితర విషయాలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వయోవృద్ధులను సన్మానించారు. వయో వృద్ధుల జిల్లా అసోసియేషన్ తరపున స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను, అతిథులను సన్మానించారు. అడిషనల్ ఎస్ పి రాములు నాయక్,జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి, డిఆర్ డి ఏ అడిషనల్ పి డి శారద,వయోవృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున రావు,, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ బాలుర వసతి గృహం ఆఫీసర్ జూలకంటి వెంకట్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీహరి వయో వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## మనసు, సమాజం స్వచ్ఛంగా ఉండాలి - జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు



నాగర్ కర్నూల్ జిల్లా అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మహాత్మాగాంధీ ఆశించిన స్వచ్ఛభారత్ కల సాకారం కావాలంటే సమాజంతో పాటు ప్రతీ వ్యక్తి మనసు కూడా స్వచ్ఛంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు, అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు ఆవరణలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా కోర్టు నుంచి ర్యాలీగా బయలుదేరి మునిసిపల్ పార్క్ వద్ద ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ... మహాత్మా గాంధీజీ కలలు కన్న భారత దేశాన్ని ముందుకు సాగి పోవాలంటే యువత ముందు ఉండాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పై దృష్టి పెట్టాలని కోరారు. కేవలం ఒక్కరోజు మాత్రమే కాకుండా ప్రతీరోజు స్వచ్ఛత కోసం కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో మిగతా న్యాయమూర్తులతో కలిసి శుభ్రం చేశారు. సినియర్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ ప్రజలందరూ మహాత్మా గాంధీజీ ఆదర్శంగా తీసుకొని, ముందుకు పోతే దేశం ప్రపంచ దేశాల మన భారత దేశం ఒక మోడల్ దేశం అవుతుందని ఆమె తెలిపారు. న్యాయ మూర్తులు సబిత, మౌనిక, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి లోప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



చేర్యాల (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 1: సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా, కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి,ఆడి పాడారు అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు,అంగన్వాడి టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

## అక్రమ బఫర్ జోన్‌లు, ఫుల్ ట్యాంక్ లెవల్ ల కబ్జాలను కాపాడుకునేందుకే బీఆర్ఎస్, బడాబాబుల కుట్రలు

### ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 ( విజన్ ఆంధ్ర): ప్రపంచస్థాయిలో అభివృద్ధి చెందుతున్ననగరం మన హైదరాబాద్. ఈ మహానగరాన్ని గతంలో సమైఖ్య పాలకులు, తెలంగాణ రాష్ట్రం ఎర్పడ్డకా బి అర్ యస్ పాలనలో ఆ పార్టీ నాయకులు, వారి మద్దతు దారుల ఆక్రమణలకు అంతే లేకుండ పోయిందని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. అది చెరువులు, కుంటలు, వాగులు, వంకలు అక్రమంగా బఫర్ జోన్ లు, ఫుల్ ట్యాంక్ లెవల్ లు ఆక్రమించి బడాబాబులు కట్టుకున్న ఫామ్ హౌజ్ లు, గెస్ట్ హౌస్ లు, పెద్ద పెద్ద మాల్స్, రాజభవనాలను మించిన బిల్డింగ్ లు బీఆర్ఎస్ నేతలు,వారి అనుచరులు కబ్జ పెట్టడం వల్ల చిన్న వర్షానికే మునుగు నగరంలో డ్రైనేజీలు పొంగుతున్నాయి. కాలనీలు మునుగుతున్నాయని చైర్మన్ రాఘవ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గం అన్ని కోణాల్లో ఆలోచించి భవిష్యత్ తరాల కోసం మంచి నగరాన్ని అందించేందుకు హైదరాబాద్‌లో ప్రభుత్వస్థలాలు, చెరువుల పరిరక్షణ, విపత్తుల నిర్వహణ కోసం ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందని పెర్కొన్నారు. ఒకప్పుడు నగరానికి లేక్ సిటీగా పేరుండేదని గొలుసుకట్టు చెరువులు సాగు, తాగు నీరందించేవి. ఆ చెరువులను పునరుద్దరించడం, వరద నీరు ఆయా చెరువుల్లోకి ఎక్కడికక్కడ చేరేలా చూడటం ప్రభుత్వవ బాధ్యతగా బావిస్తోందన్నిరు.

అందుకోసం వరదనీటి కాల్వలు. నాలాలు ఆక్రమణలు లేకుండా నీరుసాఫీగా సాగేలా ప్రభుత్వం హైడ్రా ద్వారా చర్యలు చేపడుతున్నది. రెవెన్యూ, ఇరిగేషన్, నేషనల్ రిమోటింగ్ సెన్సింగ్, స్టేట్ రిమోట్ సెన్సింగ్ విభాగాలతో అధ్యయనం చేయించి చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల నిర్ధారించి చట్టబద్దంగా నోటీసులు అందజేసిన తర్వతనే కూల్చివేతలకు పాల్పడుతన్నది తప్పా పేద, మధ్యతరగతి ప్రజలకు నష్టం చేకూర్చే ఏ చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడదన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఎవరైన తెలవకుండా కోని కట్టుకున్న వారికి డబుల్ బెడ్ రూం . ఇందిరమ్మ పథకం కింద పునరావాసం కల్పించడం జరుగుతుందని చైర్మన్ రాఘవరెడ్డి వివరించారు. ఎట్లాగైనా బడాబాబులు వీటిని ఈ తమ అక్రమ ఆస్తులు గా మార్చుకున్న వాటిని కాపాడుకునేందుకు కుట్రలకు తెరలేపారని రాఘవరెడ్డి మండిపడ్డారు. బి.ఆర్.ఎస్ నేతలు రాజకీయం కోసం కొంత మంది పేద, మధ్య తరగతి ప్రజలను రెచ్చగొట్టి భయాందోళనలు లేపీ ప్రభుత్వం పై రచ్చ చేయిస్తున్నారని విమర్శంచారు. కొంత మంది పేద, మధ్య తరగతి ప్రజల్లో ఉన్న అనుమానాలను తొలగించేందుకు ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పని చేస్తోందని , పేద, మధ్య తరగతి నగర ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు.

## 11వ వార్డులో స్వచ్ఛతపై అవగాహన



చేవెళ్ల,అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర): పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవ – 2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీలోని 11వవార్డులో స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా ప్రజల అభిప్రాయాలు, వారి భావనలు, స్వచ్ఛతపై అవగాహన తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... తడి, పొడి చెత్త సేకరణ, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమం మున్సిపల్ వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ ఆనంద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాంటిస్సోరి ప్లే వే స్కూల్ లో బాలల ఉచిత వైద్యం



వనపర్తి జిల్లా అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర ప్రతినిధి): జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలోని మాంటిస్సోరి ప్లే వే స్కూల్ లో బాలల సంక్షేమ సంస్థ అయిన జవహర్ బాల్ మంచ్ వనపర్తి జిల్లా కమిటీ సూగురు శివ ఆధ్వర్యంలో శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత బాలల వైద్య శిబిరాన్ని మంగళవారం పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని పాండేశ్వరి రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్న రాఘవేంద్ర హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ రాఘవేంద్ర రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ గౌడ్,గౌని యుగేందర్ రెడ్డి,పాతపల్లి చంద్రశేఖర్, గుర్రంగడ్డ రాజు రెడ్డి ,శంకర్ నాయుడు, రమేష్, విద్దె శ్రీకాంత్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## భర్త పేరు మీద ఉన్న భూమి భార్యకు చెందాలి

**-సర్వే నంబర్ 175 లోని 2.27 ఎకరాల భూమి**


**-ఒంగేటి రాంరెడ్డి పేరు మీద ఉన్న ఒంగేటి విశాలాక్షి పేరుపై ఎలా మారింది ?**

**-బాధితురాలు ఒంగేటి రాంరెడ్డి భార్య ఒంగేటి అనంతమ్మ**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 ( విజన్ ఆంధ్ర ) : సర్వే నంబర్ 175 లో గల రెండు ఎకరాల 27 గుంటల భూమి ఒంగేటి రామ్ రెడ్డి పేరు మీద పట్టా ఉందని అతని సతీమణి ఒంగేటి అనంతమ్మ అన్నారు. మంగళవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో ఒంగేటి అనంతమ్మ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 1995 సంవత్సరంలో నా భర్త ఒంగేటి రాంరెడ్డి ఒంగేటి వెంకటమ్మ భర్త అంజిరెడ్డి దగ్గర సర్వే నంబర్ 175లో గల 2.27 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. నా భర్త ఒంగేటి రాంరెడ్డి మరణానంతరం అతని పేరు మీద ఉన్న భూమి వారసత్వ ఆస్థిగా అతని భార్య ఒంగేటి అనంతమ్మ పేరు మీద పట్టా కావలసి ఉండేది. కానీ, నాకు ( ఒంగేటి అనంతమ్మ ) తెలియకుండా మా బావ ఒంగేటి వీరారెడ్డి భార్య ఒంగేటి విశాలాక్షి పేరు మీద 1.14 ఎకరాల భూమి పట్టా ఎలా అయ్యిందో రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పాలని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగేటి విశాలాక్షి పేరు మీద ఉన్న భూమిని కంకంటి రామయ్య కుమారుడు కంకంటి నర్సిములు కు నాకు తెలియకుండా అమ్మిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న జిల్లా కలెక్టర్ వివరాలను పరిశీలించి నాకు (ఒంగేటి అనంతమ్మకు) పాసుబుక్ మంజూరు చేశారు. ప్రస్తుత మోమిన్ పేట్ ఎంఆర్ఓ నా పేరు మీద పట్టా పాసుబుక్ వచ్చిన తర్వాత కూడా వేరే వాళ్ళపై పట్టా చేయడంలో ఆంతర్యమేమిటని ఆమె ప్రశ్నించారు. రెవెన్యూ, జిల్లా అధికారులు మోమిన్ పేట్ మండలం దుర్గంచెరువు గ్రామానికి వచ్చి ప్రత్యక్షంగా విచారణ జరిపి, నాకు రావలసిన భూమిని ఇప్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## డీఎస్సీలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం



నిర్మల్ అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) :ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో కుబీర్ మండల కేంద్రంలోని తపస్వి డిగ్రీ కాలేజీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కళాశాలలో చదివిన దాసరి శివజ్యోతి ఎస్.ఎ .మ్యాథ్స్, బోనాల మహేష్ ఎస్జిటి డిస్ట్రిక్ట్ మొదటి ర్యాంక్ , సిరిమని రజినీకాంత్ ఎస్జిటి డిస్ట్రిక్ట్ 8వ ర్యాంక్ , జోగుల రూప ఎస్జిటి డిస్ట్రిక్ట్ 9వ ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సంధ్యారాణి తెలిపారు.. ఈ సందర్భంగా వారిని కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సట్ల రవి, సాయన్న, దత్తత్రి, రాములు, శ్రీనివాస్, లక్ష్మణ్, పోశెట్టి, యోగేష్, మౌనిక, శ్రీకాంత్, దత్తు, విలాస్, రాజు, విజయ్, విద్యార్థులు ఉన్నారు.

# హైడ్రా పేదల జోలికి రావద్దు

## కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు

**పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్**



ఖమ్మం, అక్టోబర్01(విజన్ ఆంధ్ర): కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు ఎదురు చూసే వారికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించిందని పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ అన్నారు. అక్టోబరు 2వ తేదీ బుధవారం నుంచి నూతన రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో గ్రామీణ, అర్బన్ ఏరియాలుగా వార్షికాదాయ పరిమితిని అమలు చేస్తున్నారు. దీని ఆధారంగానే తెల్ల రేషన్కార్డును ప్రభుత్వాలు ఇస్తున్నాయి. గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షలు, అర్బన్ రూ.2 లక్షల్లోపు ఆదాయాన్ని కార్డుల జారీకీ ప్రాతిపదికగా తీసుకుంటున్నారని అన్నారు. భూ విస్తీర్ణం తరి భూమి అయితే 3.5 ఎకరాలు, మాగాణి భూమి అయితే 7.5 ఎకరాలలోపు ఉండాలనే నిబంధనలు అమలు చేస్తున్నారని, కావున అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలన్నారు.


**వస్తే ఎర్రజెండా అండగా ఉంటుంది**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**వరంగల్‌లో ఇండ్లను క్రమబద్ధీకరించాలని సదస్సు**




వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 (విజన్ఆంధ్ర) : హైడ్రా పేదల జోలికి పోవద్దని, హైడ్రా పేరుతో పేదలను భయాందోళనలకు గురిచేయడం తగదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ లో గల అబ్బాస్ ఫంక్షన్ హాల్ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో పేదల ఇండ్ల స్థలాలను క్రమబద్ధీకరించాలని సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే. బాష్ మియా అధ్యక్షత వహించగా కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైడ్రా ప్రభుత్వ భూములను, చెరువులు, కుంటలను ఆక్రమించిన పెద్దల కట్టడాలను కూల్చాలని, పేద, మధ్య తరగతి వర్గాలను ఇబ్బంది పెట్టరాదని అన్నారు. రాష్ట్రంలో చెరువులు, కుంటల వివరాలపై శ్వేత పత్రం ప్రకటించాలని, వాటిలో పరిరక్షించాల్సిన స్థలాలలో పేదల నివాసాలు ఉంటే వారికి ప్రత్యామ్నాయం చూపాలని సూచించారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు అప్పులు చేసి అన్నిరకాల అనుమతులు తీసుకుని ఇల్లు కట్టుకుంటే కూల్చడం సరికాదని, వారికి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కబ్జాలకు గురవుతున్న భూములను పరిరక్షించి పేదల పరం చేసిన ఘనత సిపిఐ దని, తాము లక్షలాది మందికి ఇండ్ల స్థలాలను ఇప్పించామని అన్నారు. హైడ్రా పేరుతో అలాంటి పేదల జోలికి పోవద్దని, వరంగల్ నగరంతో సహా రాష్ట్రంలో ఎక్కడికి హైడ్రా వచ్చినా పేదలు అడ్డుకుంటారని హెచ్చరించారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా గుడిసె వాసులకు పట్టాలు ఇస్తామని మాట ఇచ్చారని, హైడ్రా పేరుతో ఆందోళన చెందుతున్న పేదలకు ప్రభుత్వం మరోసారి ప్రకటన చేసి భరోసా ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడ పేదలు ఇబ్బంది పడినా ఎర్రజెండా అండగా ఉంటుందని చెప్పారు. అలాగే చెరువులు, కుంటలు ఆక్రమించిన వారిలో ఏ పార్టీ వాళ్ళు ఉన్నారో లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు. పేదల విషయములో బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని,గడిచిన పదేళ్లలో ఒక్క మంచి పనీ చేయని ఆ పార్టీల నాయకులకు మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు. ఆ రెండు పార్టీలు మోసపూరిత పార్టీలని, వారి మాటలు పేదలు నమ్మవద్దని కోరారు. ఈ ఏడాదితో సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి కావస్తున్నదని, అనేక పార్టీలు ఆవిర్భవించి కాలగర్భంలో కలిసి పోయినా పేద ప్రజల అండతో సిపిఐ నిలబడిందని అన్నారు. సిపిఐ వందేళ్ల ఆవిర్భావం సందర్భంగా జాతీయ మహాసభలను ఖమ్మంలో నిర్వహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు, ఆ సందర్భంగా 5 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహిస్తామని, వరంగల్ నుండి పదివేల మంది కార్యకర్తలు తరలిరావాలని కోరారు. భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడింది సిపిఐనే సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి అన్యాక్రాంతం కాకుండా కాపాడి పేదల ఇండ్ల స్థలాలుగా పంపిణీ చేసింది సిపిఐ పోరాటాల వల్లనే నని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. వరంగల్ సదస్సు లో ఆయన మాట్లాడుతూ 40 ఏండ్ల క్రితమే అప్పుడు సిపిఐ నాయకులు కాళిదాసు నేతృత్వంలో భూపేష్ నగర్ లో పేదలకు ఇండ్ల స్థలాలను ఇప్పించామని, నాటి నుండి ఎస్ ఆర్ నగర్, కేఎల్ మహేంద్ర నగర్, మార్కండేయ నగర్, ఆర్ఎన్ నగర్, పైడిపల్లి, బీఆర్ నగర్ తదితర కాలనీలలో వేలాది మందికి ఇండ్ల స్థలాలను ఇప్పించామని అన్నారు. అనంతరం ప్రభుత్వాలు పేదలను పట్టించుకోక పోవడంతో గడిచిన కొన్ని సంవత్సరాలుగా తిరిగి భూపోరాటాలను కొనసాగించి బొల్లికుంట, నిమ్మాయ చెరువు, పైడిపల్లి, నర్సంపేట, వర్ధన్నపేట, గీసుకొండ, నెక్కొండ తదితర ప్రాంతాల్లో ఎర్రజెండాలు పాతి పేదలకు ఇండ్ల స్థలాల కోసం పోరాడుతున్నామన్నామని చెప్పారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, అశోక్ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, నాయకులు బుస్సా రవీందర్, గన్నారపు రమేష్, దండు లక్ష్మణ్, అక్కపెల్లి రమేష్, గుండె బద్రి, సంగి ఎలేందర్, తోట చంద్రకళ, వీరగోని శంకరయ్య, ఆరెల్లి రవి, ల్యాదెళ్ల శరత్, జన్ను రవి, కె. చెన్నకేశవులు, గోవర్ధనా చారి తదితరులు పాల్గొన్నారు.అనంతరం కూనంనేని సాంబశివరావు, తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తదితర నాయకులు మార్కండేయ నగర్ లో పర్యటించారు.

## ఈశ ఆసుపత్రికి ఎన్ఏబిహెచ్ ధృవపత్రం

**- ఎన్ఏబిహెచ్ గుర్తింపుకు ముఖ్యాంశాలు**
**- రోగి సంరక్షణ, మందుల నిర్వహణ, సమ్మతి ప్రక్రియ, క్లినికల్ ఫలితాలు, వైద్య రికార్డులు, సంక్రమణ నియంత్రణ.**
**- ఈశ ఆసుపత్రిలో పై అంశాలన్నీ సక్రమంగా అమలు చేస్తున్నందుకు తగిన గుర్తింపు**
**- ఈశ ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ జగ్గరి వెంకట్ రెడ్డి**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి 01 ( అక్టోబర్ ) : వికారాబాద్ జిల్లా ప్రజానీకానికి శుభాకాంక్షలు అని ఈశ ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ జగ్గరి వెంకట్ రెడ్డి అన్నారు. ఈశ ఆసుపత్రికి ఎన్ఏబిహెచ్ ( నేషనల్ అక్రిడియేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడ్స్ ) సర్టిఫికెట్ గుర్తింపు రావడం మరింత బాధ్యత పెంచిందని అన్నారు. ఎన్ఏబిహెచ్ అనేది ఆసుపత్రి అందించే వైద్య సదుపాయాలకు, వైద్య సేవలకు అతిపెద్ద గుర్తింపు అని యాజమాన్యం కొనియాడారు. ఈ గుర్తింపు ఈశ ఆసుపత్రికి రావడం అనేది చాలా సంతోషకరం యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. ఎందుకనగా ఇటువంటి అత్యున్నత గుర్తింపు అనేది ముఖ్యంగా పెద్దపెద్ద నగరాలలో ఉన్న ఆసుపత్రులలో మాత్రమే ఉంటాయని గుర్తు చేశారు. అలాంటిది వికారాబాద్ లాంటి పట్టణంలో ఉన్న ఈశ ఆసుపత్రికి రావడం అనేది చాలా గొప్ప విషయం యాజమాన్యం ప్రశంసించారు. ఈ ఎన్ఏబిహెచ్ అంటే ఇందులో ముఖ్యంగా ఉండే అంశాలు రోగి సంరక్షణ, మందుల నిర్వహణ, సమ్మతి ప్రక్రియ, క్లినికల్ ఫలితాలు, వైద్య రికార్డులు, సంక్రమణ నియంత్రణ అతి ముఖ్యమైనవన్నారు. ఆసుపత్రికి రోగి వచ్చిన మొదలు తిరిగి ఆసుపత్రి నుండి వెళ్లే వరకు రోగికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా నాణ్యమైన, భద్రతతో కూడిన వైద్య సదుపాయాలు అందిస్తామని యాజమాన్యం విశ్వాసం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో రోగికి సంబంధించి ప్రతి రికార్డు భద్రపరుస్తామన్నారు. ఒక రోగి నుండి ఇంకొక రోగికి వేరే వ్యక్తులకు వ్యాధులు సోకకుండా నివారణ చర్యలు చేపడుతామని వివరించారు. ఆసుపత్రి వ్యర్థాలను జాగ్రత్తగా తొలగిస్తామని చెప్పారు. ప్రతి రోగికి అర్థమయ్యేలా వివరించి వారి సమ్మతి తీసుకొని చికిత్స అందజేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇలా ప్రతి విషయంలో ఈశ ఆసుపత్రి సిబ్బంది యాజమాన్యం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఎన్ఏబిహెచ్ స్టాండర్డ్స్ పాటించడం వలన ఆసుపత్రికి గుర్తింపు వచ్చిందన్నారు. కావున ఈ గుర్తింపులో ఆసుపత్రి సిబ్బందికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని యాజమాన్యం తెలిపింది. వికారాబాద్ ప్రాంత ప్రజలకు ఈ గుర్తింపులో వైద్య సదుపాయములు, వైద్య సేవలు మరింత మెరుగుపరిచి సేవలు అందిస్తామని ఈశా ఆసుపత్రి యాజమాన్యం హామీ ఇచ్చింది.

## హైడ్రా పై ప్రభుత్వం వైఖరి స్పష్టం చేయాలి

**చెరువులు, కుంటల ఆక్రమణలపై శ్వేత పత్రం ప్రకటించాలి**
**జీవో 58,59 ప్రకారం పేదల ఇండ్లు క్రమబద్ధీకరించాలి**
**నల్ల చట్టాలు తెచ్చిన బీజేపీ రైతుల పేరుతో దొంగ దీక్షలు**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఫైర్**




హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 ( విజన్ ఆంధ్ర ) : హైడ్రా పై ప్రజలు భయాందోళనలకు గురవుతున్నందున దాని పరిధి, పరిమితి పై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి స్పష్టం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైడ్రా మొదట ఎన్ కన్వెన్షన్ కూల్చివేసినప్పుడు ప్రజామోదం లభించిందని, కానీ పేదల ఇండ్లు కూల్చిన తరువాత వారి హృదయ విధారక సన్నివేశాలు సూచిన తరువాత అభిప్రాయం మారిందని అన్నారు. హైడ్రా మిస్ ఫైర్ అయినట్లు కనిపిస్తున్నదని,దానిని విధ్వంసానికి కాకుండా అభివృద్ధికి, వికాసానికి వినియోగించాలని సూచించారు. రాష్ట్రంలో చెరువులు, కుంటలు ఎన్ని ఉన్నాయో, ఎక్కడ ఆక్రమణలు జరిగాయో శ్వేత పత్రం ప్రకటించాలన్నారు. కొందరు పెద్దలు వాటిని ఆక్రమించి విల్లాలు, ఫామ్ హౌస్ లు, కన్వెన్షన్ లు నిర్మిస్తే మరికొన్ని చోట్ల పేదలు అన్ని అనుమతులు తీసుకుని ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్నారని చెప్పారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ ఆక్రమణలు హైడ్రా పరిధిలోకి రావని చెప్పడం సంతోషమేనని, అలాగే హైకోర్టు పేదల ఇండ్ల కూల్చివేతలపై చేసిన వ్యాఖ్యలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని ప్రజలలో ఉన్న భయాందోళనలను తొలగించాలని కోరారు. సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలమంది పేదలకు ఇండ్ల స్థలాలకై పోరాటాలు జరిపామని, అలాంటి పేదలకు జీవో 58,59 ప్రకారం ఇండ్లు క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. హైడ్రా ను హైదరాబాద్ కే పరిమితం చేయాలని,జిల్లాలకు తేవద్దని హితవు పలికారు. చెరువులు,కుంటలు ఉపయోగ పడేవే అయితే పేదలకు ప్రత్యామ్నాయం చూపాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా హైడ్రా సుడిగుండం నుండి బయటపడి పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఎప్పుడు అవకాశం వస్తుందా అని చూస్తున్న బీఆర్ఎస్, బీజేపీ లకు హైడ్రా కూల్చివేతలు అవకాశంగా విమర్శలు చేస్తున్నాయని, వారి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని అన్నారు. రైతులకు నల్ల చట్టాలు తెచ్చిన బీజేపీ నాయకులు కూడా రైతులకు రుణ మాఫీ చేయాలని దొంగ దీక్షలు చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇండ్లపై ఈడి దాడులు జరుపడంపై కూనంనేని స్పందిస్తూ బీజేపీ నాయకులపై ఈడి, ఐటి దాడులు ఎందుకు చేయడం లేదని, వారంతా సచ్చీలురా అని ప్రశ్నించారు. ఈ విలేఖరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, ఎన్. అశోక్ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, వేల్పుల సారంగపాణి, ఏశబోయిన శ్రీనివాస్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు..



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్01(విజన్ ఆంధ్ర): పెద్దవూర మండలంలోని స్థానిక జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ పండగ సంబరాలను ఘనంగా నిర్వహించారు.రేపటినుండి పాఠశాలలకు దసరా సెలవులు ప్రారంభం అవడంతో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల వేడుకల్లో పెద్దవూర విద్యాశాఖ అధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తరి.రాము ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థిని-విద్యార్థులు, ఉపాధ్యాయుని-ఉపాధ్యాయుల ఆనందోత్సహాల మధ్య బతుకమ్మ ఆటలాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తరి.రాము మాట్లాడుతూ పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని,ఐక్యతకు నిదర్శనమని అన్నారు.సహజ సిద్ధంగా దొరికే రంగురంగుల పూలతో బతుకమ్మను నిర్వహిస్తారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మను ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోందని ఆయన అన్నారు. అనంతరం బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఈ బతుకమ్మ అద్దం పడుతోందని అన్నారు.పిల్లలు బతుకమ్మ పాటలుపాడుతూ,ఆటలు ఆడుతూ సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.ప్రకృతితో మమేకమైన మన తెలంగాణ పండుగ బతుకమ్మ పండుగను మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలని చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రపంచ నలుమూలలలో మన తెలంగాణ ఖ్యాతిని చాటాలని తెలియజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికిచేరి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకుమంచిపేరుతీసుకరావాలని తెలియజేశారు.పిల్లల ఆనందం, సంతోషం కొరకు ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘ ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబరు 1 (విజన్ ఆంధ్ర ):KVPS కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భావ దినోత్సవాలను అన్ని మండల డివిజన్ గ్రామాలలో జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించండి. మంద సంపత్ పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కార్యాలయం రాం నగర్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ 1998 అక్టోబర్ రెండో తేదీన ఏర్పడ్డ సంఘం ఇప్పటికీ 26 సంవత్సరాలుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల సాధన కోసం నిరంతరం ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలనకై దళిత గిరిజన బలహీన వర్గాల పై కొనసాగుతున్న కుల వివేక్ష సామాజిక ఆర్థిక సమానత్వంపై సమానత్వం గై పోరాడుతుంది సామాజిక ఉద్యమ నాయకులు ఆశయాలను కొనసాగిస్తూ దళిత బడుగు పీడిత వర్గాల ఐక్యతకై పనిచేస్తూ కులాంతర వివాహాల ప్రోత్సహిస్తూ కుల వివక్ష కుల వ్యవస్థను నిర్మూలించాలని ఏ కులంలోపుట్టిన వారైనా సంఘంలో పనిచేయవచ్చని ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా సంఘం ఆశయ సాధనకై కుల వివేక్షను నిర్మూలించేందుకు భిన్నమైన అభిప్రాయాలు కలిగిన వారైనా సామాజిక ఆర్థిక న్యాయ సాధన కలిసి పని చేయవచ్చని దళితులందరికీ ఉపాధి ఉద్యోగం సంక్షేమ పథకాల అమలుకై దళిత ఉద్యోగుల హక్కుల సమస్యల పరిష్కారానికి గురిచేస్తుంది అదేవిధంగా ఎస్సీ ఎస్టీ పున్నయ్య కమిషన్ దళితులపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు కుల బహిష్కరణలు ఎస్సీ ఎస్టీలకు పై చదువుల కోసం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్స్ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం నిరంతరం ఆందోళనల పోరాటాలని అన్ని కుల సంఘాలని కలుపుకొని సంగం ముందుకు సాగుతుందని ఈ యొక్క సాధన కోసం సంఘం యొక్క లక్ష్యాలని ప్రతి గ్రామాన ప్రతి మండల కేంద్రంలో జిల్లా కేంద్రాలలో జెండా ఆవిష్కరణ రెండు నుండి మొదలుకొని ఐదు తారీకు వరకు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు .

## వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలి
### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్




నిర్మల్ అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా మహిళా, శిశు, దివ్యంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ టి ఆర్ మైదానం నుండి పెన్షనర్ భవన్ వరకు నిర్వహించిన ర్యాలీ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్. పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు, వయోవృద్ధులపై గౌరవంగా ఉండాలని, నిర్లక్ష్యం వ్యవహరించరాదని, వారిని ప్రేమ, ఆప్యాయలతో చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. వృద్ధులకు నష్టం జరిగినా, అన్యాయం, నిరాధారణకు గురి అయినా అధికారులను లేదా టోల్ ఫ్రి నెంబర్ 14567 ను సంప్రదించాలని అన్నారు. వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి వృద్ధుల స్థిర, చర, రక్షణ, మెయింటెనెన్స్ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వృద్ధులకు వారి హక్కులు, చట్టలపై పూర్తిగా అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం వృద్ధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షుడు ఎం సి లింగన్న, వివిధ మండలాల సి డి పి వో లు, రిటైర్డ్ ఉద్యోగులు, సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గంగ నీళ్ల జాతర లో పాల్గొనాల్సిందిగా జిల్లా ఎస్పీని కోరిన ఆలయ సిబ్బంది



నిర్మల్ అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : రాబోవు దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అడెల్లి పోచమ్మ దేవస్థానం వారు ఈనెల 5 - 6 తేదీలలో లో నిర్వహించే గంగా నీళ్ళ జాతర కార్యక్రమాలకు హాజరవ్వాలని అడెల్లి పోచమ్మ ఆలయ సిబ్బంది కోరారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లి సారంగాపూర్ మండలం అడెల్లి పోచమ్మ ఆలయ ఈ.ఓ రమేష్,పంతులు ముత్యంజయ శర్మ, సాయన్న సీనియర్ అసిస్టెంట్ రమణ రావు జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిలను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. గంగ నీళ్ల జాతరకు మీరు భాగస్వాములు కావాలని ఆమెను వారు కోరారు.

# నూతన చట్టాలతో మహిళలకు మరింత రక్షణ

**మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే**

**మహిళలు మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయండి**



సిద్ధిపేట నియోజకవర్గం (విజన్ ఆంధ్ర)అక్టోబర్-1: ర్యాగింగ్, ఇవిటిజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేయాలి.మౌనం వీడితే మహిళా గెలిచినట్లే, మౌనంగా ఉండి కష్టాలు కోరి తెచ్చుకోవద్దు. సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలి.సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది సెప్టెంబర్ నెలలో (09/2024 ) వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు: సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా జిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా ఈవెటీజర్స్ 28 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. 28 ఈ పెట్టి కేసులు, నమోదు చేయడం జరిగింది. 4 ఎఫ్ఐఆర్ కేసులు నమోదు చేయడం జరిగింది. హాట్స్పాట్ 32 షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 225 సార్లు సందర్శించడం జరిగింది. షీ టీమ్స్ (28) వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది. సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్లవారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో,, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.మహిళా పోలీస్ స్టేషన్, స్నేహిత మహిళా కౌన్సిలింగ్ సెంటర్, భరోసా సెంటర్, కు కౌన్సిలింగ్ గురించి వచ్చే మహిళల ఉపాధి లేనివారికి ఉపాధి కలిగించడం గురించి పోలీస్ కమిషనర్ ఆసక్తిగల 69 మంది మహిళలకు సిద్దిపేట పట్టణం కోటిలింగాల టెంపుల్ ఆవరణలో ఉన్న ఆంధ్ర బ్యాంక్ వారి యొక్క సహకారంతో నిర్వహిస్తున్న శిక్షణా కేంద్రంలో ఎంబ్రాయిడింగ్, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర వాటిపై శిక్షణ ఇప్పించడం జరుగుతుంది.పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ, ఐపీఎస్. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జూలై 1 నుండి భారత దేశ వ్యాప్తంగా నూతన చట్టాలు అమలు చేయడం జరుగుతుంది. సంబంధిత బాధితులకు మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు. ఫోక్సో, లైంగిక వేధింపుల గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న భరోసా సెంటర్ మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పించడంతో పాటు, వారికి భరోసా కేంద్రం, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహాయ సహకారాలను అందిస్తుంది.భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098, డయల్ 100, నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు.

స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు ఈరోజు వరకు (1255) వాటిలో నుండి భార్యాభర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి (1242) కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు.

## మొలంగూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ముందస్తుగా బతికమ్మ సంబరాలు... హెచ్ఎం నీరజ...



మానకొండూర్( అక్టోబర్ 1 ) విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడే విధంగా ముందస్తుగా బతకమ్మ సంబరాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు అంటున్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కంకణాల నీరజ, ఉపాధ్యాయినీలు, ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు బతుకమ్మ విశిష్టతను వివరించి, విద్యార్థినీలతో కలిసి బతుకమ్మను పేర్చి విద్యార్థినిలతో ఆటపాటలతో మంత్ర ముగ్ధులయ్యారు. మంగళవారం పాఠశాలలో తెలంగాణ సాంప్రదాయానికి ప్రతిక తెలంగాణ పండగ, దసరా ను పురస్కరించుకొని ముందస్తుగా మహిళలు నిర్వహించే బతకమ్మ పండగను విద్యార్థినిలకు తెలంగాణ సాంప్రదాయం అవలంబించాలనే ఉద్దేశంతో, ముందస్తుగా బతకమ్మ సంబరాలను పాఠశాలలో నిర్వహించి తీరొక్క పువ్వులను తీసుకువచ్చి విద్యార్థినీలతో కలిసి బతకమ్మను పేర్చి ఆటపాటలతో ఆలరించి బతకమ్మను నీటిలో వదిలినట్లు హెచ్ఎం నీరజ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు ,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు కార్డు జారీకై పైలట్ ప్రాజెక్టు కింద ప్రతి నియోజకవర్గం నుండి ఒక గ్రామ సేకరణ చేపట్టాలి

**- రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**






వనపర్తి జిల్లా అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఒక రాష్ట్రం ఒక గుర్తింపు కార్డు జారీకై పైలట్ ప్రాజెక్టు కింద ప్రతి నియోజకవర్గం నుండి ఒక గ్రామ పంచాయతీ, ఒక మున్సిపల్ వార్డులో కుటుంబ సభ్యుల వివరాల సేకరణ చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మంగళవారం మధ్యాహ్నం హైదారాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి కుటుంబానికి ఒక గుర్తింపు నెంబరు ఇచ్చి కుటుంబంలోని సభ్యులకు వ్యక్తిగత గుర్తింపు నెంబరు తో కార్డు జారి చేయాల్సి ఉంటుంది. కుటుంబ సభ్యుల వివరాలు పకడ్బందీగా సేకరించి తప్పులు లేకుండా నిర్ణీత ప్రోఫార్మాలో వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. అక్టోబర్ 3 నుండి 8వ తేది వరకు వివరాల సేకరణ పూర్తి చేసి అక్టోబర్ 10 న నివేదిక పంపించాల్సిందిగా సూచించారు. కుటుంబ సభ్యుల వివరాలు నమోదు ప్రక్రియను పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆర్డీఓ స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించాలని , పైలెట్ ప్రాజెక్టు పూర్తి అయ్యాక రాష్ట్రంలోని ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తికి ఒక గుర్తింపు కార్డు జారీ చేసేందుకు కార్యాచరణ చేపట్టడం జరుగుతుందన్నారు. కుటుంబంలో పెద్ద వయస్సు కలిగిన మహిళను కుటుంబ యజమానిగా గుర్తించాల్సి ఉంటుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రతి జిల్లా నుండి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేసి నివేదికను గురువారం లోపు పంపించాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ పై సమీక్ష నిర్వహిస్తూ ఇప్పటివరకు 5 శాతం పూర్తి కాలేదని, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. నిబంధనల మేరకు ఉన్న లే ఔట్లు, ప్లాట్లను త్వరగా రెగ్యులరెట్కజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు ఎల్.ఆర్.ఎస్ రెగ్యులైజేశన్ కు కమిటీలు తయారు చేయడం జరిగిందని వారు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లా నుండి రెండు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలు ఏర్పాటు చేసి ప్రతిపాదనలు పంపించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఒక రాష్ట్రం ఒక కార్డు కార్యక్రమాన్ని జిల్లాలో నిబంధనల మేరకు వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి , రెవెన్యూ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శాంతినికేతన్ గురుకుల పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు....




నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్01(విజన్ ఆంధ్ర): పెద్దవూర మండల కేంద్రంలోని శాంతినికేతన్ గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రేపటినుండి పాఠశాలలకు దసరా సెలవులు ప్రారంభం అవడంతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ సంబరాల వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నడ్డి.ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థిని-విద్యార్థులకు, ఉపాధ్యాయుని-ఉపాధ్యాయుల ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ ఆటలాడారు.అనంతరం తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా పిల్లలు రకరకాల బతుకమ్మ పాటలకు డాన్సులు వేయడంతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సంతోషపడ్డారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో' అంటూ పిల్లలు వేసిన నృత్య రీతులు పలువురిని ఆకర్షింప చేశాయి. ఆడపిల్లలతోపాటు మగ పిల్లలు కూడా తెలంగాణ బతుకమ్మ పాటలకు డ్యాన్సులు వేయడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది.ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు మాట్లాడుతూ పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనమని అన్నారు.సహజ సిద్ధంగా దొరికే రంగురంగుల పూలతో బతుకమ్మను నిర్వహిస్తారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మను ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోందని ఆయన అన్నారు.అనంతరం బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.విద్యార్థిని విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో అలరింప చేశారు.పాఠశాల పిల్లల ఆనందం, సంతోషం కోసమే ప్రతి ఏటా పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.పిల్లలు మన సంస్కృతీ, సంప్రదాయాలను అనుసరిస్తూనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ఇష్టపడుతూ కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. పిల్లలు బాగా చదివి, ఉన్న ఊరు కన్నతల్లి, చదివిన బడికి పేరు తీసుకురావాలని కోరారు.అనంతరం విద్యార్థులకు మిఠాయిలు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

# విద్యా భారతి పాఠశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**డీజే పాటలతో అలరించిన విద్యార్థులు ఉపాధ్యాయులు మహిళలు**

**బంజారా మహిళల నృత్యాలు ఆకర్షనీయంగా నిలిచాయి**




నిర్మల్ అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర ప్రతినిధి):నిర్మల్ జిల్లా కుబీర్ మండలం పల్సి గ్రామంలోని విద్యా భారతి పాఠశాలలో బతుకమ్మ బతుకమ్మల పాటలతో విద్యార్థినిలు, ఉపాధ్యాయులు, మహిళలు డీజే పాటలతో ఓరెత్తిస్తూ నృత్యాలు చేస్తూ అంబరా నంటిన బతుకమ్మ సంబరాలు. తెలంగాణలో ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ పండుగ, తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలు గొప్పతనాన్ని తెలియజేస్తూ, ప్రకృతిలో సూర్యచంద్రులను కొలిచిన విధంగానే వివిధ రకాల పూలను కొలిచే పండుగ మన రాష్ట్రంలో కొనసాగుతోంది. తిరొక్క రంగుల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను పెట్టి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ప్రజల కష్టసుఖాలను పాట రూపంలో పాడుతూ బతుకమ్మను కొని ఆడతారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులను పిలుచుకొని కుటుంబమంతా సంబరాలు చేసుకుంటు, బతుకమ్మ ఒక సామాజిక ఉత్సవం. మత, వర్గ, కుల, వృత్తి, ప్రాంత సంప్రదాయాలకు అతీతంగా జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ వారసత్వాన్ని ప్రపంచానికి చాటింది. అశ్వయుజ అమావాస్యనాడు ఎంగిలి పూల పేరుతొ ఎంగిలికాని పూలతొ పేర్చిన బతుకమ్మతో మొదలై%ో% తొమ్మిది రోజులు కొనసాగి దుర్గాష్టమి నాడు సద్దుల బతుకమ్మతో పూర్తవుతుంది. ప్రకృతిలో లభించే అన్ని రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఆడ మగ వయోభేదం లేకుండా ఈ పండుగలో పాలుపంచుకుంటారు.తెలంగాణలో బతుకమ్మ పండగకు ఉన్నంత ప్రాముఖ్యత మరే పండగకు ఉండదు. ఒక్కోరోజుకు ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఒక్కోరోజు ఒక్కో బతుకమ్మను పేరుస్తూ.. ఊరూవాడా ఏకమై పండగ చేసుకుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గంగాసింగ్, కరస్పాండెంట్ పోతన్న, వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణ, మధుసూదన్, సాయినాథ్, భోజన్న,కొట్టే ప్రవీణ్, రాజు, రాజు, దేవకి, కవిత, శ్రావణి, వైష్ణవి, అస్మిత, సరోజన, రాణి, గంగామణి, సరస్వతి, నేహా, ఆయా గ్రామాల తల్లిదండ్రులు, మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పేదల ప్రభుత్వం


**- వరంగల్ ఎంపీ కడియం కావ్య**

**- ఎమ్మెల్యే కడియంతో కలిసి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**



జనగామ ప్రతినిధి, (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ పేద ప్రజల ప్రభుత్వం అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలు అన్నారు. మంగళవారం రఘునాథపల్లి కేంద్రంలోని ఏ.ఎస్.ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి,సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా, పేద ప్రజల సంక్షేమానికి ఆటంకం కలగకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆమె చెప్పారు. రానున్న రోజుల్లో అర్హులైన ప్రతీ ఒక్కరికి అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందుతాయని ఆమె తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పేద ప్రజలకు అండగా నిలవడమేకాకుండ వారి అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. అక్టోబర్ 3నుండి రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు,పెన్షన్ల కోసం ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. దసరా నాటికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయాన్ని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ పాలకులు వేల ఎకరాల భూములను కబ్జా చేశారాని, వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఒకే కుటుంబం చేతిలో తెలంగాణ నాశనం అయిందని, అధికారం అడ్డుపెట్టుకొని అహంకారంతో అవినీతికి పాల్పడితే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని నిరూపితం అయిందని అన్నారు. మీ అందరి సహకారంతో ప్రజలు కోరుకునే విధంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రఘునాథల్లి మండలానికి సంబందించిన 79 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 79 లక్షల 09వేల 164 విలువగల చెక్కులను, అలాగే 13 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 4 లక్షల 36వేల విలువగల చెక్కులను,లింగాల ఘనపూర్ మండలానికి సంబందించిన నాలుగు కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 4లక్షల 464 విలువగల చెక్కులను, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి ఆమె లబ్ధిదారులకు అందజేశారు. అలాగే విద్యుత్ శాఖలో ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున మొత్తం రూ.25 లక్షల విలువగల చెక్కులను ఎంపీ,ఎమ్మెల్యేలు కలిసి లబ్ధిదారులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్,ఎమ్మార్వో మోసిన్,ఎంపిడివో శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



లింగాల జగదేశ్ రెడ్డి, మారుజోడు రాంబాబు,లింగాజీ,మేకల నరేందర్ - వరలక్ష్మి,నామాల బుచ్చయ్య,గౌరిగే రవి, సుల్తాన్ దేవేందర్ రెడ్డి,డాక్టర్ ఈశ్వరయ్య,విద్యుత్ శాఖ అధికారులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విస్తరణ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి

## రైతు వేదికల్లో నల్ల బడ్జిలతో ఏఈవో ల నిరసన



అందోల్ /మెదక్ అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండలకేంద్రంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ పాల్గొని ప్రభుత్వం కొత్తగా తీసుకొని వచ్చిన డిజిటల్ క్రాప్ సర్వే యాప్ విధానం లో ఉన్న సమస్యల గురించి గత వారం రోజులుగా ఏఈవో లు తెలియజేసిన సమస్యలను రాష్ట్ర ఉన్నత అధికారులు పరిష్కరించక పోవడం వల్ల జిల్లాలో పని చేస్తున్న 76 మంది వ్యవసాయ విస్తరణ అధికారులను సెప్టెంబర్ 27,28,30 తేదిల్లో మా విధులు మేము సక్రమంగా నిర్వహించిన అప్పటికూడా కూడా రాష్ట్ర ఉన్నత అధికారులు మమల్ని కేవలం ఈ DCS APP ఇన్స్టాల్ చేయనందుకు మొత్తం మేము విధులకి హాజరు కానట్టు గా పరిగణించిన సందర్భంగా మంగళవారం రాష్ట్ర జేఏసీ (వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం) పిలుపు మేరకు అన్ని జిల్లాల్లో ప్రతి మండల కేంద్రం ఉన్న రైతు వేదికల్లో జరిగే విడియో కాన్ఫరెన్స్ లో ప్రతి ఏఈవో కూడా నల్ల బ్యాడ్జి లతో హాజరై ప్రభుత్వనికి వారి నిరసన తెలియజేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ఉన్నత అధికారులు స్పందించి డిజిటల్ క్రాప్ సర్వే లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ ఆధారంగా ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ విధానాన్ని వెంటనే అమలు చేయుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా మెదక్ వ్యవసాయ విస్తరణ అధికారుల జేఏసీ తరపున కోరుతున్నట్లు తెలిపారు.జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారు లా సంఘం అధ్యక్షులు కే.అశోక్ రెడ్డి, కార్యదర్శి ప్రశాంత్ పిలుపు మేరకు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు CH.సునీల్ కుమార్,P.మహేష్,కావ్య,భూలక్ష్మి పాల్గొన్నారు.

# చట్టపరమైన నిబంధనలతోనే హైడ్రా


**బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారం నమ్మొద్దు.**
**ఈనెల 4న నిజామాబాద్ కు మహేష్ కుమార్ గౌడ్ రాక.**
**మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర) : హైడ్రాకు చట్టపరమైన నిబంధనలు ఉన్నాయని, బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని మాజీ మంత్రి బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు ఉపయోగపడే ఓక్క పని కూడా చేయని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. , బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, రుణమాఫీ విషయంలో, హైడ్రా విషయంలో ప్రజలను తక్కువదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులకు ఒక లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. కేవలం బ్యాంకుల్లో వివరాలు తప్పుగా ఉన్న వారికి మాత్రమే రుణమాఫీ జరగలేదని, బీ ఆర్ఎస్ తీసుకు వచ్చిన ధరణిలో లోపాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని వాటన్నింటినీ కూడా కాంగ్రెస్ పార్టీ పరిష్కరించే విధంగా అన్ని బ్యాంకులకు ఆదేశాలు జారీచేసిందన్నారు. బీ ఆర్ఎస్ ప్రజల కోసం చేసింది ఏమీ లేదని చదువుకునే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ చేయలేదని వారి హయంలో నూతనంగా ఒక మెడికల్ కాలేజీని కూడా నిర్మించలేదని రైతులకు రుణమాఫీ చేయలేదని ఆయన అన్నారు. అదేవిధంగా హైడ్రా విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కానీ హైడ్రా చట్టపరమైన నిబంధనలకు లోబడే పనిచేస్తుందని మూసీ పరివాహక ప్రాంతంలోని ఏ ఒక్క పేద ప్రజల ఇంటిపై హైడ్రా ఇప్పటివరకు వెళ్లలేదని కేవలం ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారి నుండి ప్రభుత్వ స్థలాలను కాపాడటమే లక్ష్యంగా హైడ్రా పని చేస్తుందని స్పష్టం చేశారు.. బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గాని ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరాగాని,500లకే గ్యాస్ సిలిండర్ గాని, ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంచడం గాని హామీ లను నెరవేర్చిందని , ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు చేయని బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీపై మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఇకపై బీజేపీ నాయకులు మాట్లాడే ముందు వారు ఇచ్చిన హామీలను గుర్తుంచుకొని ప్రజలకు అవి చేసిన తర్వాతే కాంగ్రెస్ పై మాట్లాడాలని సుదర్శన్ రెడ్డి బీ జే పీ నాయకులకు హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా నిజామాబాద్ కు చెందిన మహేష్ కుమార్ గౌడ్ నియమం కావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ నెల 4 వ తేదీన నిజామాబాద్ కు వస్తున్న సందర్భంగా పాత కలెక్టర్ గ్రౌండ్ లో నిర్వహించే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బీన్ హంధాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశవేణు, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పగంగారెడ్డి, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులు వేణు రాజ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాంభూపాల్ ,జిల్లా సేవదళ్ అధ్యక్షులు సంతోష్ ,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,వేణు గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టీలో చేరిన రేగోడు మండల టిపిటిఎఫ్ అధ్యక్షులు

**పిఆర్టియు లోకి ఆహ్వానించిన మండల అధ్యక్షులు అంజు బాబు**



అందోల్ /మెదక్ అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర ): రేగోడు మండల టిపిటిఎఫ్ అధ్యక్షులు మాంగ్యా నాయక్ మంగళవారం నాడు టిపిటిఎఫ్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి రేగోడు మండల పిఆర్టియు లోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా రేగోడు మండల పిఆర్టియు అధ్యక్షులు అంజు బాబు ప్రదాన కార్యదర్శి రాజు, మాంగ్య నాయక్‌ను పిఆర్టియులోకి పూల మాలు, శాలువాలతో సన్మానించి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాంగ్య నాయక మాట్లాడుతూ పిఆర్టియు ఉపాధ్యాయులకు చేస్తున్న సేవలను గుర్తించి,ఆకర్షితులై పిఆర్టియులోకి రావడం జరిగిందని,ఎలాంటి సమస్యలున్న పిఆర్టియు ముందుండి పరిష్కారం చూపెట్టడం జరుగుతుందని అందుకే పిఆర్టియు లో చేరడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా రేగోడు మండల పిఆర్టియు అధ్యక్షులు అంజు బాబు మాట్లాడుతూ పిఆర్టియు సంఘం ఉన్నదే టీచర్ల సమస్యలను పరిష్కరించడానికి అని ఎలాంటి సమస్యలున్న పిఆర్టియు ముందుండి పోరాడుతుందని,రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల బెనిఫిట్స్ ని ఉపాధ్యాయులకు అందే విధంగా చూస్తుందని అన్నారు. మాంగ్య నాయక్ కు పిఆర్టియు లో మంచి సమూచిత స్థానం కల్పించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగోడు మండల పిఆర్టియు ఉపాధ్యక్షురాలు శ్రీమతి సుశీల,కార్యదర్శి సంజీవులు,ప్రాథమిక సభ్యులు రమేష్ ,శివకుమార్, నవీన్,అశోక్,సందీప్,మహేష్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ పామ్ ఆయిల్ రైతులకు దసరా కానుక : మంత్రి తుమ్మల

**- రూ. 17,043 కు పెరిగిన పామాయిల్ గెలల ధర**
**- పామాయిల్ రైతుల కుటుంబాలలో ముందే వచ్చిన దసరా పండగ మంత్రి తుమ్మల**



ఖమ్మం/ విజన్ ఆంధ్ర /ప్రతినిధి: ఖమ్మం పామాయిల్ రైతులకు అధిక ధరలను అందించి, రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేసి కొత్త రైతులను ప్రోత్స హించాలనే ఉద్దేశ్యంతో ముడిపామ్ ఆయిల్ పై దిగుమతి సుంకాన్ని తిరిగి విధించి దేశీయ పామ్ ఆయిల్ రైతులను ఆదుకొనేవిధంగా చర్యలను తీసుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కి కోరిన విషయం తెలిసిందే. ఇందుకనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల ముడి పామాయిల్ పై దిగుమతి సుంకాన్ని 5.5 % నుండి 27.5 % కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీనివలన ముడిపామాయిల్ గెలల ధర రూ. 14,392 నుండి అమాంతం రూ. 2651 పెరిగి ప్రస్తుతం రూ. 17,043 చేరుకుంది. పెరిగిన ధరలు ఈ నెల నుంచే అమలులోకి రానున్నాయి. దీనివలన రైతులకు ఈ నెలలలో అదనంగా రూ. 12 కోట్లు లబ్ధి చేకూరనుంది. గతంలోముడి పామ్ ఆయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడం వలన ఆయిల్ పామ్ గెలల ధర తగ్గి రైతులు నిరాశ పడడమే కాకుండా కొత్తగా ఆయిల్ పామ్ వైపు సాగు వేయాలను కున్న రైతులపై ప్రతికూల ప్రభావం చూపించిందని మంత్రిగారు పేర్కొన్నారు. ఇది దృష్టిలో ఉంచుకుని ఇటీవల మన రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ శివ రాజ్ సింగ్ చౌహన్ కి ఈ విషయంపై మంత్రి వర్యులు తుమ్మలతో పాటు ఆయిల్ పామ్ రైతులు కూడా ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. మంత్రిగారి చొరవతో సెప్టెంబర్ 13 న కేంద్ర ప్రభు త్వం ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకాన్ని 5.5 % నుండి 27.5 % కు పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో 44,444 ఎకరాల పామ్ ఆయిల్ తోటల నుండి సాలీన 2.80 లక్షల టన్నుల ఆయిల్ పామ్ గెలల దిగుబడి రావడం జరుగుతుంది. ఈ ధరల పెరుగుదల వలన 9,366 మంది ఆయిల్ పామ్ రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. పామ్ ఆయిల్ దిగుమ తిపై భారత ప్రభుత్వానికి సంవత్సరానికి 80 వేల కోట్ల రూపాయల విదేశిమారక ద్రవ్యం ఖర్చవుతుందని దిగుమతి సుంకాలు విధించడం వలన దేశంలోని పామ్ ఆయిల్ రైతులు ముఖ్యంగా తెలంగాణ పామ్ ఆయిల్ రైతులు ప్రయోజనం పొందుతారని అంతేకాకుండా గెలల ధరల పెరుగుదల వలన నూతనంగా రైతులు పామ్ ఆయిల్ వైపు మొగ్గు చూపే అవకాశం ఏర్పడనుందని మంత్రివర్యులు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం (31) జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేపట్టేందుకు (14) కంపెనీలకు అనుమతులి వ్వడం జరిగిందని ఇప్పటివ రకు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2.23 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగు కిందకు తీసుకురావడ మైందన్నారు. పెరిగిన ధరల నేపథ్యంలో రాష్ట్రంలో చాలా మంది రైతులు పామాయిల్ సాగు వైపు చూసే అవకాశం ఉందని, కావునా ఆయిల్ పాం కంపెనీలు ఇందుకోసం సన్నద్ధం కావాలని మంత్రిగారు కోరారు. పామ్ ఆయిల్ సాగు చేయాలనుకునే రైతుల కోసం పామా యిల్ మొక్కలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పామా యిల్ రైతుల సంక్షేమం ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎళ్లవేలలా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రివర్యులు పేర్కొన్నారు.

## వృద్ధుల సంక్షేమ చట్టాలపై అవగాహన అవసరం -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా





జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): వృద్ధుల సంక్షేమ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహనా అవసరమని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. మంగళవారం జనగామ జిల్లా శామీర్పేట్ గ్రామంలోని రుద్రమదేవి వృద్ధాశ్రమంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో ఈ వృద్ధాశ్రమం నడుస్తుందని, వయోవృద్ధులకు వయసు అనేది ఉండదని,వయసుతో సంబంధం లేకుండా నచ్చినట్లు జీవించే హక్కు వారికి ఉందని, పిల్లలు తల్లిదండ్రులకు ప్రేమ,ఆప్యాయతలను పంచాలని, వారిని సరిగా చూసుకోవాలన్నారు. “తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం -2007” ప్రకారం వయోవృద్ధుల ఆరోగ్యం,వారి బాగోగులను వారసులు తప్పనిసరిగా చూసుకోవాలాన్నారు. ఈ చట్టంపై ప్రజలకు అవగాహన పెంచాలని, అలాగే మండల ఐసీడీఎస్ సమావేశాల్లో ఈ చట్టం పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. తల్లితండ్రులు తమ పిల్లలకు ఆస్తిని రాసిచ్చాక, సరిగా చూసుకోని పక్షంలో ఆస్తిని తిరిగి పొందుటకు ఈ యాక్ట్ ద్వారా ఆర్డీఓకు అప్పీల్ చేసుకోవచ్చున్నారు. అలాగే జిల్లా,రాష్ట్ర స్థాయిలో కూడా అప్పీల్ చేసుకోవచ్చుని, ఇందుకు మూడంచెల సిస్టమ్ ఉందని,ఎవరైనా ఇబ్బందులకు గురైతే అప్పీల్ చేయాలని,ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ యాక్ట్ అనేది ఎంతో మంచి యాక్ట్ అని, ప్రతి చిన్న విషయానికి కూడా భయపడాల్సిన అవసరం లేదన్నారు. వయసు అనేది నంబర్ మాత్ర మే అని,మీ సామర్థ్యాలతో మరింతగా ముందుకు వెళ్ళాలని తెలిపారు. డీసీపీ మాట్లాడుతూ పెద్దలను పోషించాలని,ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పోలీస్ యంత్రాంగం తప్పకుండా పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తి రాసిచ్చేప్పుడు చాలా జాగ్రత్త వహించాలని, ఆశ్రమంలోని వృద్ధులు ఆరోగ్యంగా ఉండాలని, ప్రతిరోజూ నడక చేయాలని,యాక్టివ్ గా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం వ్యవస్థాపకులు సుగుణమ్మ, డీడబ్ల్యూఓ జయంతి,జెడ్పీ సీఈవో సరిత,డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్,డీఆర్డిఏ వసంత,జిల్లా వయవృద్ధుల కమిటీ సభ్యులు కన్నా పరుశురాములు,తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం గ్రానైట్స్ స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు



ఖమ్మం/ విజన్ ఆంధ్ర /ప్రతినిధి: ఖమ్మం జిల్లా గ్రానైట్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా గెలుపొందిన పాటిబండ్ల యుగంధర్ ఆధ్వర్యంలో అసోసియేషన్ నాయకులు అందరూ కలిసి హైదరాబాద్ సచివాలయంలో రెవెన్యూశాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రానైట్స్ అధ్యక్షుడికి మిగతా సబ్యులను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు

## అధికారికంగా గాంధీ జయంతిని నిర్వహించాలి

**- శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్**



చేవెళ్ల,అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర): గాంధీ జయంతిని అధికారికంగా నిర్వహించాలని, అదేవిధంగా గ్రామ సభలను విజయవం చేయాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అన్నారు. శంకర్‌పల్లి ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో వెంకయ్యగౌడ్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకయ్య గౌడ్ మాట్లాడుతూ... స్వచ్ఛతాహీ సేవ, ఉపాధి హామీ ప్రణాళిక గ్రామ సభలు నిర్వహించాలని, ఉత్తమ గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల పై దాడి చేసిన వారిని శిక్షించాలి

**నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ చైర్మన్ మస్కు జాన్సన్ డిమాండ్**





ఇబ్రహీంపట్నం , అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ): ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆదివారం క్రిస్టియన్స్ ప్రార్థన చేస్తున్న సమయంలో క్రైస్తవుల పై దాడి హేయమైన చర్యగా భావిస్తున్నామని నేషనల్ క్రిస్టియన్ బోర్డు చైర్మన్ మస్కు జాన్సన్ అన్నారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.....క్రైస్తవుల పైన దాడి చేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసామని తెలిపారు. గతంలో ఇబ్రహీంపట్నం ఎంబీఆర్ నగర్ కాలనీలో చర్చిలకు ప్రవేశించి పాస్టర్ పైన దాడి చేశారని, ఇప్పుడు కూడా క్రిస్టియన్ వ్యక్తులపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఇబ్రహీంపట్నంలో రోజురోజుకు క్రిస్టియన్ల పై దాడులు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. హిందూ ముస్లిం క్రిస్టియన్ లో అన్నదమ్ముల్లాగా కలసి ఉన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కొంతమంది మత కల్లోలను సృష్టిస్తున్నారని అన్నారు. కొంతమంది ఇబ్రహీంపట్నం ప్రాంతంలో క్రైస్తవుల పైన వరుస దాడులు జరపడం వలన యావత్ నేషనల్ క్రిస్టియన్ బోర్డు ఖండిస్తుందని అన్నారు. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం ప్రభుత్వం చొరువ చూపి క్రైస్తవుల పైన దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్స్ అసోసియేషన్ నాయకులు పిటర్,చెరుకూరి రాజు, టిల్లు, చర్చిల పాస్టర్లు తదితరలు పాల్గొన్నారు.

## ఇజ్జత్ నగర్ బస్తీని ట్రాఫిక్ కష్టాల నుంచి కాపాడండి : సిపిఐ రామకృష్ణ



శేరిలింగంపల్లి అక్టోబర్ 1 విజన్ ఆంధ్ర : ప్రతిరోజు ఉదయము 7 గంటల నుంచి సాయంకాలం వరకు ట్రాఫిక్ కష్టాలు.. టూ వీలర్ ఫోర్ వీలర్. మెయిన్అఅ రోడ్డు సరిపోక బస్తి. గల్లీలోకి చుచ్చుకొని వస్తున్నటువంటి ట్రాఫిక్ ను నియంత్రించాలని. మాదాపూర్ ట్రాఫిక్ సిఐ నరసయ్య కి. వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించి. రేపు వచ్చి. సమస్యను చూసి. పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. రోడ్డు వెడల్పును చేయవలసిందిగా ప్రజా ప్రతినిధులను అధికారులను కోరడం జరిగింది. బస్తీలో చిన్న పిల్లలకు వృద్ధులకు. ఇంట్లో నుంచి బయటికి రానికే చాలా కష్టంగా ఉంది..స్కూల్ పిల్లలకు స్కూలుకు పంపియ్యడానికి తల్లిదండ్రులు భయపడుతున్నారు. ప్రత్యామ్నాయంగా యశోద హాస్పిటల్ దగ్గర ఉన్న సిగ్నల్ ను ఓపెన్ చేసి. ట్రాఫిక్ ను అక్కడికి డైవర్ట్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశాం. ఈ కార్యక్రమంలో. సిపిఐ జిల్లా కౌన్సిల్ భ్యులు కె.చందు యాదవ్ ఇజ్జత్ నగర్ శాఖ కార్యదర్శి. ఎం వెంకటేష్. దళిత హక్కుల పోరాట సంఘం శేర్లింగంపల్లి కార్యదర్శి ఎస్ కొండలయ్య. బి నరేష్. పాల్గొన్నారు

## రేగోడు ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**పాటలు పాడి,ఆటలు ఆడిన విద్యార్థిని విద్యార్థులు**




అందోల్ /మెదక్ అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగు రంగు పూలతో బతుకమ్మను అలకరించి, విద్యార్థులుఈ సందర్భంగా విద్యార్థులు అందంగా ముస్తాబై రంగు రంగు పూలతో బతుకమ్మను అలకరించి బతుకమ్మ పాటలు పాడి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు అంజు బాబు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ రెడ్డి మరణంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన పిఎసి చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి (అక్టోబర్1) విజన్ ఆంధ్ర: మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి మరణంతో విషాదంలో ఉన్న వారి కుటుంబాన్ని పరామర్శించిన PAC చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండలో గల మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసానికి చేరుకొని వారి తండ్రి పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన PAC చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ . ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో టిడిపి వశం కాబోతున్న ప్రొద్దుటూరు మున్సిపాలిటీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు, అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర): ప్రొద్దుటూరు మున్సిపాలిటీ లో ఉన్న వైసిపి కౌన్సిలర్లు ఒక్కొక్కరు చొప్పున రోజుకొకరు ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సమక్షంలో టిడిపి కండువా కప్పుకుంటున్న సంగతి అందరికీ తెలిసిందే మంగళవారం ఉదయం వైసిపి కి చెందిన పల్ల రమాదేవి, జిలాన్ భాష ఇద్దరు కౌన్సిలర్లు ఎమ్మెల్యేను తన నివాసంలో కలిసి టిడిపి పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో నియంత పాలన నుంచి స్వేచ్ఛ వైపు వైసీపీకి చెందిన కౌన్సిలర్లు అడుగులు వేస్తున్నారని ఇది ప్రొద్దుటూరుకు శుభ సూచకమని ఆయన అన్నారు త్వరలో వైసీపీ నుంచి మరికొంతమంది టిడిపి పార్టీలో చేరే అవకాశం ఉందని ఆయన తెలిపారు గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి పేరిట మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వారి బావమరిది బంగారు రెడ్డి ప్రొద్దుటూరును దోచుకున్నారని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, టిడిపి సీనియర్ నేత సీఎం సురేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురాం రెడ్డి, వి ఎస్ ముక్తియర్, ఇవి సుధాకర్ రెడ్డి, తదితరు నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు అందుబాటులోకి డే కేర్ సెంటర్

## హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర) : వయోవృద్ధుల సంక్షేమంలో భాగంగా డే కేర్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని వయోవృద్ధుల కోసం హనుమకొండలోని జిల్లా పరిషత్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వయోవృద్ధుల డే కేర్ సెంటర్ భవనాన్ని కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లోని ఫిజియోథెరపీ యూనిట్ తోపాటు వసతులను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం జడ్పీ హాలులో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జ్యోతిని వెలిగించి ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో వయోవృద్ధులకు అందుబాటులోకి 20 రోజుల్లో డే కేర్ సెంటర్ ఏర్పాటు కావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.డే కేర్ సెంటర్‌లో వయోవృద్ధులకు ఫిజియో థెరపీ సేవలు, లైబ్రరీ, ఆట వస్తువులు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. డే కేర్ సెంటర్ ను వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ట్రిబ్యునళ్ల ద్వారా కేసుల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వయోవృద్ధులకు సంబంధించిన కేసులను పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. డే కేర్ సెంటర్ నిర్వహణ బాధ్యతలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ



అధికారి రాజమణి మాట్లాడుతూ హనుమకొండ, పరకాల డివిజన్ల పరిధిలో నిరాధారణకు గురైన వృద్ధుల ఫిర్యాదుల పరిష్కారం కోసం రెండు ట్రిబ్యునళ్లు పనిచేస్తున్నాయని తెలిపారు. వయోవృద్ధులకు గుర్తింపు కార్డులను అందజేసినట్లు పేర్కొన్నారు. వయోవృద్ధుల అవసరాల కోసం చేయూత అంబులెన్స్ ను అందుబాటులో ఉంటుందన్నారు.సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షుడు దామెర నర్సయ్య మాట్లాడుతూ వయో వృద్ధులకు డే కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో వయో వృద్ధులకు ప్రత్యేక ఓపీ సదుపాయాన్ని కొనసాగించాలని కోరారు.జడ్పీ సీఈవో విద్యాలత మాట్లాడుతూ పెద్దల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవ మర్యాదలు పాటించాలన్నారు. వయోవృద్ధుల సంక్షేమంలో భాగంగా కొద్ది రోజుల్లోనే డే కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రారంభమయ్యే విధంగా కలెక్టర్ కృషి చేశారని, అందుకు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ అనితా రెడ్డి మాట్లాడుతూ వయో వృద్ధులకు వృద్దాప్యం శాపం కాకూడదని అన్నారు. వృద్ధాప్యంలో ఉన్న కన్నవారిని ఇబ్బందులకు గురిచేయవద్దని కోరారు. వయో వృద్ధులను సంతోషంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత వారి పిల్లలదేనని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వయోవృద్ధులకు వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలను కూడా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు అందిస్తున్న వైద్య సేవలను గురించి ఈ సందర్భంగా వివరించారు.వయోవృద్ధులకు సంబంధించిన వివిధ హక్కులు, సదుపాయాలు, వైద్య సేవల గురించి తేరాల యుగేందర్, విశ్రాంత ప్రొఫెసర్ విజయలక్ష్మి, డాక్టర్ చంద్రమౌళి, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా వయోవృద్ధులను కలెక్టర్ ప్రావీణ్య, తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, వాసుదేవా చారి,డాక్టర్ చంద్రమౌళి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్ఓ రవికృష్ణ, కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి, సిడిపిఓ విశ్వజ, వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ 2025 జాబితాను సిద్ధం చేస్తున్నాం

**జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**
**వీసి ద్వారా కలెక్టర్లలతో సమీక్షించిన**
**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్**

కడప,అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర): ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2025 ను ఎలాంటి పెండింగ్ లేకుండా సిద్ధం చేస్తున్నామని. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో)వివేక్ యాదవ్ కు వివరించారు.మంగళవారం రాజధాని అమరావతి నుంచి ఎస్ఎస్ఆర్ 2025 (ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2025), రేసలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్,ఓటర్ల సర్వే ప్రక్రియ వంటి అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్)వివేక్ యాదవ్.. అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి. కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ హాజరయ్యారు. వీసిలో సీఈవో వివేక్ యాదవ్ .ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2025 పురోగతిని జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల సర్వే ప్రక్రియ, దరఖాస్తుల పెండెన్సీ, డూప్లికేషన్ ఓటరు జాబితా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2025 సంవత్సరం జనవరి 6న ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా తుది ప్రచురణచేయాలన్నారు.అందుకు సంబంధించిన కార్యాచరణపై.దిశానిర్దేశం చేశారు.విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ.హౌస్ టు హౌస్ ఓటర్ల సర్వే ప్రక్రియ జిల్లాలో



99.45%పూర్తయిందనితెలిపారు.ఫారం-6 ఫారం-7,ఫారం-8 సంబంధించి 01 జనవరి 2023 నుండి 25 ఏప్రిల్ 2024 వరకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించగా ఇంకా 4223 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వీటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ప్రస్తుతం మృతుల వివరాలను, డూప్లికేషన్ ఓటర్ల జాబితాను పూర్తి స్థాయిలో విచారిస్తున్నామని తెలిపారు. మ్యాపింగ్ మరియు జియో కోఆర్డినేషన్ లో ఎలాంటి పెండింగ్ లేవని తెలిపారు. ఎస్ఎస్ఆర్ 2025 కి సంబంధించి అన్ని నియోజకవర్గాల వారీగా ఈఆర్ వోలు, ఏఈ ఆర్ వోలు, బిఎల్వోలకు ఇదివరకే శిక్షణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. సర్టిఫికేషన్ అప్డేషన్ మరియు వెరిఫికేషన్ అంశాలపై ఎలాంటి పెండింగ్ లేవని ఎలక్షన్ కమిషన్ కు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ సూచనల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసి ఈనెల 29వ తేదీ నాటికి ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ 2025 జాబితా తయారు చేస్తామని తెలిపారు.స్వీప్ నోడల్ ఆఫీసర్ గా నూతనంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ నియమించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ హోంగార్డు మృతి చెందాడంటూ దుష్ప్రచారం తగదు

**సోషల్ మీడియా తీరుతో బాధపడుతున్న తాండ్ర గోపాల్ కుటుంబం**

**తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుప్పాల అశోక్**

హైదరాబాద్, అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర) : హోంగార్డు గోపాల్ మరణించినట్టుగా పలు సోషల్ మీడియా మాధ్యమాలలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుప్పాల అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రచారాల వల్ల ఆ కుటుంబం మరింత బాధ పడుతుందని, వాస్తవాలు తెలుసుకోకుండా అసత్యాలను ప్రచారం చేయకూడదని విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ లో



డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ తాండ్ర గోపాల్ గత నెల 26న మల్కాపూర్ చెరువులో అక్రమ భవన నిర్మాణ కూల్చివేత క్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు భవనం పేల్చివేయడంతో రాయి వేగంతో గోపాల్ తలకు తాకి తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో మెరుగైన చికిత్స కోసం గచ్చిబౌలిలోని ఏఐజి హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. గోపాల్ కుటుంబానికి అండగా ఉండి చికిత్స చేయిస్తున్న సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ కు, ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలకు కృతజ్ఞతలు తెలిపారు. గోపాల్ పూర్తి స్థాయిలో కోలుకొని మళ్ళీ విధులు నిర్వహించే వరకు ప్రభుత్వ యంత్రాంగం అండగా నిలబడాలన్నారు. వారికి కావలసిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర హోంగార్డుల ఆర్థిక స్థితిగతులను పరిగణలోకి తీసుకొని ఆరోగ్య భద్రత ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలన్నారు. గత 5 సం.లుగా పెండింగ్ లో ఉన్న యూనిఫామ్ అలావెన్స్ విడుదల చేయాలన్నారు. రాబోయే దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకొని సకాలంలో వేతనాలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## భాజపా రాష్ట్ర పాలిత ప్రాంతాల్లో రైతులకు ఇక్కడైన రుణమాఫీ జరిగిందా..?

**రైతుల విషయంలో రైతులది మొసలి కన్నీరు**
**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**
**గడ్డం శే ఖర్ యాదవ్**

రాజేంద్రనగర్ అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర న్యూస్): భాజపా రాష్ట్ర పాలిత ప్రాంతాల్లో రైతులకు రుణమాఫీ ఎక్కడైనా జరిగిందా చెప్పాలన్నాలని శంషాబాద్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర పాలిత ప్రాంతాల్లో ఎక్కడైనా రైతులకు రుణమాఫీ కానీ రైతు సంక్షేమం కానీ చేపట్టిందా తెలపాలని అన్నారు. భాజపా పార్టీ చేస్తున్న దొంగ దీక్షలను రైతులు నమ్మరన్నారు.ఏకకాలంలో రూ. 2లక్షల రుణాలు మాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న అక్కసుతో దొంగ దీక్షలకు



బీజేపీ నేతలు దిగితే. హైడ్రా పేరుతో డ్రామారావు హైడ్రామా చేస్తున్నారని మండిపడ్డారు.ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ దేనన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా రెండు పార్టీలకు సిగ్గు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశార .సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన చేస్తుంటే గజినీ అయితే... ప్రభుత్వ సంస్థలను తెగనమ్ముతూ కార్పొరేట్ పాలన చేస్తున్న మోడీ ఏమవుతారో చెప్పాలని కేంద్రమంత్రులు, రాష్ట్ర నాయకత్వాన్ని శేఖర్ యాదవ్ ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల మెప్పుకోసమే బీజేపీ, బీఆర్ఎస్ కలిసి నాటకం ఆడుతున్నాయన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం రవాణా టెండర్లు

- ఉమ్మడి జిల్లాలో ఒకరూలు... వనపర్తికి మరో రూలు
- కొరవడిన కలెక్టర్ పర్యవేక్షణ
- పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం
- బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి జిల్లా అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):వనపర్తి జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం రవాణా టెండర్లు కేటాయిస్తున్నారని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు.మంగళవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం రవాణా కొరకు టెండర్లు ఆహ్వానించిందని,అయితే కొన్ని కారణాల వల్ల జిల్లాలోని కొత్తకోట, పెబ్బేరు సెక్టారుకు సంబంధించిన టెండర్లు రద్దు చేసి మళ్లీ రీ టెండర్లకు నోటిఫికేషన్ ఇచ్చారన్నారు.దీనికి సంబంధించి కొత్తకోట సెక్టారుకు 2, పెబ్బేరు సెక్టారుకు 3 దాఖలు కాగా మంగళవారం వాటిని ఓపెన్ చేశారన్నారు.నిబంధనల ప్రకారం దాఖలు చేసిన వాహనాలకు సంబంధించిన పత్రాలను అడిషనల్ కలెక్టర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు సమక్షంలోరోడ్డు రవాణా అధికారి పరిశీలించాలన్నారు .కానీ ఫారం B 24 కు సంబంధించిన కొన్ని పత్రాలు



నాగర్ కర్నూలు జిల్లా ఆర్టీవో ముద్ర వేసి ఇచ్చారని, కానీ సంతకం లేదన్న కారణంతో వనపర్తి ఆర్టీవో అభిప్రాయం తీసుకోకుండానే జిల్లా మేనేజర్ ఇర్ఫాన్ గారు పెబ్బేరు ,కొత్తకోట సెక్టార్లకు సంబంధించిన ఒక్కో టెండర్ ఫారం రద్దు చేశారని మండిపడ్డారు.నాగర్ కర్నూలు,కల్వకుర్తి, అచ్చంపేట తదితర ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన పత్రాలు సమర్పిస్తే అక్కడ ఆమోదించారని,వనపర్తి జిల్లాలో మాత్రం ఎందుకు రద్దుచేశారో చెప్పాలన్నారు. కీలకమైన శాఖలపై కలెక్టర్ గారి పర్యవేక్షణ కొరవడింద ని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలైనా కొన్ని శాఖల అదికారులు మాత్రం బిఆర్ఎస్ నాయకుల ఒత్తిడికి తలొగ్గి నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని ఆరోపించారు.పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఇర్ఫాన్ గారి అవినీతి అక్రమాలపై సాక్ష్యాధారాలతో సహా రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి నాయకులు రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివ గౌడ్, మ్యాదరి రాజు, గ్రాడ్యుయేట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నల్లవెల్లి భరత్, గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్,తెలంగాణ విద్యార్థి పరిషత్ అధ్యక్షుడు రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలోని వయో వృద్ధులకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంది

**– జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి జిల్లా అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లాలోని వయో వృద్ధులకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వయో వృద్ధుల దినోత్సవం కార్యక్రమానికి కలక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25 నుండి వయో వృద్ధుల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. మొదటి రోజు కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించిన 26వ తేదీన ఆర్డీఓ కార్యాలయంలో వయో వృద్ధుల హక్కుల పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. 27న మారథాన్ వాక్, 28 న ఆర్డీఓ కార్యాలయంలో సర్పంచులు, వయో వృద్ధులకు వారికి ఉన్న హక్కులు చట్టాల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. 30 వ తేదీన అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పెద్దలను గౌరవించే సంస్కార కార్యక్రమం తో పాటు ఈ వారం రోజుల్లో చేస్, వయో వృద్ధులకు చేస్, క్యారం బోర్డు వంటి ఆటల్లో పోటీలు నిర్వహించారు. ఈరోజు ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం కార్యక్రమం సందర్భంగా కలక్టర్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా యంత్రాంగం వృద్ధులకు అండగా ఉంటుందని, పిల్లలకు సంరక్షణ బాధ్యతలు తీసుకోకుంటే ఆర్డీఓ ద్వారా వారి భూమిని తిరిగి తీసుకొని వృద్ధులకు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. వయో వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ద్వారా వృద్ధాప్య పింఛను ఇవ్వడం జరుగుతుందని, పెన్షన్ దారుడు అయిన భర్త లేక భార్య మరణిస్తే వెంటనే తన పెన్షన్ ను భార్యకు గాని భర్తకు గాని వెంటనే బదిలీ చేసి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. బ్యాంకుల్లో వయో వృద్ధులకు ఫిక్స్ డ్ డిపాజిట్,



ఇతర సేవింగ్ పాలసీలు ఉంటాయని వాటిని తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉదయాన్నే నడక వ్యాయామం చేయడం, సంతోషంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలని, ఆయుష్ మందులు వాడటం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.అనంతరం సమాజంలో సామాజిక సేవలు అందిస్తున్న వయో వృద్ధులకు శాలువాలతో సన్మానం చేశారు. చేస్, క్యారమ్ బోర్డులో గెలుపొందిన విజేతలకు ప్రశంసాపత్రం, జ్ఞాపికలు అందజేశారు. సామాజిక సేవలకు గుర్తింపుగా పి. నరసింహా గౌడ్, వి. సలేశ్వరం , కే. నాగన్న, జి. రాములు, బి. లచ్చన్న, సింగమలాలు, బి. రామిరెడ్డి, జి. చంద్రయ్య, రాంభూపాల్ శెట్టి, బాలయ్య, కమలమ్మ, యం. సుజాత, ప్రభాకర్ శెట్టి, యం. రామిరెడ్డి, యం. సూర్యనారాయణ, వేణాచారి, హమీద్ సన్మాన గ్రహీతల్లో ఉన్నారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, జడ్పి సి. ఈ. ఒ యాదయ్య, డిప్యూటీ సి. ఈ. ఒ రామ మహేశ్వర్ రెడ్డి, ఎస్సి అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి నుషిత, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు, రిటైర్డు ఉద్యోగులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల ఢీ.... ముగ్గురు మృతి

**ధారావత్ రాజు పరిస్థితి విషమం.....**

**ఖమ్మం ఆస్పత్రికి తరలింపు.....**

కారేపల్లి,అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర): సింగరేణి మండలం భాగ్యనగర్ తండా బొడ్రాస్ కుంట సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.వివరాల్లోకి వెళితే సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామానికి చెందిన ఉండం సూర్యనారాయణ సుగుణ దంపతులు ఇల్లందు వెళ్లి ద్విచక్ర వాహనంపై వస్తుండగా,సింగరేణి సోలార్ ప్లాంట్ లో ఎలక్ట్రికల్ ఇంజనీరుగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాకుళంవాసి నక్క వెంకటేష్ (35 ),అలియా తండా గ్రామంవాసి ధరావత్ రాజు (28 )కారేపల్లి నుండి గ్లామర్ బైక్ పై వస్తు భాగ్యనగర్ తండా బోడ్రాస్ కుంట





సమీపంలో పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాధంలో గుట్ట కింద గుంపు గ్రామానికి చెందిన ఉండం సూర్యనారాయణ (50),భార్య సుగుణతో పాటు నక్క వెంకటేష్ లు అక్కడికక్కడే మృతి చెందారు.తీవ్ర గాయాలైన దారవత్ రాజును ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సూర్యనారాయణ తాపీ మేస్త్రికాగా,భార్య సుగుణ కూలీ పనులకు వెళ్లేది.వీరికి కుమార్తె నవ్య,కుమారుడు జ్ఞానేశ్వర్ కలరు.తల్లిదండ్రులు ఇద్దరినీ ప్రమాదంలో కోల్పోవడంతో ఆ చిన్నారులు శోకసముద్రంలో మునిగారు.

## కుక్కల దాడిలో 10 గొర్రెల మృతి,కొన్ని గొర్రెలకు గాయాలు

**ఆర్థిక సాయం అందించిన షేక్ గౌసుద్దీన్**



కారేపల్లి,అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర): కారేపల్లి మండల కేంద్రంలోని యాదవ బజార్ లో గొర్రెలే జీవనాధారంగా బ్రతుకుతున్న జంగ మధు కుటుంబానికి చెందిన 10 గొర్రెలు సోమవారం రాత్రి వీధి కుక్కలు స్వైర విహారం చేయడం వల్ల కుక్కల దాడిలో మరణించాయి.కొన్ని గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి.దీంతో జంగ మధుకు మూడు లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్టు రోదిస్తూ తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి,5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కల పైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో కలియుల్లాఖాన్,తుపాకుల దరుగులు,జంగ వెంకటేశ్వర్లు,జిట్టబోయిన కోటయ్య,రమేష్,సాయి, మధు,తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజనం...అమలయ్యేదెప్పుడు ?

**జూనియర్ కాలేజీల్లో అమలు**
**చేస్తామన్న గత ప్రభుత్వం**
**నేటికి ఆచరణకు నోచుకోని పథకం**
**ప్రస్తుత ప్రభుత్వం అమలు**
**చేయాలని వేడుకోలు**

విజన్ ఆంధ్ర, అక్టోబర్ 01(కోదాడ) : ప్రభుత్వ కాలేజీలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కలగానే మారింది ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మాదిరిగానే ప్రభుత్వ జూనియర్ మోడల్ కాలేజీల్లో ఇంటర్ విద్యార్థులకు , డిగ్రీ, డీఎడ్, బిఎడ్, ఎడ్, పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చాలా కాలంగా ఉంది.ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేసే



ప్రతిపాదనకు గత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కార్యరూపం దాల్చలేదు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

విద్యార్థుల సంఖ్యను పెంచడానికి



సూర్యాపేట జిల్లాలో 8 ప్రభుత్వ జూనియర్ కాలేజ్ రెండు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఒక ఎయిడెడ్ కాలేజ్ రెండు పాలిటెక్నిక్ కాలేజీలు ఉన్నాయి ఈ కాలేజీలో దాదాపు 15 వేల మంది వరకు విద్యార్థులు చదువుతున్నారు.

ఈ విద్యార్థుల్లో అధికంగా పేద మధ్య తరగతుల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ మోడల్ డిగ్రీ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్నారు.ఏటేటా తగ్గిపోతున్న విద్యార్థుల సంఖ్యను పెంచడానికి జూనియర్ కాలేజీలో మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిన అమలు నోచుకోని విషయం తెలిసిందే అప్పుడు అమలకు నోచుకోక కాంగ్రెస్ ప్రభుత్వం లోను అమలు అవుతుందో... ? లేదో తెలియని పరిస్థితి నెలకొంది

ఉదయం నుంచి సాయంత్రం వరకు

ప్రభుత్వం జూనియర్ కళాశాలలు ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతుండగా డిగ్రీ కళాశాల తరగతులు ఉదయం 10 నుంచి సాయంత్రం 4:30 గంటలకు వరకు జరుగుతున్నాయి కాలేజీలకు వచ్చే విద్యార్థులు కొందరు భోజనం చేసి మధ్యాహ్ననికి లంచ్ బాక్స్ తీసుకొని వస్తుండగా మరి కొందరు ఉదయం తమ ఇండ్ల వద్ద భోజనం చేసి బాక్స్ తెచ్చుకోకుండా వచ్చే విద్యార్థులు కళాశాల మూసే వరకు ఆకలితోనే అలమటిస్తున్నారు.మధ్యాహ్న భోజనం చేయక ఆకలికి అలమటించే విద్యార్థులు అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను సక్రమంగా అర్థం చేసుకోలేకపోతున్నారు.అంతేకాకుండా ఎదిగే వయసులో సరిపడా పోషకాలు పొందక బలహీనంగా మారుతున్నారు.ఉదయం వస్తే ఇంటికి వెళ్లేంతవరకు పస్తులు ఉండాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు

పేద విద్యార్థులకు ప్రయోజనం

ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల్లో చాలా వరకు పేద విద్యార్థులే ఉన్నారు దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల్లో కొందరు తమ వెంట లంచ్ బాక్స్ తెచ్చుకుంటే మరికొందరు భోజనం తెచ్చుకోకుండా కళాశాలలకు హాజరవుతున్నారు లంచ్ బాక్స్ తెచ్చుకోని విద్యార్థులు సాయంత్రం వరకు తమ కడుపులు మడ్చుకొని పాఠాలు వింటున్నారు.కొందరు విద్యార్థులు భోజనం చేసే సమయంలో స్నాక్స్ లాంటివి ఆహారంగా తీసుకొని ఆకలిని కొంతవరకు నియంత్రించుకుంటున్నారు ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేస్తే ఎంతోమంది పేద విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటే పేద విద్యార్థులకు ప్రయోజనం కలగడమే కాకుండా ప్రభుత్వ కళాశాలలో ఆదరణ పెరిగే అవకాశం ఉంది

మధ్యాహ్నం భోజనం తక్షణమే అమలు చేయాలి

– మల్లెబోయిన అంజి యాదవ్, తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,బిజెపి రాష్ట్ర నాయకులు

ప్రభుత్వ జూనియర్ డిగ్రీ ఎయిడెడ్ మోడల్ పాలిటెక్నిక్ ఐటిఐ కాలేజీల్లో చదువుతున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థులు ఎక్కువ శాతం పేద వర్గాలకు చెందిన వారే విద్యను అభ్యసిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి ప్రభుత్వం కాలేజీలో చదువుతున్న విద్యార్థులు ఉదయాన్నే ఇంటి దగ్గర టిఫిన్ చేసి కళాశాలకు బాక్స్ తీసుకురాక మధ్యాహ్న భోజనం చేయకుండానే కడుపు మాడ్చుకుంటూ మళ్ళీ తిరిగి ఇంటికి వెళ్లే పరిస్థితి నెలకొంది కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘ మండల గ్రామ కమిటీలు రద్దు

**- అంబేద్కర్ యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు నక్క బిక్షపతి**



ములుగు,అక్టోబర్ 01,(విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ములుగు జిల్లాలోని అన్ని మండల కమిటీలు గ్రామ కమిటీలు రద్దు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు నక్క బిక్షపతి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకుపోయే విధంగా నూతన కమిటీలపై రానున్న రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని అప్పటివరకు ఎలాంటి కమిటీలు లేవని ఆయన అన్నారు. త్వరలో మండల గ్రామ కమిటీలు బలోపేతం చేసుకొనుట కొరకు సంఘ నాయకులు అందరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## లయోలా హై స్కూల్ లో బతకమ్మ సంబరాలు

కామారెడ్డి, అక్టోబర్ 1, (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): కామారెడ్డి పట్టణంలోని లయోలా హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ సంబరాలలో విద్యార్థులు ఉపాధ్యాయురాలు ఆటల పాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.బి చారి. పాఠశాల డైరెక్టర్ ఫహీం, ఉపాధ్యాయులు రాంగోపాల్. నీరజ విద్యార్థిని శ్రీమహీ మాట్లాడారు లయోలా హై స్కూల్ పాఠశాలలో ప్రతి సంవత్సరం జరుపుకునే బతుకమ్మ సంబరాలను ఈ సంవత్సరం కూడా మా పాఠశాలలో అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఇష్టమైన పండుగ అంటే బతుకమ్మ పండుగ అన్నారు. తెలంగాణలో మహిళలు అన్ని పండగల కంటే ఎక్కువగా ఇష్టపడే పండుగ అంటే బతకమ్మ పండగ అన్నారు. వచ్చే బతుకమ్మ పండుగ సందర్భంగా అందరికీ బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు . ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు

## నేడు పోనకల్ గ్రామపంచాయతీలో గ్రామసభ

జన్నారం, అక్టోబర్ 01(విజన్అంధ్ర) : నేడు పోన కల్ గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహిస్తున్న ట్లు కార్యదర్శి రాహుల్ తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం రోజున ఉదయం 10.30 గంటలకు జన్నారం మండలంలోని పోనకల్ మేజ ర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ ని ర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రాహుల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పేదల గుడిసెల జోలికొస్తే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదు
## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హెచ్చరిక

**భూ కబ్జాదారులను వదిలేసి పేదలపై పగ**
**సాధిస్తే ఈ పాలకులకు కూడా**
**శంకరగిరి మాన్యాలే!**
**బద్వేలు నియోజకవర్గం లో వైసీపీ టిడిపి**
**సిండికేట్ రాజకీయాలు చేసి**
**పేదలకు అన్యాయం**
**చేస్తే సీఎం దృష్టికి తీసుకెళ్తా!**
**గత ప్రభుత్వ హయాంలో జిల్లా వ్యాప్తంగా**
**జరిగిన భూ కబ్జాలపై దాడులుదౌర్జన్యాలను**
**నిరసిస్తూ సిపిఐ భారీ ర్యాలీ -బహిరంగ సభ**



బద్వేలు, అక్టోబర్ 2.( విజన్ ఆంధ్ర)గత వైసిపి ప్రభుత్వం లో జరిగిన ప్రభుత్వ భూములు అన్యక్రాంతం, భూ కబ్జాలను నిరసిస్తూ అదేవిధంగా భూ బాధితులకు అండగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో బద్వేలు పట్టణంలో బహిరంగ సభ నిర్వహించారు ముందుగా మార్కెట్ యార్డ్ నుండి పట్టణ పురవీధులలో భారీ ఎత్తున నినాదాలు చేస్తూ ఎర్రజెండాలు చేతపట్టి ర్యాలీ నిర్వహించారు అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద జరిగిన బహిరంగ సభకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర అధ్యక్షత వహించగా ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో స్వయానా జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాలో పెద్ద ఎత్తున భూకబ్జాలు దాడులు దౌర్జన్యాలు జరిగాయని చెప్పుకోలేని భూబాధితులు భూములు సైతం వదిలి పారిపోయారని రాత్రికి రాత్రే భూ యజమానులను సైతం రికార్డులను మాయం చేసిన ఘనత గత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని జిల్లాలో ప్రధానంగా బద్వేలు నియోజకవర్గంలో గత వైసిపి పాలకుల ప్రజాప్రతినిధుల బంధువులు వందల ఎకరాలు ఎస్టేట్స్ గా మార్చుకొని భూములు తీసుకోవడం సిగ్గుచేటని ఈ నియోజకవర్గంలో అధికార ప్రతిపక్ష పార్టీలు సిండికేట్ అయి రాజకీయాలు చేయడం సిగ్గుచేటని పేదవాడు రెండు సెంట్లు జాగా కోసం భూ పోరాటాలు చేస్తే వాటిని కూల్చివేసి అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమని మా పేదల జోలికి వస్తే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుతామని ఇప్పటికే నియోజకవర్గంలోని భూ అక్రమార్కుల చరిత్రను రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు తెలియజేశామని ఇంకా ఈ భూభాధితుల సమస్యలను పూర్తిస్థాయి వివరాలతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు దృష్టికి తీసుకుపోతామని అధికారం చేపట్టిన అనతి కాలంలోనే ఈ నియోజకవర్గంలోని టిడిపి నాయకులుదళితులపైదాడులు దౌర్జన్యాలు చేయడం హేయమైన చర్యని తక్షణం అలాంటి వారి పట్ల ఎలాంటి ఉపేక్షించకుండా అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఓబులేసు, ఈశ్వరయ్య మాట్లాడుతూ... పేదవాడు కడుపు రగిలి జానెడు జాగా కోసం పోరాటం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని బద్వేల్ నియోజకవర్గం లో 40 మంది భూ అక్రమార్కుల గురించి గతంలో వైసిపి ప్రభుత్వంలో జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకుపోయిన ఫలితం లేదని నియోజకవర్గంలోని కాశీనాయన మండలం ఆకుల నారాయణ పల్లె నుండి అట్లూరు వరకు 30 వేల ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జా చేస్తుంటే ఈ రెవెన్యూ అధికారులు పాలకులు ఏం పీకుతున్నారని ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు గత అక్రమార్కుల గురించి వేము బాహ్య ప్రపంచానికి, రెవిన్యూ అధికారులకు చెప్పిన చర్యలు లేవన్నారు పోరుమామిళ్ల మండలం రంగసముద్రంలో ఒక విఆర్ఓ కోటి రూపాయలు విలువ చేసే ఇల్లు కట్టుకొని నేడు స్మశాన స్థలం సైతం పట్టాలు సృష్టించుకుని అడ్డు తగులుతుంటే రెవెన్యూ అధికారులు వారికి వంత పాడటం సరికాదని అన్నారు కాశీనాయన, కలసపాడు అట్లూరు మండలాలలో పెద్ద ఎత్తున భూ కబ్జాలు జరుగుతున్నాయన్నారు బద్వేల్ పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు పి. పీ కుంట వద్ద, సి .కొత్తపల్లి గ్రామ పొలం భాకరాపేట వద్ద పేదల గుడిసెలు వేసుకుంటే వాటిని తొలగిస్తామని అధికారులు జారీ చేయడం సరికాదని నిజంగా మీకు దమ్ము ధైర్యం ఉంటే వందల ఎకరాలు శ్రీ కొత్తపల్లి గ్రామ పొలంలో అధికార ప్రతిపక్ష నాయకులు కంచెలు వేసుకొని జామాయిల్ చెట్లు వేసుకున్నది మీకు కనపడలేదా అలాంటి భూ బకాసుర లను వదిలి పేదలకు అన్యాయం చేయాలని చూస్తే ప్రత్యక్ష తిరుగుబాటు తప్పదన్నారు ఈ బహిరంగ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర. జిల్లాకార్యవర్గ సభ్యులు రామయ్య, వెంకట శివ, సుబ్రహ్మణ్యం, సుబ్బరాయుడు, ఏం వి సుబ్బారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శివశంకర్, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి మునయ్య, మహిళా సమైక్య నాయకురాలు భాగ్యమ్మ, జమ్మలమడుగు ప్రసాద్, మైదుకూరు షావలి భాస్కర్, శివరాం, బద్వేల్ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దుల్లపల్లి బాలు, ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ, రవికుమార్ ,ఇమ్మానియేల్ , పడిగ.వెంకటరమణ,పెంచలయ్య కేశవ,విజయమ్మ సునీల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు




చేవెళ్ళ,అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెజవాడ శ్రీనివాస ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. దసరా సెలవు సందర్భంగా ముందుగానే పాఠశాలలో బతుకమ్మ వేడుకలు జరిపారు. ఈ మేరకు పూలతో బతుకమ్మలను తయారు చేసి మధ్యలో బతుకమ్మను పెట్టి పాటలు పడుతూ బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

## ఏఈఓలు నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరు



జన్నారం, అక్టోబర్ 01 (విజన్ అంధ్ర) : జన్నారం మండలంలోని ఏఈఓలు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన డిజిటల్ క్రాప్ సర్వే ను(డిసీఎస్) ఒక్కొక్క ఏఈఓకు సుమారు 6వేల10 వేల ఎకరాలను సర్వే చేయడం కష్టతరంగా కావడంతో ఈ సర్వే కొరకు గ్రామస్థాయిలో సహాయకులను నియమించాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులకు విన్నవించినప్ప టికి సమస్యకు పరిష్కారం చూపకుండా సర్వే చే యాలని ఏఈఓలపై ఒత్తిడి తెస్తున్న సందర్భంగా మంగళవారం రోజున రాష్ట్ర వ్యవసయ విస్తరణ అధికారుల ఐకాస పిలుపు మేరకు నిరసనగా మండలంలోని ఏ ఈఓలు నల్ల బ్యాడ్జిలు ధరించి విధు లకు హాజరయ్యారు.

## సిద్దిపేట పోలీస్ కమిషనర్ తో చరవాణితో మాట్లాడిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



సిద్దిపేట నియోజకవర్గం (విజన్ ఆంధ్ర) అక్టోబర్1: శుక్రవారం సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలంలో గృహన్నపేట గ్రామ వాస్తవ్యులైన 5 వ తరగతి చదివుతున్న మైనర్ బాలిక పై జరిగిన అత్యాచార ఘటనపై హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తీవ్రంగా స్పందించి, సిద్ధిపేట జిల్లా పోలీస్ కమీషనర్ అనురాధతో చరవాణిలో మాట్లాడి నిందితుడిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. బాధిత బాలికకు పునరావాస ఏర్పాట్లు చేయాల్సిందిగా, అలాగే బాలికకు కస్తూరిబా గాంధీ పాఠశాలలో చదువుకునేందుకు ఏర్పాట్లు చేయాల్సిందిగా, ఘటన పై పారదర్శకంగా విచారణ జరిపి నిందితుడు షెరీఫుద్దీన్ ని కఠినంగా శిక్షించాలని బండారు దత్తాత్రేయ కోరారు.పోలీస్ కమీషనర్ సానుకూలంగా స్పందించి బాలిక ఉన్నత చదువులకోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, అలాగే నిందితునిపై కఠిన చర్యలు తీసుకుంటామని గవర్నర్ కి హామీ ఇవ్వడం జరిగింది.

## నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడి గుడిల జోలికి వస్తే ఊరుకునేది లేదు

**- వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్**



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 ( విజన్ ఆంధ్ర ): వర్ధనపేట ఎమ్మెల్యే నాగరాజు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఖండించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. ఉనికి కోసమే వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నాడని, పోలీస్ ఆఫీసర్ గా చేసిన, ఎమ్మెల్యేగా గెలిచిన ప్రజలు కానీ సమాజం గుర్తించకపోవడంతోనే, ఐడెంటి క్రైసిస్ లో భాగంగా ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని గంట రవికుమార్ ఎమ్మెల్యే పై ధ్వజమెత్తారు. కాంగ్రెస్లో కొంతమంది రాజకీయ నాయకులు వివాదాస్పద వ్యాఖ్యలు చేసి చర్చల్లోకి వచ్చి టీవీలలో పేపర్లో కనిపించడం ఒక సాంప్రదాయంగా మార్చుకున్నారు. వీళ్ళందరూ హిందూ సమాజం పైన హిందూ దేవి దేవతల పైన హిందూ దేవాలయాల పైన ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారింది. గుడి గురించి మాట్లాడిన ఎమ్మెల్యే నాగరాజు చర్చి మసీదు మదర్సా ల గురించి మాట్లాడే దమ్ముందా...? భారతదేశ ప్రాచీన ఆత్మ దేవాలయం. భారతదేశంలో జ్ఞానబోధ ప్రారంభమైంది గుడి నుండి బడులు లేని కాలంలో కూడా భారతదేశంలో విద్యను గుడి కేంద్రంగానే నేర్పించేవారు. గురుకుల విధానం ప్రారంభమైంది గుడి నుండి దేవాలయమైన దేవుడైన ఈ దేశ ప్రజలకు ఓ నమ్మకం. ఆ నమ్మకాన్ని తప్పుపట్టడం అవివేకం. ఒక శాసన సభ్యుడిగా రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన వ్యక్తి కెఆర్ నాగరాజు ఇలా ఒక మతంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని, ప్రతి హాస్పిటల్ ముందు ఒక గుడి ఉంటుంది.

అంతరిక్షంలో జరిగే పరిశోధనలకు నిలయమైన ఇస్రో శాస్త్రవేత్తలు సైతం రాకెట్ ప్రయోగానికి ఉపగ్రహ ప్రయోగానికి ముందు దేవుడి ముందు పూజలు చేస్తారు. అంబేద్కర్ సైతం బుద్ధ ఆలయంలోనే తన జ్ఞానాన్ని ఇతరులకు పంచాడు. భారతదేశంలో శాస్త్ర వైజ్ఞానిక పరిశోధనలు అన్నీ గుడి కేంద్రంగానే ప్రారంభమయ్యాయి. ఈ కనీస పరిజ్ఞానం లేకుండానే చట్టసభల్లోకి వెళ్లడం దురదృష్టకరం. హిందూ దేవి, దేవతల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. దళిత వాదం ముసుగులో హిందుత్వంపై దాడి చేస్తామంటే చూస్తూ ఊరుకోం హిందూ దళిత సంఘాలు కూడా నీ వైఖరిని దుయ్యబడుతున్నారు. ఎస్సీ వర్గీకరణను కూడా తప్పు పట్టిన ఘనుడు ఈ ఎమ్మెల్యే నాగరాజు. దళితుల్లో నిన్న వర్గాలకు చెందిన అట్టడుగు వర్గాల వారిని కూడా అభివృద్ధిలోకి తీసుకురావాలని, %ాజ% లలోని ఏ బి సి డి వర్గీకరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు తీర్పును సైతం వ్యతిరేకించడం ఎమ్మెల్యే నాగరాజు మానసిక స్థితిని తెలియజేస్తుంది. సుప్రీంకోర్టు తీర్పును సైతం గౌరవించాలని ఇంగిత జ్ఞానం లేని వ్యక్తి ప్రజాప్రతినిధి కావడం దురదృష్టకరమని బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే తీవ్రపరిమాణలు వుంటాయని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హెచ్చరించారు.

## ఆశ వర్కర్ల ను వేదిస్తున్న నాగేశ్వరీ పై చర్యలు తీసుకోవాలి

**మెడికల్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేత**



రాజేంద్రనగర్ అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర న్యూస్) ఆశా వర్కర్లను వేధిస్తున్న నోడల్ ఆఫీసర్ నాగేశ్వరి పై చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ వినతిపత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద షాపూర్ పి హెచ్ సి లో పనిచేస్తున్న ఆశా వర్కర్లను వేధిస్తున్న నోడల్ సూపర్వైజర్ నాగేశ్వరి పై చర్య తీసుకోవాలని సిఐటియు అధ్యక్షులు నీరటి మల్లేష్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు మెడికల్ ఆఫీసర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల అధ్యక్షురాలు జి కవిత. మాట్లాడుతూ ఆశా వర్కర్లను వేధించడం సరైనది కాదని అన్నారు. ఇంట్లో చనిపోయిన తరుణం లో డ్యూటీకి రావాలని డిమాండ్ చేస్తున్న సూపర్వైజర్ పై చర్య తీసుకొని సస్పెండ్ చేయాలని అన్నారు. అదే రకంగా ఈ పని చేత కాకుంటే ఏం పనికొస్తావు ఏం నొస్తుంది నీకు ఎందుకు చేయవు అని అన్న సూపర్వైజర్ పై ఖచ్చితమైనటువంటి చర్య తీసుకోవాలని లేదంటే ఆమెను సస్పెండ్ చేసే వరకు ఆందోళన చేస్తామని అన్నారు. ఇకనైనా ఆశా వర్కర్లను వేధించకుండా ఉండి ఆశ వర్కర్లతో సమన్వయంగా పనిచేయించుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల జిల్లా కార్యదర్శి డి సునీత సిఐటియు జిల్లా నాయకులు నీరటి మల్లేష్ శారద సునంద మంజుల నవనీత రెహనా సులోచన భారతమ్మ తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న డిగ్రీ విద్యార్థులు..



నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి, (విజన్ ఆంధ్ర ):అక్టోబర్ 1: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పిజి మరియు డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ ఆద్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో వివిధ రకాల పూలతో కళాశాల విద్యార్థినిలు బతుకమ్మలను అందంగా తయారు చేశారు. అనంతరం గౌరమ్మ లను తయారుచేసి బతుకమ్మలకు కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ పండుగ యొక్క విశిష్టత గురించి అధ్యాపకులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో కళాశాల విద్యార్థులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.అనంతరం కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆటపాటలతో సంబరాలు జరిపారు. విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం కళాశాల ఆవరణలో గల నీటి కొలనులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళ అధ్యాపకులు వనిత, ఉమాదేవి ,శైలజ ,ఆశా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామ ప్రజలకు అండగా ఉంటా : మైనంపల్లి

- ఏ ఒక్కరి ప్రజల ప్రాణం పోయిన మీదే బాధ్యత
- వేల కోట్లు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు వాడారు
- బ్లాక్ మెల్ రాజకీయాలకు పాల్పడి డబ్బులు వసూలు
- విజయవాడ లాగా హైదరాబాద్ కావొద్దని ముందు జాగ్రత్త
- హరీష్ రావుకు 70 ఎకరాల ఫార్మ్ హౌస్ ఎక్కడిది
- రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి మొత్తం దోచుకున్నారు
- కేసీఆర్, హరీశ్, కేటీఆర్ దమ్ముంటే మీ డబ్బులు సరెండర్ చేయండి
- నేను నా ఆస్తులు మొత్తం సరెండర్ చేస్తా
- కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హన్మంతరావు



గజ్వేల్, 01 అక్టోబర్ 2024 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మల్లన్నసాగర్ భూ నిర్వాసితుల కాలనీలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి తో కలిసి కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హన్మంతరావు పర్యటించి భూ నిర్వాసితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి మీడియాతో మాట్లాడుతూ హరీష్ రావు, కేటీఆర్ కు గజ్వేల్ నుండి హెచ్చరిస్తున్నా హైడ్రా పనులలో ప్రజలను రెచ్చగొడుతున్నారని, ఏ ఒక్కరి ప్రజల ప్రాణం పోయిన మీరే బాధ్యత వహించాలని, ఏ ఒక్కరి ప్రాణం పోయినా సహించేది లేదని అన్నారు. ప్రజల కోసం అవసరమైతే నేను పెట్రోల్ పోసుకొని మరణిస్తానని మీరు సిద్ధమా అని అన్నారు. హైదరాబాద్ లో అక్రమ కట్టడాలు కడితే నిర్దాక్షిణ్యంగా కూల్చేస్తామని గతంలో కేసీఆర్, కేటీఆర్ చెప్పడం జరిగిందనీ గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు బ్లాక్ మెల్ రాజకీయాలకు పాల్పడి డబ్బులు వసూలు చేసి లక్షల కోట్లకు పడగలెత్తరని, వేల కోట్ల రూపాయలు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు వాడారని అన్నారు. అవసరం అయితే ప్రతిపక్ష పార్టీలు కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని సిఎం కు సలహాలు ఇవ్వాలి కానీ, ప్రజలను రెచ్చగొట్టి ప్రాణాలతో చెలగాటం ఆడటం ఏంటని అన్నారు. విజయవాడ లాగా హైదరాబాద్ కావొద్దని ముందు జాగ్రత్తగా సీఎం దృష్టి సారిస్తే హరీష్ రావు ముసలి కన్నీరు కరుస్తుండని, అజీజ్ నగర్ చెరువులో హరీష్ రావు ఫార్మ్ హౌస్ కట్టాడని ట్రిపుల్ ఆర్ రాకుండా చేశాడని, హరీష్ రావు 70 ఎకరాల ఫార్మ్ హౌస్ లోపల నుండి ట్రిపుల్ ఆర్ పోకుంటే కేసీఆర్ ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఇష్ట రీతిలో అనుమతులు ఇచ్చి హరీష్ రావు, కేటీఆర్ లు లక్షల కోట్లకు పడగలెత్తి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి మొత్తం దోచుకుని తిన్నారని అన్నారు. కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ లు దమ్ముంటే మీ డబ్బులు సరెండర్ చేయండి నేను నా ఆస్తులు మొత్తం సరెండర్ చేస్తా అని దీనికి సిద్ధమా అని సవాల్ విసిరారు. అవసరం అయితే ఎల్ బి స్టేడియంలో ముగ్గురం పెట్రోల్ పోసుకొని చనిపోదామని అన్నారు. అనంతరం హరీష్ రావు దత్తత గ్రామమైన గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడుతూ మంచిగా ఉన్న ఇండ్లని హరీష్ రావు స్వయానా కూలగొట్టి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు వారికి ఇండ్లు కట్టి ఇవ్వలేదని బాధితులు తన తో మొరపెట్టుకున్నారని మంచిగా ఉన్న ఇండ్లు కూలగొట్టి ఇంతవరకు వీరికి నష్టపరిహారం ఇవ్వలేదని , అభివృద్ధి పేరిట హైడ్రా పనులు చేస్తే ముసలి కన్నీళ్లు కారుస్తున్నారని, మీరు చేస్తే సంసారం మేము చేస్తే వ్యభిచారమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకుంట నర్సారెడ్డి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు ఎలక్షన్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, నక్క రాములు, చిట్కుల శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మన భవిష్యత్తు తరాలకు ఆస్తులు కాదు మంచి ఆరోగ్యం , ప్రశాంత జీవితం ఇవ్వాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది

### PAC చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి అక్టోబర్ 1(విజన్ ఆంధ్ర): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని కిందికుంట పార్క్‌లో భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో CSR ఫండ్ రూ. 15 లక్షల 35 వేల రూపాయల అంచనావ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మరియు పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆటవిడుపు పరికరాలును కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ,భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాంమోహన్ రావు భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ డైరెక్టర్ కమర్షియల్ దనుత తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన PAC చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కింది కుంట పార్క్‌లో ఈ రోజు ఓపెన్ జిమ్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,ఓపెన్ జిమ్ ఏర్పాటుకు భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ వారు ముందుకు రావడం చాలా అభినదించదగ్గ విషయం అని, సమాజ హితం ,సమాజ సేవ చేయడం కోసం ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయం అని, భాగ్య నగర్ గ్యాస్ లిమిటెడ్ వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని, సమాజ హితం ప్రతి ఒక్కరు పాటుపడాలని, సమాజ హితం ఎదో ఒక రూపంలో సేవ చేయలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఓపెన్ జిమ్ ద్వారా ఉదయం ,సాయంత్రం వాకింగ్‌కు వచ్చే పిల్లలు ,పెద్దలు , వృద్ధులు



జిమ్ చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు, పిల్లలకు ఆటస్థలం ఏర్పాటు చేయడం జరిగినది అని. అందరూ విరివిగా మొక్కలు నాటి పార్కులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. రాబోయే రోజులలో మన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరిన్ని కాలనీ లలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసి, ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించే దిశగా అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతున్నదని , ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామలు చెయ్యటం ఎంతో అవసరమని, ఆరోగ్యం బాగుంటే మనిషి ఏదైనా సాధించగలడని, ఆరోగ్యమే మహా భాగ్యం అని, కాబట్టి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని గౌరవ ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. పార్క్ ను అన్ని రంగాలలో సుందరికరించి,అన్ని హంగులతో ,అన్ని రకాల మౌళిక వసతులతో సుందరికరించి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని, వాకింగ్ ట్రాక్ నిర్మాణం ద్వారా పిల్లలకు, పెద్దలకు వాకింగ్ చేసుకోవడానికి సులభంగా ఉండి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎంతగానో తోడ్పడుతుంది అని , పార్క్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ,అన్ని రకాల వసతులు కలిపిస్తామని, పార్క్‌లలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రతీక బతుకమ్మ విశిష్టత తెలుసా!

సిద్దిపేట జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి అక్టోబర్ 1: తెలంగాణ రాష్ట్రంలో మొదట బహుజన బతకమ్మ తో ప్రారంభమైన ఈ బతుకమ్మ సంబరాలు గ్రామ గ్రామాన రాష్ట్రమంతటా మొదలైన మొదట బహుజన తుకమ్మ అని పేరుతో విమలక్క ప్రారంభించారు అనంతరం మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూతురైన కల్వకుంట్ల కవిత గారు బతుకమ్మ గురించి డీజే తో ఆటపాటలతో అందరి మహిళతో అన్ని జిల్లాలలో తిరిగి ప్రచారం చేశారు అదే నిలువుటెత్తుకు నిదర్శనం మన బతుకమ్మ పండుగ మహిళలందరూ ఆడి పాడి తొమ్మిది రోజులు కొత్త రకాల దుస్తులతో అలంకరణ చేసుకొని ప్రతిరోజు మూడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందరూ కలిసి ఒకే దగ్గర ఆడుకునే సాంప్రదాయం

మన సంస్కృతి

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీక బతుకమ్మ. ఆడబిడ్డలంతా సంబురంగా జరుపుకొనే ఘనమైన వేడుక ఇది. ప్రకృతిని ఆరాధిస్తూ సాగే పూల పండుగ బతుకమ్మ. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రపంచంలో మరెక్కడా కనిపించని, తెలంగాణకు మాత్రమే సొంతమైన వినూత్నమైన, అరుదైన పూలవేడుక బతుకమ్మ. పూలతో దేవుడిని కొలవడం కాదు.. పూలనే దేవుడిలా కొలిచే వేడుక ఇది. బతుకమ్మ అంటే బతుకుదెరువును మెరుగుపరిచే అమ్మ అని అర్థం. తొమ్మిది రోజులు తెలంగాణ అంతటా ఒక జాతరలా సాగి చివరిరోజు సద్దుల బతుకమ్మగా మన వాకిట్లో బతుకుదెరువును ఆవిష్కరిస్తుంది. ఆటపాటలతో మనల్ని సేదతీరుస్తుంది. జీవన సంబురాన్ని ఆవిష్కరిస్తుంది. ప్రపంచంలో మరెక్కడా



లేనివిధంగా తెలంగాణలో మాత్రమే జరుపుకొనే పండుగ బతుకమ్మ. స్వరాష్ట్రంలో రాష్ట్ర పండుగగా గుర్తింపు పొంది నేడు ప్రపంచంలో తెలంగాణవారున్న చోటల్లా పూలజాతరై వర్ధిల్లుతోంది. ఆడబిడ్డలంతా ఒక్కచోట చేరి వాడవాడలా నిర్వహించే ఉత్సవమే బతుకమ్మ.

ప్రకృతిలో లభించే ప్రతి పువ్వునూ..

బతుకమ్మ వేడుకను ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుంచి తొమ్మిది రోజులు ఎంతో వైభవంగా జరుపుకుంటారు. భాద్రపద అమావాస్య లేదా పెత్రమాస సిద్దిపేట జిల్లాలో మాత్రం కొన్ని మండలాలలో ఈ ఏడు రోజుల్లో సద్దుల బతుకమ్మ నిర్వహిస్తారు తెలంగాణ రాష్ట్ర మొత్తం మీద తొమ్మిది రోజులకు సద్దుల బతుకమ్మ జరుపుకుంటారు సద్దులు బతుకమ్మ తెల్లవారి ఒకరోజు గ్యాప్ తో దసరా పండుగను రాష్ట్రమంతటా మాంసం మద్యం తో జనాలంతా సంతోషంగా జరుపుకుంటారు

# ఘనంగా బతుకమ్మ సంబురాలు

చేవెళ్ళ,అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయమైన దుస్తులతో వచ్చి, రంగు రంగుల పూలను తీసుకొచ్చి పసుపుతో గౌరమ్మను తీర్చి, బతుకమ్మలను పేర్చి కోలాటం నృత్యములతో ఆట పాటలతో కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సంబరాలల్లో అంతారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు హనీ, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు....



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు కేఎల్ఎన్. సుజాత ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లోనే విద్యార్థులు బతుకమ్మలు తయారు చేసి ఆటపాటలతో అలరించారు.విద్యార్థులు ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులలో పాఠశాలకు వచ్చి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ సాంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను ఇలా భావితరాలకు అందచేయటం లో ప్రభుత్వ పాటశాల ఉపాధ్యాయుల కృషి ఎంతగానో ఉందన్నారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అమ్మ అద రాస పాఠశాల కమిటీ చైర్మన్ పద్మ , ఉపాధ్యాయులు, ఆశ రాణి, సుజాత, రూప, స్వర్ణలత, శాంత, అరుణ జ్యోతి, రాజకుమారి,కృష్ణమాచారి, శంకర్ నారాయణ, ప్రమీల, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు పూలపండుగ" "బతుకమ్మ" వేడుక



నేరేడుచర్ల అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర): తెలంగాణలో మాత్రమే జరుపుకునే "పూలపండుగ" "బతుకమ్మ" వేడుకను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు విద్యార్థినిలు ముందస్తు జరుపుకున్నారు బతుకమ్మలనుపేర్చి చుట్టూచేరి ఆనందోత్సాహాలతో బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు ప్రధాన ఉపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పూలను పూజిస్తూ ప్రకృతిపట్ల ఆరాధన భావంతో తెలంగాణ ఆడపడుచులు ప్రత్యేకంగా జరుపుకునే బతుకమ్మ పండుగ ప్రపంచాన్ని ఆకర్షించిందని ఇది తెలంగాణకు గర్వకారణమని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని అన్నారు మహిళా ఉపాధ్యాయినీలకు విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు ఉపాధ్యాయనీలు ఎం మాధవి ఏ అన్నపూర్ణ ఎం నాగమణి ఎం భానుమతి హష్రూన్ విద్యార్థినిల తో కలిసి నృత్యాలు చేశారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వీరబాబు ఎం సైదులు రషీద్ శౌరి వెంకటేశ్వరరావు జానకిరాములు ఎన్ వి, రామ్మూర్తి నరసింహారావు బికోజి బాలు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# విద్య వ్యవస్థ బలోపేతానికి మొదటి ప్రాధాన్యతనిస్తా

### సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి- టాస్క్ సి. ఓ. ఓ -ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర) 01 అక్టోబర్ :విద్యార్థినుల, తల్లి తండ్రుల ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు కృతజ్ఞతా పూర్వకంగా వెల్దండ తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు.శిధిలావస్థలో ఉన్న బాత్ రూమ్‌ల తలుపుల సమస్యను గురించి తెలుసుకొని వెంటనే పరిష్కారంగా 24 గంటల్లోనే నూతన డోర్లు పెట్టించినందుకు గాను, విద్యార్థినులు – తల్లిదండ్రులు –పాఠశాల యాజమాన్యం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల విద్యార్థినులతో మమేకమైన రాఘవేందర్ రెడ్డి టీచర్ల పాత్ర, జ్ఞానం విలువ, తల్లిదండ్రుల త్యాగం గురించి మాట్లాడుతూ, అక్కడున్న వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకొన్నారు. సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట సమయం లోపు తన వంతుగా చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణరత్నం, మాజీ సర్పంచ్ లు పంతుల, లాలు, మాజీ ఎంపిటీసీ గన్యా, ఉప సర్పంచ్ దేశ్య,నాయకులు లాలు ,శ్రీను, లక్ష్మణ్, లోక్యా ,జయరాం, నర్సింగ్, రఘు, ఉపేందర్, కొండల్, రమేష్ ,వెంకట్ రెడ్డి, తరుణ్ స్వామి ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించాలి..

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



కామారెడ్డి, అక్టోబర్ 1, (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): కామారెడ్డి జిల్లా బిక్కనూర్తు మార్కెట్కు కమిటీ పరిధిలోని రైతులకు మార్కెట్ కమిటీ ద్వారా మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. మెదక్ జిల్లా రామయంపేట మండలం జప్తి శివునూరు వద్ద ఉన్న ఫామ్ హౌస్ లో మంగళవారంకాంగ్రెస్ నాయకులు ఆయనను కలిశారు. భిక్కనూరులో ఈనెల ఐదున కొత్తగా ప్రమాణ స్వీకారం చేయనున్న పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సేవ చేసే భాగ్యం మీకు కల్పించానని, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అటెండ్ అవుతానని వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు తిరుపరి భీమ్ రెడ్డి, బీబీపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుతారి రమేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాకరాజు, వైస్ చైర్మన్ పాపనోళ్ల స్వామి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు దేవరాజ్ గౌడ్, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, నంద రమేష్, తాటిపాముల లింబాద్రి, చిట్టెడి సుధాకర్ రెడ్డి, గోనె శ్రీనివాస్, బల్యాల సుదర్శన్, కల్లూరి సిద్ధ రాములు తదితరులు పాల్గొన్నారు.

## నల్లధనాన్ని తెచ్చి, ఖాతాలో 15 లక్షలు వేసి బిజెపి వాళ్లు ధర్నా చేయండి

### జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి


కామారెడ్డి, అక్టోబర్ 1, (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): ప్రజలకు బిజెపి ప్రభుత్వంఇచ్చిన గత హామీ నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి ఇంటికి బ్యాంకు ఖాతాలో రూ 15 లక్షలు వేసిన తరువాత బిజెపి నాయకులు ధర్నా చేయాలని మంగళవారం కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బిజెపి పాలిస్తున్న రాష్ట్రాల్లో ఎక్కడైనా రూ 2 లక్షల రుణమాఫీ చేసిన దాఖలాలు ఉన్నాయా? తెలంగాణకు బిజెపి నాయకులు చేసింది ఏంటి? బడ్జెట్లో మన వాటా ఎంత? ఎంత కేటాయించారు? వీటన్నిటి పై ఆత్మ పరిశీలన చేసుకొని, అఖిలపక్షాన్ని తీసుకెళ్లి ఢిల్లీలో ధర్నా చేయండి, అప్పుడు తెలంగాణకు న్యాయం జరుగుతుంది. రైతులకు రూ రెండు లక్షల రుణమాఫీ జరుగుతుంటే ప్రతిపక్షాలు రైతులపై ముసలి కన్నీరు కాల్చడం మానుకొని, సమస్యలపై ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇస్తూ హుందాగా ప్రతిపక్ష హోదాలో ఉండండి. కులమతాల పై రాజకీయం చేయడం ప్రజాస్వామ్యం దేశంలో సరైనది కాదని సూచించారు

# ఎజెండాను ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్

- దసరా ఉత్సవాల ప్రత్యేక సమావేశం
-చీకటిమర్ల విశ్వనాథం మృతికి సంతాపం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 ( విజన్ ఆంధ్ర ) : దసరా ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించిన ఎజెండాను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. వికారాబాద్ పట్టణ అభివృద్ధికి విశేష సేవలు అందించి, పట్టణ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచి ఇటీవల స్వర్గస్తులైన చీకటి మర్ల విశ్వనాథం ఆత్మకు శాంతి చేకూరాలని కౌన్సిల్ సభ్యులు 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో దసరా ఉత్సవాల ఏర్పాట్లు, అక్కడ చేపట్టే పనులకు సంబంధించిన ఎజెండాను చైర్ పర్సన్ కౌన్సిల్ సమావేశంలో ప్రవేశ పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా ఆలంపల్లిలో రావణ దహనం ఇతర ఏర్పాట్లు.. గంగారం, కొత్తగడి, అనంతగిరిపల్లి, మద్గుల్ చిట్టెంపల్లి, గుడుపల్లి, ధన్నారం, వెంకటాపూర్ తాండ, ఎన్నేపల్లి, రాజీవ్ గృహకల్ప, శివరాం నగర్ మొదలైన కాలనీలలో దసరా ఉత్సవాల ఏర్పాట్లకు కావల్సిన నిధుల ఎజెండాను మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని చైర్ పర్సన్ వెల్లడించారు. కౌన్సిల్ సమావేశం ప్రశాంతంగా జరగడానికి సహకరించి, ఎజెండాను ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్ సభ్యులకు చైర్ పర్సన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ లో డిఈ గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన డిఈ ప్రశాంత్ ను శాలువా,





పూలమాలతో సన్మానించి అభినందన వీడ్కోలు తెలిపారు. కొత్తగా వచ్చిన డిఈ రాకేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కౌన్సిలర్లు సురేష్, రామస్వామి, కిరణ్ పటేల్, జైదుపల్లి మురళి, కొండేటి కృష్ణ, వేణుగోపాల్ రెడ్డి, రాములు, మహిళా కౌన్సిలర్లు శ్రీదేవి, మొముల స్వాతి, సునీత గౌడ్, ప్రభావతి, దేవి, ఫైమీద బేగం, నజ్రీన్, రాజ్యలక్ష్మి, ప్రవళిక, నాయకులు మాలే లక్ష్మణ్ గుప్తా, షరీఫ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.